epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20


నల్లగొండ

శనివారం 5 ఆగస్టు 2017

కోతలే..!



ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కోసం వచ్చి పడిగాపులు పడుతున్న రైతులు



నల్లగొండ 39వ వార్డులో అడ్డగోలుగా ఉన్న విద్యుత్ తీగలు

- అనధికారికంగా జిల్లాలో పవర్‌కట్
- పల్లెల్లో ఆరు గంటలకుపైగానే...
- 24 గంటల విద్యుత్‌తో ట్రాన్స్‌ఫార్మర్లపై భారం
- మరమ్మతులకు గురై రైతుల ఇక్కట్లు
- అడ్డగోలుగా విద్యుత్ తీగలు... భయం భయంగా జనం

(నల్లగొండ)

ప్రభుత్వం నిరంతరాయంగా విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకున్నప్పటికీ సాంకేతికగా సమస్యల కారణంగా అనధికారిక కోతలు మొదలయ్యాయి. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో పలు దఫాలుగా ఆరు గంటలకు పైగా నిత్యం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుంతోంది. దీంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 24 గంటల విద్యుత్‌తో ట్రాన్స్‌ఫార్మర్ల పై అదనపు భారం పడుతోంది. దీంతో తరచూ ట్రిప్ అవడమేగాక, మరమ్మతులకు గురవుతున్నాయి. వాటిని మర్మమతు చేసే విద్యుత్ సిబ్బంది సమ్మెలో ఉండగా, వారం రోజులుగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక జిల్లాలో పలు ప్రాంతాల్లో విద్యుత్ తీగలు అడ్డగోలుగా ఉన్నాయి. దీంతో ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. స్ప్రెడ్‌లో..




వరుణా.. కరుణించవా...

- వెలవెలబోతున్న చెరువులు, కుంటలు
- బోరుబావుల కింద ముదురుతున్న తుకాలు
- పలుచోట్ల నెర్రలు బారుతున్న వరి పొలాలు
- ఆయకట్టు కింద వేలాది ఎకరాలు పడావు

(నల్లగొండ)

అడపాదడపా కురిసిన వర్షాలతో పంటలు సాగైనప్పటికీ వరుణుడు ముఖం చాటేస్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో ఖరీఫ్‌లో 79 శాతం పంటలు సాగయ్యాయి. అందులో అత్యధికంగా 2లక్షల 24వేల 955 హెక్టార్లలో (106శాతం) పత్తి పంట సాగైంది. వరి 23వేల 664 హెక్టార్లలో మాత్రమే సేద్యమైంది. 2



యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలో ఫ్లోరైడ్ పరిశోధన కేంద్రం ప్రతిపాదిత స్థలం

ఫ్లోరైడ్ పరిష్కారానికి గ్రహణం

కలకత్తాకు తరలిన పరిశోధన కేంద్రం!

నల్లగొండ ఆస్పత్రిలో బాధితులకు కొరవడ్డ చికిత్సలు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

అనుకున్నట్టే జరిగింది... ఏళ్లుగా జిల్లాను పట్టి పీడిస్తున్న ఫ్లోరైడ్ మహమ్మారికి పరిష్కారం కనుగొనేందుకు మంజూరైన పరిశోధన కేంద్రం కలకత్తాకు తరలిపోయింది. పాలకుల పట్టింపు లేకపోవడం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఏళ్లుగా సాంత్వన కోసం ఎదురుచూస్తున్న బాధితులకు నిరాశే మిగిలింది. 3



భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ

వ్రత పూజలు

20

టెట్ ఫలితాల విడుదల

పేపర్-1లో 3071, పేపర్-2లో 3666 మంది అర్హులు

8

ఖరీఫ్ ప్రారంభంలో వర్షాలు మురిపించడంతో రైతులు ఎంతో సంతోష పడ్డారు. ఈ ఏడాది వర్షాలకు ఢోకా ఉండదని వాతావరణశాఖ ఊదరగొట్టడంతో రైతులు ఆనందపడ్డారు. ఈ ఏడాది వ్యవసాయం లాభసాటిగా ఉంటుందనే రెట్టింపు ఆనందంగా జోరుగా సాగు ప్రారంభించారు. దుక్కులు దున్నారు. ఎరువు వేశారు. విత్తనాలు విత్తారు. ఈ ఏడాది తమ కష్టాలు గట్టెక్కుతాయని ఎంతో ఆశ పడ్డారు. మొదట్లో ఆశలు రేకెత్తించిన వరుణుడు ఆ తర్వాత ముఖం చాటేయడంతో పైర్లు వాడు ముఖం పట్టాయి. దీనికి తోడు ఎండాకాలాన్ని తలపించేలా ఎండలు మండుతున్నాయి. జలాశయాలు సైతం వట్టిపోవడంతో భూగర్భ జాలాలు అడుగంటాయి. రోజురోజుకు మొక్కలు తమ కళ్ల ముందే ఉరేసుకోవడంతో రైతులకూ గుండె ఆగినంత పనవుతోంది.

- నల్లగొండ/నల్లగొండ రూరల్/ కట్టంగూరు/కేతేపల్లి/ తిప్పర్తి/నార్కట్‌పల్లి/ దేవరకొండ/ చందంపేట



వరుణా చూపించు.. కరుణ



ఎండుతున్న పైర్లు ● వాన కోసం పూజలు చేస్తున్న రైతులు ● వేసవిని తలపిస్తున్న ఎండలు ● వట్టిపోయిన ప్రాజెక్టులు

ఇదీ పరిస్థితి..

జిల్లాలో ఈ ఖరీఫ్‌లో 79 శాతం పంటలు సాగయ్యాయి. ఇందులో అత్యధికంగా 2లక్షల 24వేల 955 హెక్టార్లలో (106 శాతం) పత్తి పంట సాగైంది. ఇక వరి 23 వేల 664 హెక్టార్లలో మాత్రమే సేద్యమైంది. అయితే జిల్లాలో తొలకరి మొదట్లో కురిసిన వర్షాలతో పంటల సాగు పెరిగినప్పటికీని ఆ తర్వాత వరుణుడు దోబూచులాడుతున్నందున రైతులు ఆందోళనలో ఉన్నారు. జూన్ ఒకటో తేదీ నుంచి ఇప్పటి వరకు సగటు వర్షపాతం 242.2 మి.మీ.కాగ 225.7 మి.మీ. వర్షం పడింది. ఇంకా -6.8 శాతం వర్షపాతం లోటుంది. 24 గంటల కరెంట్‌తో భూగర్భ జలాలు అడుగంటి బోర్లు ఎండిపోతుండగా, వర్షాలు సకాలంలో పడకపోవడంతో 30 నుంచి 40 శాతం మెట్ట పంటలు వాడు పట్టాయి. మరో వారం ఇదే వర్షాభావం ఉంటే పైర్లు చేతికి దక్కవని రైతాంగం దిగాలుతో ఉంది. మరోవైపు సాగర్ రిజర్వాయర్ డెడ్ స్టోరేజ్‌కి చేరింది. ఉన్న కొద్దిపాటి నీటిని తాగునీటి అవసరాలకే ఉపయోగించే పరిస్థితి ఉంది. సమృద్ధిగా వర్షాలు కురవక ఆయకట్టు కింద 30 వేల హెక్టార్లలో పొలాలు పడావుగా ఉన్నాయి.

వర్షం కోసం పూజలు..

వర్షాభావ పరిస్థితులతో దేవరకొండ డివిజన్‌లోని ప్రాజెక్టులు వట్టిపోయాయి. భూగర్భ జలాలు అడుగంటాయి. 15 రోజులుగా వరుణుడు కరుణించకపోవడంతో పత్తి మొక్కలు వాడుపట్టి ఆకులు రాలుతున్నాయి. దీంతో రైతులు అందోళన చెందుతున్నారు. దేవరకొండ డివిజన్‌లో ఈ ఖరీఫ్ సీజన్‌లో లక్ష 10 వేల ఎకరాల్లో పత్తిని సాగు చేశారు. వర్షాలు కురవని కారణంగా డిండి, చందంపేట, నేరెడుగొమ్ము, దేవరకొండ మండలాలలో పత్తి పైర్లు ఎండిపోతున్నాయి. నీరురాక డివిజన్‌లోని ఏఎమ్మార్పీ, డిండి, పెండ్లిపాకల, భీమనపల్లి ప్రాజెక్టులు వట్టిపోయాయి. ప్రాజెక్టులలో నీరులేకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. దీంతో ఖరీఫ్ సీజన్‌లో రైతులు కొద్దోగొప్పో తూకాలు పోసుకున్నారు. తూకం మళ్లకు కూడా నీరు అందక మొక్కలు ఎండిపోతున్నాయి. దీంతో వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టిన రైతులు వరుణుడి కరుణ కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. అప్పు చేసి సాగు చేస్తే వర్షం లేక పంటలు చేతికొచ్చే భరోసా లేకపోవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. గతంలో వలే వలసవెళ్లే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడాలని చందంపేట మండలోని రైతులు వరుణ పూజలు చేస్తున్నారు.

ఎండుతున్న పత్తి మొక్కలు..

ఒక వైపు వర్షాలు కురవక, మరో వైపు 24 గంటల కరెంట్‌తో భూగర్భ జలాలు అడుగంటి బోర్లు కాలిపోవడంతో పైర్లు ఎండిపోతున్నాయి. 24 గంటల కరెంట్ వద్దని, 10 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వమని రైతాంగం కోరుతోంది. ఈ సీజన్ మొదట్లో ఆశాజనకంగా కనిపించిన వర్షాలు ఆ తర్వాత జాడ లేనందున రైతులు తీవ్ర ఆందోళనతో ఉ న్నారు. మండలంలోని కట్టంగూరు, సత్యనారాయణపురం, పిట్టంపల్లి, ఇస్మాయిల్, పందెనపల్లి గ్రామాల్లో ఎక్కువగా పైర్లు, పత్తి మొక్కలు ఎండు ముఖం పట్టాయి. ఆయా గ్రామాల్లో వందల ఎకరాల్లో సాగు చేసిన వరి ఎండిపోయే దశకు చేరుకుంది.

ముదురుతున్న నారు..

నల్లగొండ రూరల్ మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు ఖరీఫ్‌లో సాగు చేసేందుకు పోసిన వరి నారు ముదురుతుండటంతో అన్నదాతలు అయోమయంలో పడ్డారు. గతంలో రైతన్నలు బోరు బావుల కింద సాగు చేసేవారు. కరెంటు 24 గంటలు రావటంతో బోర్లు సగానికి పైగా ఎండి పోయాయి. . ఇటు సాగర్‌లో లేక, సమీప చెరువులో నీరు లేక బోర్లు ఎండి పోవటంతో పంటలు సాగు చేయలేని పరిస్థితి ఏర్పడింది. రానున్న కాలంలో పరిస్థితి ఎలా ఉంటుందో అని రైతులు ఆందోళన చెందుతున్నారు.

పత్తి పైర్లకు అపారనష్టం..



పత్తి పైర్లు ఊడ, పూత, పిందె దశలో ఉంది. దశలో వానలు కురవక పోవడంతో పైర్లు ఎండుతున్నాయి. నేను 45 ఎకరాల్లో పత్తి సాగుచేస్తున్నా. ఇప్పటికే రూ.4.50 లక్షలు పెట్టుబడి పెట్టా. వర్షాభావ పరిస్థితి మరో వారం, పది రోజులు ఇలాగే చేతికి చిల్లగవ్వకూడా రాదు.

- బొక్క భూపాల్‌రెడ్డి, సర్పంచ్ ఎం.ఎడవల్లి

రెండు మోటర్లు కాలిపోయాయి.



మా కుటుంబానికి ఉన్న 10 ఎకరాల పొలంలో 5 బోర్లు ఉన్నాయి. రెండున్నర ఎకరాల్లో నాటేశాడు. 24 గంటల కరెంటు అమలైన తర్వాత భేగభూగర్భ జాలాలు అడుగంటి రెండు మోటర్లు కాలిపోయాయి. ఒకవైపు వర్షాలు కురవక, మరోవైపు బోర్లలో నీరు సగానికి సగం తగ్గినందున సగం పైరు ఎండింది. గతంలో ప్రభుత్వం ఇచ్చినట్లుగా 9 గంటలు నాణ్యమైన విద్యుత్ ఇచ్చినా కొంతైన బయటపడగలం. ఈ పరిస్థితి లో వర్షాలు కురిస్తే పంటలు గట్టెక్కుతాయి.

- కొల్లు నాగయ్య, పజ్జూరు, తిప్పర్తి

నెర్రెలు బారిన నేల..



తిప్పర్తి మండలం మర్రిగూడెం గ్రామానికి చెందిన రైతు మహ్మద్ రిజ్వాన్ నాలుగు ఎకరాల్లో వరిని సాగు చేశాడు. 24 గంటల కరెంట్ ఇవ్వక ముందు నారుమడి పచ్చగా ఎదుగుతూ ఉంది. ప్రభుత్వం 24 గంటల విద్యుత్ ఇచ్చిన తర్వాత రిజ్వాన్ పొలంలో ఉన్న బోరు పూర్తిగా ఎండిపోయింది. దీంతో నాలుగు ఎకరాల్లోని నారుమడిలో నేల నెర్రెలు వారింది. వర్షాభావ పరిస్థితులకు తోడు భూగర్భ జలాలు అడుగంటడంతో పైర్లకు గ్రహణం పట్టింది. జిల్లాలో నెలకొన్న పరిస్థితులను రోజుకు 10 నుంచి 12 గంటల విద్యుత్ సరిపోతుందని రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 24 గంటల కరెంట్ ఇస్తుండటంతో రిజ్వాన్ లాంటి ఎంతో మంది రైతులకు ఇబ్బందులు వచ్చాయి.

అపార నష్టం..

తొలకరి పలకరింపుకు పుకలరించి కోటి ఆశలతో సాగుచేసిన కేతేపల్లి మండలం రైతులు నిరాశతో ఉన్నారు. మెట్ట పంటలకు అనువైన వర్షాలు కురిశాయని రైతులు ఎక్కువగా పత్తి, పెసర, కంది, వేరుశనగ, పంటలు సాగుచేశారు. ఆతర్వాత వర్షాలు కురవనందున పెసర పంట ఇప్పటికే ఎండిపోయింది. వేరుశనగ ప్రస్తుతం పూత, కాయదశలో ఉంది. పూత, పిందె దశలో ఉండాల్సిన పత్తి వర్షాభావంతో ఎదుగుదల లేక గిడసబారింది. జూన్ నెల చివరి వారంలో కురిసిన తొలకరి వర్షాలకు మండల వ్యాప్తంగా పత్తి 3805 హెక్టార్లు, పెసర 19 హెక్టార్లలో, కంది 25 హెక్టార్లలో, వేరుశనగ 25హెక్టార్లలో, వరి 640 హెక్టార్ల సాగు చేశారు. ఈ నేపథ్యంలో 20 రోజులుగా వర్షం పడకపోవడంతో పైర్లకు అపారనష్టం వాటిల్లింది. మరోవైపు వేసవిని తలపించేలా ఎండలు మండుతుండడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. తొలకరిని నమ్మి వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పైర్లు పూత, పిందె దశలో దెబ్బతిన్నాయని రైతులు దిగాలు చెందుతున్నారు. వరుణుడు కరుణిస్తాడోమోని మబ్బులకేసి ఆశగా ఎదురుచూస్తున్నారు.

40 వేలు అప్పులు చేశాను...



ఈ ఏడాది ఖరీఫ్‌లో రూ.40 వేలు అప్పు చేసి నాలుగు ఎకరాల్లో పత్తి పైరు సాగు చేశా. విత్తనాలు మొలకెత్తినా ఆ తర్వాత వర్షాలు లేకపోవడంతో పత్తి మొలకలు ఎండు దశకు చేరుకున్నాయి. వర్షాలులేకపోవడంతో దీంతో పత్తిపై ఆశలు వదులుకునే పరిస్థితి ఏర్పడింది. నాకు సంవత్సరం అప్పులే మిగిలే పరిస్థితి ఉంది.

- వంగూరి వెంకటమ్మ, మహిళ రైతు, గాగిళ్ళపూర్

వలస వెళ్లాల్సిందే...



అప్పులు చేసి పత్తి పంటను సాగుచేస్తే ఎండుదశకు చేరుకుంది.రూ. 50వేలను అప్పు తెచ్చి ఐదెకరాల్లో పత్తి సాగు చేస్తున్నా. వర్షాలు లేకపోవడంతో మొక్కలు సగం వరకు ఎండిపోయాయి.

- కాట్రావత్ గోప్యానాయక్, రైతు, కాట్రావత్‌తండా

10 గంటల కరెంట్ చాలు..



ప్రయోగాత్మకంగా 24గంటల కరెంట్ ఇస్తున్నందున జలాలు అడుగంటి మోటార్లు కాలిపోతున్నాయి. నాణ్యంగా 10 గంటల విద్యుత్‌ను ఇచ్చినా రైతులు సంతోషంగా ఉంటారు.

- ఐతగోని వెంకయ్య, రైతు, కట్టంగూరు

వివాహేతర సంబంధం వద్దన్నందుకే హత్య

● చండూరు సీఐ రమేష్

చండూరు: మండలంలోని ఇడికుడ గ్రామంలో నల్ల వెంకటమ్మ అనే మహిళ గత నెల 30న హత్యకు గురైన విషయం పాఠకులకు విధితమే. హత్యకు సంబంధించిన విషయాలను శుక్రవారం సీఐ రమేష్ విలేకరుల సమక్షంలో నిందితుడిని, హత్యకు ఉపయోగించిన కత్తిని చూపుతూ హత్యకు గల కారణాలను వివరించారు. హతురాలు నల్ల వెంకటమ్మకు అదే గ్రామానికి చెందిన జక్కలి రవీందర్ అలియాస్ రవితో ఏడాదిగా వివాహేతర సంబంధం కొనసాగుతోంది. కానీ ఇటీవల కొద్ది రోజులుగా నల్ల వెంకటమ్మ జక్కలి రవిని దగ్గరకు రానివ్వడం లేదు. దానికి ఆమెపై కక్ష కట్టిన జక్కలి రవీందర్ వెంకటమ్మ పొలానికి వెలుతుండగా మార్గమధ్యలో అటకాయించాడు. తన దగ్గరకు రావాలంటూ ఒత్తిడి చేశాడు. 'ఇక ఈ వివాహేతర సంబంధాన్ని ఆపేద్దాం, ఇక నీకు నాకు ఎటువంటి సంబంధ లేదు' అంటూ వెంకటమ్మ తెగేసి చెప్పి పొలానికి వెలుతుండగా, దానికి కోపోద్రిక్తుడైన రవీందర్ అక్కడే ఉన్న కత్తిని తీసి వెనుక నుంచి మెడ పైన ఇష్టమొచ్చినట్లు పొడిచాడు. దానికి వెంకటమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని పక్కనే ఉన్న మడుగులో వేశాడు. మృతదేహం కనపడకుండా దాని పైన తాటి కమ్మలు కప్పాడు. మరుసటి రోజు మృతదేహం కనిపించడంతో గ్రామస్తుల సమాచారం మేరకు అక్కడికి చేరుకొని విచారణ చేపట్టారు. హత్యకు గురైన 6రోజుల్లోనే పోలీసులు మిస్టరీని ఛేదించారు. పట్టుకొనేందుకు విశేషంగా కృషి చేసిన చండూరు, కనగల్ ఎస్ఐలు పి.భాస్కర్‌రెడ్డి, నర్సింహను, సిబ్బంది రవూఫ్, వెంకటయ్యను ఆయన అభినందించారు. నిందితుడిని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు.



విలేకరులతో మాట్లాడుతున్న సీఐ రమేష్

వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

మిర్యాలగూడ అర్బన్: మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్‌కాలనీలో వ్యభిచార గృహంపై వన్‌టౌన్ పోలీసులు శుక్రవారం దాడి చేశారు. విటులను రప్పించి వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళతోపాటు ఇద్దరు మహిళలను, విటుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ విటుడి నుంచి రూ. 1100 నగదు, బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. పోలీస్ దాడుల్లో పట్టుబడ్డ నిందితులపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ సీఐ భిక్షపతి తెలిపారు.

రైలుకిందపడి వ్యక్తి మృతి

దామరచర్ల : మండలంలోని కొండ్రపోలు సమీపంలో శుక్రవారం గుంటూరు నుంచి సికింద్రాబాద్‌కు వెళ్తున్న జన్మభూమి రైలుకిందపడి వ్యక్తి మృతిచెందాడు. అతడిని కొండ్రపోలు గ్రామానికి చెందిన అడావత్ కృష్ణ(35)గుర్తించారు. కృష్ణకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. కృష్ణ మతిస్థిమితం సరిగ్గా లేకపోవడంతో రైలు పట్టాలు దాటుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని అతడి సమీప బంధువులు పేర్కొంటున్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

నాంపల్లి: ఆరుగాలం శ్రమించినా అప్పులు తీరడంలేదు సరికదా ఏటా పెరుగుతూనే ఉన్నాయి. దీంతో అప్పులు తీరే మార్గం కనిపించక ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన గురువారం అర్ధరాత్రి నాంపల్లి మండలం ముష్టిపల్లి పంచాయతీ పరిధిలోని రత్యతండాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రమావత్ మధు (25) తమకున్న మూడెకరాల భూమితో పాటు మరో నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకొని పత్తిపంట సాగుచేశాడు. పెట్టుబడికోసం అందినకాడల్లా అప్పులు చేశాడు. మూడేళ్లుగా సేద్యంలో తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్న మధు సాగు కోసం రూ.5లక్షల వరకు అప్పు చేశాడు. వరుణుడు కరుణించక ఆశించిన దిగుబడిరాక ఈఏడు కూడా తీవ్ర నష్టాన్ని చవిచూశాడు. దీంతో అప్పులు తీరే మార్గంలేక మనస్థాపం చెందిన మధు గురువారం రాత్రి ఇంటివద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి మృతి చెందాడు. మధుకు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి.వేలాద్రి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరాజు తెలిపారు.

నల్లగొండ క్రైం : 9542011744
నల్లగొండ టౌన్ : 9441848394
నల్లగొండ అర్బన్ : 9948264839
నల్లగొండ రూరల్ : 9948131477
నల్లగొండ కల్చరల్ : 9989561808
స్టాఫ్ ఫొటోగ్రాఫర్ : 9885651126
రామగిరి : 9848981518

హలో.. ఆంధ్రజ్యోతి
Hello Andhra Jyothi

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నెంబరుకు తెలియజేయవచ్చు.
ఫోన్ నెంబరు : 9985411392

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు

నల్లగొండ కల్చరల్: పవిత్రమైన వరలక్ష్మి వ్రతం పండుగను మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. శుక్రవారం తెల్లవారు జాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని అమ్మవారికి ప్రత్యేకంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు ఆచరించారు. అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చనలు, ఒడిబియ్యం, ఉద్యాపనలు వంటి పూజలను నిర్వహించారు. శ్రావణమాసం రెండో శుక్రవారం కావటంతో మహిళలు అధిక సంఖ్యలో సామూహికంగా వరలక్ష్మి వ్రతాలను ఆచరించారు. ఇళ్లల్లో నిర్వహించిన వరలక్ష్మిదేవి వ్రతాలకు చుట్టుపక్కల ముత్తైదువలను పిలిపించుకుని వ్రతం అనంతరం వారికి వాయినాలు సమర్పించి నమస్కరించారు. ప్రత్యేకంగా లక్ష్మి అమ్మ వారి ప్రతిమను నెలకొల్పి భక్తితో వ్రతాన్ని ఆచరించారు. ఈ వ్రతం వల్ల వారి కుటుంబం సుఖశాంతులతో జీవితం గడుస్తుందని వేదపురాణం పేర్కొంది. దీనివల్ల ఈ వ్రతాలకు అత్యంత ప్రాధాన్యత సంతరించుకోవటం వల్ల మహిళలు వ్రతాలను ఆచరించి అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఇళ్లల్లో పలు దేవాలయాల్లో మహిళలు అమ్మవారికి కుంకుమార్చనలు, సామూహికంగా వ్రతాలు నిర్వహించారు. వరలక్ష్మిదేవి వ్రతానికి సంబంధించిన వసతులను ఆలయ సభ్యులు కల్పించారు. వీటీకాలనీలోని శ్రీదేవి, భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో వరలక్ష్మి వ్రతాల వేడుకలు ఘనంగా జరిగాయి. 100 మంది మహిళలు వరలక్ష్మి వ్రతాలను ఆచరించారు. దీంతో ఆలయమంతా మహిళలతో సందడి చేసింది. కార్యక్రమంలో భారతి, రాధిక, రేణుక, జ్యోతి, శ్రీనిధి, వనజ, సింధూర, రావుల శ్రీనివాస్‌రెడ్డి, నూకల జయపాల్‌రెడ్డి, నాగులపల్లి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా షేర్ బంగ్లాలోని సంతోషిమాత ఆలయంలో వరలక్ష్మి వ్రతం వేడుకలు చూడ ముచ్చటగా సాగాయి. అర్చకులు కారంపూడి మోహనాచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చనలు, అభిషేకాలు, ఒడిబియ్యం, ఉద్యాపనలు తదితర పూజలు జరిగాయి. 110 మంది మహిళలు వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. అదేవిధంగా తులసీనగర్‌లోని భక్తాంజనేయస్వామి ఆలయంలో వరలక్ష్మి వ్రతాల వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలు అధికసంఖ్యలో పాల్గొని సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. సరస్వతి అమ్మవారి జన్మదిన నక్షత్రం సందర్భంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలను, అక్షరకంకణ ధారణను నిర్వహించారు. శ్రీ సూక్త హోమం చేశారు. అదేవిధంగా బీట్ మార్కెట్‌లోని శ్రీరామకోటి స్థూప దేవాలయంలో, పానగల్ రోడ్డులోని రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో కూడా వరలక్ష్మి వ్రతాల వేడుకలు ఘనంగా జరిగాయి మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.


వీటీ కాలనీలో పూజల్లో పాల్గొన్న మహిళలు


సంతోషిమాత ఆలయంలో...


తులసీనగర్ ఆలయంలో చిన్నారికి అక్షరాభ్యాసం


రామకోటి ఆలయంలో పూజలు

స్టూడెంట్ వాయిస్...



ప్రైవేట్ ఫీజులు తగ్గించాలి

• కె.మౌనిక, విద్యార్థిని

ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల మోత మోగుతోంది. మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లలు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకునే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో పాటు పాఠ్య పుస్తకాల బరువులు కూడా మోయలేనంతగా ఉంటున్నాయి. సుమారు 10 నుంచి 20 కిలోల బరువు ఉండటంతో విద్యార్థులకు వెన్నునొప్పి వచ్చే ప్రమాదం ఉంది. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు సామాన్యులకు కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి.

• రామగిరి

నీటి సమాచారం

ఉదయం: హైదరాబాద్ రోడ్, సూర్యనగర్‌కాలనీ, ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్ కాలనీ, విద్యుత్ కాలనీ, వీటీ కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, మాన్యంచల్క, హైదర్‌ఖాన్‌గూడ, ఆనంద్‌నగర్, మారుతి నగర్, చైతన్యపురి కాలనీ, శాస్త్రి నగర్, కనకదుర్గ కాలనీ, నీలగిరి, రెడ్డికాలనీ, రాక్‌హిల్స్ కాలనీ.

సాయంత్రం: రామగిరి, బోయవాడ, విద్యుత్ నగర్, ఆండాళ్ వీధి, శ్రీనివాస కాలనీ, గొల్లగూడ, మునిసిపల్ క్వార్టర్స్, గ్రీన్‌ల్యాండ్ ఏరియా, టీచర్స్ కాలనీ, శాంతినగర్, శ్రీరాం నగర్, సిద్ధార్థ కాలనీ, రహమాన్‌బాగ్, రామకృష్ణ కాలనీ.

కూరగాయల ధరలు

ఆలుగడ్డ 30, దోసకాయ 20, సొరకాయ 20, బెండకాయ 60, దొండకాయ 40, వంకాయ 40, కాకరకాయ 60, బీరకాయ 60, టమాటా 100, క్యాప్సికం 60, గోకరకాయ 60, మిర్చి 120, క్యారెట్ 100, క్యాబేజీ 50, బీట్‌రూట్ 60, బీన్స్ 100, ఉల్లిగడ్డ 12, చిక్కుడు 60, పొట్లకాయ 30.

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: ఒక రోజు ముందు బుక్ చేసుకున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు. (08682-244684),
ఆన్‌లైన్ బుకింగ్ నెం: 9848824365

హైదరాబాద్ రోడ్డు: ఒక రోజు ముందు బుక్ చేసిన వారికి, ఫోన్- 08682-247001/ ఆన్‌లైన్ బుకింగ్- 9440156789

హెచ్‌పీ: ఒకరోజు ముందు బుక్ చేసుకున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు.
08682-248587 ఆన్‌లైన్ 9666023456

ఇండేన్: ఒకరోజు ముందు బుక్‌చేసుకున్న వారికి
(08682-229944), ఆన్‌లైన్ బుకింగ్- 9848824365

సినిమాలు

తిరుమల - ఫిదా
వెంకటేశ్వర - గౌతమ్‌నంద
పీవీఎన్ - నక్షత్రం

8న రిపోర్ట్ చేయాలి

నల్లగొండ స్పోర్ట్స్: జిల్లా క్రీడా ప్రాధికారిక సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర క్రీడల పాఠశాల నాలుగో తరగతిలో ప్రవేశం కోసం ఇటీవల మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రీడల ఎంపిక పోటీల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థుల జాబితాను జిల్లా యువజన క్రీడల అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. ఈ నెల 9 నుంచి 10వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లా హకీంపేటలో జరిగే రాష్ట్రస్థాయి ఎంపిక పోటీల్లో పాల్గొనే విద్యార్థులు 8న ఉదయం 11గంటలకు నల్లగొండలోని మేకలఅభినవ్ స్టేడియంలో ఒరిజినల్ ధ్రువ పత్రాలతో రిపోర్ట్ చేయాలని కోరారు.

ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పరిశీలించిన ఎస్పీ

నల్లగొండ: జిల్లా కేంద్రంలోని పలు ట్రాఫి క్ సిగ్నల్స్‌ను శుక్రవారం ఎస్పీ ప్రకాష్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ రోడ్డులో ట్రాఫిక్‌కు ఆటంకం కలుగకుండా ప్రణాళికలు రూపొందించామన్నారు. అదేవిధంగా దేవరకొండ రోడ్డులో ట్రాఫిక్‌ను పరిశీలించారు. ప్రమాదకరంగా ఉన్నపలు ప్రాంతాల్లో డివైడర్లను ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను నివారించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా సహకరించాలని, ప్రతి ఒక్కరూ హెల్మెంట్ ధరించాలని సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ ఆదిరెడ్డి, మహిళా పోలీస్ సీఐ అనురాధ తదితరులు పాల్గొన్నారు.


సిగ్నల్స్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ ప్రకాష్‌రెడ్డి

మృతదేహంతో రాస్తారోకో

మాడ్గులపల్లి: మండలంలోని చిన్న గూడెం గ్రామానికి చెందిన కొమ్ము మమత (20) బుధవారం తమ ఇంట్లో ఇంటిపైన ఆరవేసిన బట్టలను తీస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురైంది. గమనించిన స్థానికులు వెంటనే మిర్యాలగూడ ప్రభుత్వాస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆమె ఆస్పత్రిలో చికిత్సపొందుతూ గురువారం మృతి చెందింది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా మహిళ మృతి చెందిందని బంధువులు, కుటుంబ సభ్యులు మృతదేహంతో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. మృతురాలు మమతకు ఐదు నెలల క్రితమే వివాహమైంది. ప్రమాద సంఘటనలో మృతురాలి బంధువులు విద్యుత్ అధికారులను ఫోన్‌లో సంప్రదించగా వారు స్పందిస్తూ ప్రభుత్వం నుంచి ఆర్థికసహాయం అందజేస్తామని హామీ ఇవ్వటంతో రాస్తారోకోను విరమించుకున్నారు.


రాస్తారోకో చేస్తున్న బంధువులు

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

తిప్పర్తి: ప్రస్తుతం జరుగుతున్న వర్షకాల పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి యాతాకుల రాజయ్య డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ డిమాండ్ చేస్తూ మండలకేంద్రంలో నిర్వహిస్తున్న నిరాహార దీక్షలో శుక్రవారం ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు.

సీఎం అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

నల్లగొండ రూరల్: ప్రజా సంఘాలపై సీఎం కేసీఆర్ అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ శుక్రవారం సీపీఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో క్లాక్‌టవర్ సెంటర్‌లో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు నారి అయిలయ్య, పాలడుగు నాగార్జున మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌కు ప్రజా సమస్యలంటే, ప్రజలంటే లెక్కలేకుండా ఉందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేసీఆర్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఎండి సలీం, ఊట్కూరి నారాయణరెడ్డి, దండెంపల్లి సత్తయ్య, చినపాక లక్ష్మినారాయణ, నరసింహ, అశోక్, బొల్లు వసంతకుమార్, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.


కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

ఆంధ్రజ్యోతి * నాగార్జునసాగర్
4
jyothimiryalguda
@gmail.com
నల్లగొండ ● శనివారం 5 ఆగస్టు 2017
తిరుమలగిరి | హాలియా | నిడమనూరు | త్రిపురారం | పెద్దవూర | గుర్రంపోడు | నాగార్జునసాగర్

గిరిజన సంస్కృతిని పరిరక్షించుకోవాలి

మిర్యాలగూడ రూరల్‌: గిరిజన సం స్కృతిని పరిరక్షించుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ధనావత్‌ ప్రకాశ్‌నాయక్‌, లావూరి దేశిరాం నాయక్‌ పేర్కొన్నారు. శుక్రవారం ఎస్‌ఎం హాస్టల్‌లో ఏర్పాటు చేసిన గిరిజన సంస్కృతి-తీజ్‌ పండుగ వ్యాసరచన పోటీలను ఉద్దేశించి వారు మాట్లాడారు. అన్ని తండాలలో తీజ్‌ పండుగను ఘనంగా నిర్వహించేలా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. తీజ్‌ పండుగనాడు ప్రభుత్వ సెలవు కల్పించాలని డిమాండ్‌ చేశారు. తండాల్లో వసతి సౌకర్యాలు కల్పించి తండాల అభివృద్ధికి పాటు పడాల్సిన బాధ్యతను ప్రభుత్వం విస్మరిస్తోందన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ నాయకులు రవినాయక్‌, ఎండి అంజద్‌, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు శంకర్‌, ఐద్వానాయకురాలు ఊర్మిళ, వరలక్ష్మి పాల్గొన్నారు.

పశు వైద్యులు, మందుల కొరత

- దవాఖానకు అటెండరే దిక్కు
- మృత్యువాతకు గురవుతున్న జీవాలు
- పట్టించుకోని అధికారులు

నిడమనూరు: మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో వైద్యులు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వైద్యులతో పాటు మందులు కూడా లేకపోవడంతో పశు వైద్యం సక్రమంగా అందడం లేదని రైతులు వాపోతున్నారు. వైద్యులు లేని కారణంగా పశువులకు సరైన చికిత్సలు అందకపోవడంతో మూగజీవాలు మృత్యువాతకు గురవుతున్నాయి. మం డల కేంద్రంలోని పశు వైద్యశాలలో ఏడీ పోస్టుతో పాటు వెటర్నరీ అసిస్టెంట్‌ పోస్టు కూడా ఖాళీగా ఉంది. కనీసం ఇన్‌చార్జి డాక్టర్‌ కూడా లేకపోవడంతో అటెండరే ఎలాగోలా నెట్టుకొస్తున్నారు. మండలంలో గేదెలు, పశువులు, మేకలు, గొర్రెలు కలిపి సుమారు 55 వేల వరకు ఉన్నాయి. కొంతకాలంగా పశు వైద్యశాలలకు యాంటీ బయాటిక్‌, పెయిన్‌ కిల్లర్‌ వంటి మందులు సరఫరా కావడం లేదు. కనీసం గ్లూకోజ్‌ బాటిళ్లు కూడా అందుబాటులో లేవు. కేవలం నట్టల మందు మాత్రం పంపిణీ చేసి చేతులు దులుపుకుంటున్నారని రైతులు విమర్శలు చేస్తున్నారు. ఆస్పత్రుల్లో మందులు లేకపోవడంతో మందులు బయట తెచ్చుకోవాలని రైతులకు సూచిస్తున్నారు. దీంతో మందులు బయట కొనుగోలు చేయాల్సి వస్తోంది. మండలంలో పశువైద్యం అందని ద్రాక్షలా మారిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రుల్లో ఒక పక్కన డాక్టర్లు, సిబ్బంది లేకపోవడం మరో పక్కన మందులు కూడా లేని కారణంగా పశువులకు సకాలంలో సరైన వైద్య సేవలు అందక మూగ జీవాలు ప్రాణాలు కోల్పోతున్నాయని, దీంతో వేలాది రూపాయలు నష్టపోవాల్సి వస్తుందని పాడి రైతులు, గొర్రెల, మేకల పెంపకందారులు ఆవేదన చెందుతున్నారు. సిబ్బంది కొరతపై దృష్టి సారించడంతో పాటు మూగజీవాలకు చికిత్సల కోసం పశు వైద్యశాలలకు సరైన మందులు సరఫరా చేసేందుకు పశు సంవర్థక శాఖ అధికారులు సత్వరమే తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



నిడమనూరు పశు వైద్యశాల

ఇబ్బందులు పడుతున్నాం



పశు వైద్యశాలలో డాక్టర్లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. ఏడీ పోస్టు ఖాళీగా ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. జీవాలకు జబ్బులు చేస్తే గ్రామాల్లో ఉన్న పశు వైద్య సహాయకులతో చికిత్స చేయించుకోవాల్సిన పరిస్థితి ఉంది. సత్వరమే వైద్యులను నియమించేందుకు చర్యలు తీసుకోవాలి.

-కందుల సైదమ్మ, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు

ఇంటర్వ్యూ



ఆన్‌లైన్‌లో రైతుల వివరాలు

●ప్రియతంకుమార్‌, ఏవో, నిడమనూరు

ఆంధ్రజ్యోతి: రైతు సమగ్ర సర్వే వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారా?

ఏవో: మండలంలో ఇటీవల నిర్వహించిన రైతు సమగ్ర సర్వే వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నాం. ఏఈవోలకు ప్ర భుత్వం ట్యాబులు పంపిణీ చేసింది. దీంతో ఏఈవోలు తమ క్లస్టర్‌ పరిధిలో వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయడంలో నిమగ్నమయ్యారు.

ఆంధ్రజ్యోతి: ఖరీఫ్‌ సాగు ఎలా ఉంది?

ఏవో: మండలంలో ప్రస్తుత ఖరీఫ్‌ సీజన్‌లో 4800 ఎకరాల్లో పత్తి పంట సాగు చేశారు. పంటలు ప్రస్తుతానికి ఆశాజనకంగానే ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: పత్తి పంటకు తెగుళ్ల ఆశిస్తున్నాయా?

ఏవో: పత్తికి దోమ ఉధృతి ఎక్కువగా ఉంది. నివారణకు మోనోక్రోటోపాస్‌ క్రిమి సంహారక మందును నీటిలో కలిపి పిచికారి చేయాలి.

ఆంధ్రజ్యోతి: వరి పంట సాగు గురించి చెప్పండి?

ఏవో: బోర్లు, బావుల కింద వరి సేద్యం చేస్తున్నారు. రైతులకు సాగుపై అవగాహన కలిగించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటించి రైతులు సేద్యం చేయాలి.

●నిడమనూరు

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

త్రిపురారం: మండలంలోని బెజ్జికల్‌కు చెందిన ఇండ్ల ఉదయ్‌కిరణ్‌ జ్ఞాపకార్థం ప్ర భుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఉచితంగా 75 ప్లేట్లు పం పిణీ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలాజీనాయక్‌, సర్పంచ్‌ శోభ పాల్గొన్నారు.

కూరగాయలు

మార్కెట్‌ ధరలు (కిలో)

హాలియా: టమాట 50, వంకాయ 30, పచ్చిమిర్చి 70, బెండకాయ 30, దొండకాయ, 25, దోసకాయ 15, గోకర 35 ఆలుగడ్డ 35, చామగడ్డ 35 ఉల్లిగడ్డ 15, కీరా 40, క్యారెట్‌ 70, బీట్‌రూట్‌ 40

గ్యాస్‌ సమాచారం

వివేకానంద గ్యాస్‌ఏజెన్సీ (హాలియా)
ఫోన్‌ నెంబర్‌: 08680 278999
జూలై 15వరకు బుక్‌ చేసుకున్న వారికి సరఫరా చేస్తారు.

సినిమాలు (హాలియా)

అచ్చిరెడ్డి: గౌతమ్‌నందా

'గిరిజన అదివాసీ మహాసభను విజయవంతం చేయాలి'



సమావేశంలో మాట్లాడుతున్న దినేష్‌నాయక్‌

●జీవీఎస్‌ రాష్ట్ర అధ్యక్షుడు దినేష్‌నాయక్‌

నాగార్జునసాగర్‌: ఈ నెల 11న సాగర్‌ విజయవిహార్‌ అతిథి గృహంలో నిర్వహించనున్న ప్రపంచ అదివాసీ గిరిజన మహాసభను విజయవంతం చేయాలని జీవీఎస్‌(గిరిజన విద్యార్థి సంఘం) రాష్ట్ర నాయకులు రమావత్‌ దినేష్‌ నాయక్‌ కోరారు. శుక్రవారం ఆయన సాగర్‌ హిల్‌కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనాదిగా నిర్లక్ష్యానికి గురవుతున్న గిరిపుత్రులు ప్రపంచంలో అత్యంత వెనుకబాటు తనానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం గిరిజన ప్రజా సమాఖ్య, గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

పంటల సాగులో ఎరువుల ఎంపిక కీలకం



శిక్షణలో మాట్లాడుతున్న డాక్టర్‌ ఉమామహేశ్వరి

త్రిపురారం: ఎరువుల వినియోగంలో రైతులు మెళకువలు పాటించాలని రాజేంద్రనగర్‌ శాస్త్రవేత్తలు డాక్టర్‌ ఉమామహేశ్వరి, త్రివేణి సూచించారు. మండలంలోని కేవీకేలో వ్యాపార సరళిలో వర్మి కంపోస్టు తయారీపై శుక్రవారం జరిగిన యువ రైతుల శిక్షణలో ఆమె మాట్లాడారు. బయో ఫెర్టిలైజర్స్‌, ట్రైకోడెర్మా, అజటో బాక్టర్‌, సుడోమోనాస్‌, వర్మి కంపోస్టు తయారీ విధానం వినియోగం గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం - కోఆర్డినేటర్‌ బాలాజీనాయక్‌ శాస్త్రవేత్తలు కృష్ణవేణి, శంకర్‌, వీరాంజనేయులు, హరిక పాల్గొన్నారు.

మూలతండాలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

తిరుమలగిరి(సాగర్‌): ప్రపంచ గిరిజనుల ఆదివాసుల దినోత్సవాన్ని మండల పరిధిలోని మూలతండాలో శుక్రవారం నిర్వహించారు. జిల్లా గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర శంకర్‌నాయక్‌ హాజరై జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ గిరిజనుల హక్కులకై ఆగస్టు 9వ తేదీన ఐక్యరాజ్య సమితి ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవంగా ప్రకటించిందన్నారు. దేశంలో గిరిజనుల జనాభా 8.43 కోట్లుగా ఉందని, రాష్ట్రంలో 16శాతం జనాభా ఉందని అన్నారు. కానీ నేటికి వారికి విద్య, వైద్య మౌలిక సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. రాజ్యాంగం గిరిజనులకు కల్పించిన హక్కులను కాపాడాల్సినబాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు మునావత్‌ గోపానాయక్‌, హరినాయక్‌, ఈశ్వర్‌, బొజ్యానాయక్‌, దస్రునాయక్‌, తులసీరాం, మంగిలి, మునినాయక్‌ పాల్గొన్నారు.

రెండో రోజుకు ఎమ్మార్పీఎస్‌ దీక్షలు



నిడమనూరులో రిలే దీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

నిడమనూరు: ఎస్సీ కులాల వర్గీకరణ చేయాలని డిమాండ్‌ చేస్తూ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్‌ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం రెండో రోజుకు చేరుకున్నాయి. టీఆర్‌ఎస్‌ నాయకులు సంఘీభావం ప్రకటించి దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా టీఆర్‌ఎస్‌ నాయకుడు బొల్లం శ్రీనివాస్‌యాదవ్‌, బొల్లం రవి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్‌ మండల అధ్యక్షుడు పెదమాము రాంబాబు, బొజ్జ చిన్నా, బొర్ర మోష, ప్రసాద్‌, సైదులు, నాగయ్య పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి



విచారణ చేస్తున్న డీఎస్పీ

● డీఎస్పీ రాంగోపాల్‌రావు

నిడమనూరు: డివిజన్‌లో శాంతి భద్రతలు పదిలంగా ఉన్నాయని, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు కూడా సహకరించాలని మిర్యాలగూడ డీఎస్పీ రాంగోపాల్‌రావు అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ డివిజన్‌లో నేరాల సంఖ్య పూర్తిగా తగ్గిందని, దొంగతనాలను కూడా అరికట్టడం జరిగిందన్నారు. ఒకటి, రెండు మినహా మిగతా పోలీస్‌స్టేషన్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిషేధిత డ్రగ్స్‌పై కళాశాల స్థాయి విద్యార్థులకు త్వరలో అవగాహన సమావేశాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో హాలియా సీఐ పార్థసారధి, ఎస్‌ఐ బీమనమోని యాదయ్య ఉన్నారు.

బంటువారిగూడెంలో డీఎస్పీ విచారణ

నిడమనూరు మండల పరిధిలోని ఎర్రబెల్లి శివారు బంటువారిగూడెం గ్రామంలో వివాహిత అనుమానాస్పదంగా మృతి చెందిన కేసులో మిర్యాలగూడ డీఎస్పీ ఎస్‌.రాంగోపాల్‌రావు శుక్రవారం విచారణ నిర్వహించారు. మమత వరకట్న వేధింపుల కారణంగా గురువారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కానీ మమత మృతిపై అనుమానాలు ఉన్నాయని ఆమె తల్లిదండ్రులు ఆరోపణలు చేయడంతో డీఎస్పీ గ్రామంలో విచారణ చేశారు. ఆయన వెంట హాలియా సీఐ కొండం పార్థసారధి, స్థానిక ఎస్‌ఐ యాదయ్య ఉన్నారు.

ఆంధ్రజ్యోతి
dvk.abn
@gmail.com
5 దేవరకొండ
నల్లగొండ ● శనివారం 5 ఆగస్టు 2017
దేవరకొండ | పీఏ.పల్లి | చింతపల్లి | డిండి | చందంపేట | నేరేడుగొమ్ము | కొండమల్లేపల్లి

దేవరకొండ ముఖ్య ప్రజాప్రతినిధులు, అధికారుల ఫోన్ నెంబర్లు

జడ్పీ చైర్మన్	నేనావత్ బాలూనాయక్	9440867082	నగర పంచాయతీ	వైస్‌చెర్మన్ జాన్‌యాదవ్	9440113830
ఎమ్మెల్యే	ఆర్.రవీంద్రకుమార్	9440140755	దేవరకొండ డీఎస్పీ	రవికుమార్	9440795638
ఎంపీపీ	శ్రీనివాస్ యాదవ్	9949014329	దేవరకొండ ఆర్డీఓ	లింగ్యానాయక్	8332843720
నగరపంచాయతీ చైర్మన్	మంజ్యానాయక్	9618455166	జడ్పీటీసీ	ఆలంపల్లి నర్సింహా	9440335121

విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ : టీఆర్‌ఎస్వీ

దేవరకొండ : విద్యాభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నాడని టీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకులు వేములరాజు, కొర్ర రాంసింగ్‌లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన టీఆర్‌ఎస్వీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్వీ నాయకులు పాండునాయక్, బొడ్డుపల్లి కృష్ణ, నరహరి, మధు, గణేష్, జమీల్, తిరుపతయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పేదప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు నట్వ గిరిధర్

చింతపల్లి : పేదప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభు త్వం పనిచేస్తుందని టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు నట్వ గిరిధర్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులు, ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. వాటర్‌గ్రిడ్‌తో ప్రతిఇంటికి కృష్ణాజలాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు కల్తీవిత్తనాలు అమ్మేవారిపై ఉక్కుపాదం మోపుతుందన్నారు. సమావేశంలో ఉజ్జిని విద్యాసాగర్‌రావు, ఎల్లంకి అశోక్, ఎ.చంద్రశేఖర్, ఖాలేద్, ఎ.భాస్కర్‌శర్మ, కుకుడాల శేఖర్, ఎ.సత్యనారాయణశర్మ, ఎండీ యాసిన్‌బాబా, అంజిబాబు, కృష్ణయ్య, శ్రీనివాసచారి, మల్లేష్, బిక్షం పాల్గొన్నారు.

భూరికార్డులను సమస్యలు లేకుండా నవీకరించాలి : జేసీ

దేవరకొండ టౌన్ : గ్రామస్థాయి నుంచి భూరికార్డులను సమస్యలు లేకుండా నవీకరించాలని జాయింట్ కలెక్టర్ నారాయణరెడ్డి రెవెన్యూ అధికారులకు సూచించారు. శుక్రవారం పట్టణంలోని హెచ్‌ఆర్డీ కళాశాలలో దేవరకొండ రెవెన్యూ డివిజన్ గ్రామ రెవెన్యూ అధికారుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. గ్రామస్థాయిలో గ్రామరెవెన్యూ అధికారులు చిత్తశుద్ధిలో పనిచేసి భూ సమస్యలు లేకుండా రికార్డులను సవరించాలని వెబ్ ల్యాండ్, పహాణి నవీకరణ చేపట్టేందుకు శిక్షణలు ఇస్తున్నారని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి గ్రామంలోని రికార్డులను ముందస్తుగా పరిశీలన చేసి రికార్డులన్నింటినీ సవరించాలని అధికారులను కోరారు. అనంతరం వెబ్‌ల్యాండ్ పహాణి నవీకరణ, భూమి హక్కులు తదితర విషయాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో దేవరకొండ ఆర్డీఓ లింగ్యానాయక్‌తో పాటు దేవరకొండ డివిజన్ పరిధిలోని తహసీల్దార్‌లు, డిప్యూటీ తహసీల్దార్‌లు, వీఆర్‌ఏలు, వీఆర్వోలు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జేసీ నారాయణరెడ్డి


పూజల్లో పాల్గొన్న మహిళలు

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రత పూజలు

దేవరకొండ టౌన్ : పట్టణంలోని పలు దేవాలయాల్లో ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు నిర్వహించారు. సంతోషిమాత, అయ్యప్ప, సాయిబాబా, మార్కేండేయ, మల్లిఖార్జున దేవాలయాల్లో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని కుంకుమపూజా కార్యక్రమాలు నిర్వహించారు.

సమాచారం

మీడియా స్వేచ్ఛను హరించడం సరికాదు

రామగిరి: మీడియా స్వేచ్ఛను హరించడం పాలకులకు సరికాదని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు మేకల కృష్ణ అన్నారు. నవ తెలంగాణ దినపత్రికపై సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు నిరసిస్తూ టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక క్లాక్‌సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మేకల కృష్ణ మాట్లాడుతూ పత్రికలో వచ్చే వార్తలకు అభ్యంతరాలుంటే ప్రెస్‌కౌన్సిల్‌కు ఫిర్యాదు చేయాలి కాని ప్రజాస్వామ్య విరుద్ధంగా మాట్లాడటం సరికాదన్నారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, మాధవరెడ్డి, అల్లి మల్లిఖార్జున్, ముచ్చర్ల విజయ్, శ్రీనివాస్, రాము, నిస్సార్, వరుణమ్మ, సారత్ అలీ, కరుణాకర్, నగేష్, పంచలింగం, నరేష్, రవీందర్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన అనాథలు

రామగిరి: రాఖీ పండుగను పురస్కరించుకొని రామన్నపేటకు చెందిన అనాథ చిన్నారులు శుక్రవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరస్పర శుభాకాంక్షలు తెలిపారు. ఉన్నతంగా విద్యనభ్యసించి అభివృద్ధిలోకి రావాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా వారితో సంతోషంగా గడిపారు.

కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో కుంటుపడిన అభివృద్ధి

రామగిరి: కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల పట్టణంలో పలు అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయని 21వ వార్డు కాంగ్రెస్ నాయకుడు తఖీ ఒక ప్రకటనలో ఆరోపించారు. కాంట్రాక్టర్లు తమ వార్డులో పనులు మొదలు పెట్టి నిర్లక్ష్యంగా వదిలేయడంతో వీధులన్నీ చిత్తడిగా మారాయని పేర్కొన్నారు. వీటిపై మునిసిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా అధికారులు మాత్రం స్పందించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు స్పందించి నిలిచిపోయిన పనులను వెంటనే పూర్తయ్యేలా కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలి

రామగిరి: దళితుల పట్ల వివక్షత వహిస్తున్న నల్లగొండ తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలని దళిత సంఘాల ఐక్యకార్యాచరణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడిదల నవీన్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

నల్లగొండ తహసీల్దార్ అగ్రకులాల నాయకులకు మద్దతిస్తూ దళిత వర్గాలను కించపరిచే విధంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. దళితుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తున్న తహసీల్దార్‌ను సస్పెండ్ చేయకపోతే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు గూడపురి సంజయ్, కొండా కోటేష్, మారపాక ప్రవీణ్, బుర్ర నర్సింహ, వల్కి సంజీవ తదితరులు పాల్గొన్నారు.

'పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి'

నల్లగొండ అర్బన్: విద్యార్థుల పుస్తకాల బరువు భారాన్ని తగ్గించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా కొన్ని పాఠశాలలు వాటిని అమలుచేయటం లేదని, అలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుడతాల నాగయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కొన్ని పాఠశాలలు పుస్తకాల బరువు తగ్గించకుండానే విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు.

ఎల్లమ్మ ఆలయంలో వరలక్ష్మీ పూజలు


దర్వేశిపురంలో పూజలు చేస్తున్న మహిళలు (ఇన్‌సెట్‌లో) అమ్మవారు

కనగల్: మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో భక్తులు వరలక్ష్మీ వ్రత ప్రత్యేక పూజలను నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని కుంకుమార్చన, అభిషేకాలను చేపట్టారు. పలువురు మహిళలు బోనాలను ఎత్తుకొని ఊరేగింపుగా వచ్చి నైవేద్యం సమర్పించారు. పుట్టకు పాలను పోసి నాగపడిగల వద్ద ముడుపులు కట్టి మొక్కుకున్నారు. శివుని విగ్ర హం వద్ద కొబ్బరికాయలు కొట్టారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఈవో రామచందర్‌రావు, చైర్మన్ పాలకూరి గణేష్‌గౌడ్, అర్చకులు నాగోజు మల్లాచారి, శ్రవణ్ కుమారాచార్యులు, సుదర్శణాచార్యులు, ఫణి, నాగరాజు, శ్రీను, సిబ్బంది లింగయ్య, ఆంజనేయులు, ఉపేందర్‌రెడ్డి, నాగరాజు, యాదగిరి, లింగస్వామి, వెంకటయ్య పాల్గొన్నారు.

శివశక్తి సాయి పీఠంలో వరలక్ష్మి పూజలు

నల్లగొండ అర్బన్: సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి ఆధ్వర్యంలో నాగిరెడ్డిపల్లిలోని శివశక్తి సాయి అనుగ్రహ పీఠంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతపూజలు, సహస్ర కుండాత్మక పూజలు ఘనంగా నిర్వహించారు. అశేష భక్తజనం మధ్య రమణానంద మహర్షి శ్రీ సూక్త మంత్రాలు పఠిస్తూ వరలక్ష్మి వ్రతపూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రావణ మాసంలో పూజలు నిర్వహించడం మానవాళికి, సమాజానికి ఎంతగానో ఉపయోగపడతాయని మహర్షి తెలిపారు. ఇలాంటి పూజా కార్యక్రమాల వల్ల మానసిక శాంతి చేకూరుతుందని, భక్తులు తమ ఇష్టదైవాలను ఆరాధించుకుంటూ పూజలు నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో రమణానంద మహర్షి శిష్యుడు గజేంద్ర పాల్గొని పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

క్రీడల అభివృద్ధికి కేంద్రప్రభుత్వం పెద్దపీట


పోటీలను ప్రారంభించి మాట్లాడుతున్న నరసింహారెడ్డి

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి

నల్లగొండ స్పోర్ట్స్: క్రీడల అభివృద్ధికి కేంద్రప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, అందులో భాగంగానే దేశవ్యాప్తంగా క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నూకల నరసింహారెడ్డి అన్నారు. బీజేవైఎం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎన్‌జీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఖేల్ భారత్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఖేల్ భారత్ పేరుతో జాతీయ స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహించి క్రీడలను క్రీడాకారులను అభివృద్ధి చేయనున్నట్లు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గుండగోని భరత్‌గౌడ్ మాట్లాడుతూ ప్రపంచ జనాభాలో భారత దేశం రెండో స్థానంలో ఉన్నా, క్రీడల్లో మాత్రం వెనుకబడి ఉందన్నారు. కేంద్రప్రభుత్వం చొరవతో క్రీడలకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషి జరుగుతుందన్నారు. అనంతరం జరిగిన కబడ్డీ పోటీలకు జిల్లా నలు మూలల నుంచి మొత్తం 24 జట్లు పాల్గొన్నాయి. నాకౌట్ పద్ధతిలో జరిగిన ఈ పోటీల్లో పలు జట్లు పాల్గొని క్రీడా ప్రతిభను కనబర్చాయి. బొట్టుగూడ హైస్కూల్ విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఛత్రపతి శివాజీ కబడ్డీ అండ్ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారుల పిరమిడ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పీఈటీ బొమ్మపాల గిరిబాబు, ఎస్జీఎఫ్ మాజీ కార్యదర్శి జె.పుల్లయ్య, పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పోతెపాక లింగస్వామి, రాష్ట్ర కార్యదర్శి సోమ నరసింహ, ట్రైనింగ్ సెల్ కన్వీనర్ రూపని లింగస్వామి, రాష్ట్ర నాయకులు మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వంశీకృష్ణ, ఫణికుమార్, బండారు ప్రసాద్, శ్రీరాంరెడ్డి, సాయి, రాజశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల సంక్షేమానికి బడ్జెట్ కేటాయించాలి


జీపు జాతాలో మాట్లాడుతున్న శ్రీనివాస్

తిప్పర్తి: గౌడ, కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం రూ.5వేల కోట్లతో ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బీమగాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని జిల్లాలో ఈ నెల 1 నుంచి 10వ తేదీ వరకు గీత కార్మికుల ఆర్థిక, సామాజిక రంగాల్లో అభివృద్ధిని కోరుతూ చేపట్టిన జీపుజాతా శుక్రవారం మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈత, తాటి ఉత్పత్తుల పరిశ్రమను నెలకొల్పాలని, నీరా ప్రాజెక్టును చేపట్టాలని, గీత కార్మికులకు రూ.3వేల పింఛన్ అందజేయాలని డిమాండ్ చేశారు. గీత కార్మికుల సంఘాలకు రూ.30లక్షల రుణాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చెవుగోని సీతారాములు, పామనగుండ్ల అచ్చాలు, రాచకొండ వెంకన్న, రొట్టెల రమేష్, బీమగాని గణేష్, కొండా వెంకన్న, శివకుమార్ పాల్గొన్నారు.

వర్గీకరణపై నాన్చివేత ధోరణిని విడనాడాలి

నల్లగొండ అర్బన్: ఎస్సీ వర్గీకరణపై కేంద్రప్రభుత్వం నాన్చివేత ధోరణిని విడనాడాలని దళిత విద్యావంతుల ఫోరం వ్యవస్థాపక కన్వీనర్ దర్శనం నరసింహ, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకుడు చింతరెడ్డి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గడియారం సెంటర్‌లో జరుగుతున్న నిరవధిక నిరాహార దీక్షలు 16వ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం వారు దీక్షా శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చి మూడేళ్లవుతున్నా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో విఫలమయ్యారని అన్నారు. కేంద్రం నాన్చివేత ధోరణి వల్ల మాదిగల్లో సహనం లేకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బకరం శ్రీనివాస్, దేవయ్య, రాములు, డి.అనిల్, పి.శ్రీను, బి.రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ది నియంతృత్వ పాలన

నల్లగొండఅర్బన్: రాష్ట్రంలో కేసీఆర్ పాలన నియంతృత్వ పాలన చేస్తూ ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తోందని టీపీఎఫ్, టీవీవీ, టీవైఎఫ్ సంఘాల ప్రతినిధులు చింత నరసింహ, సుధాకర్ రెడ్డి, గోపీనాథ్ ఒక ప్రకటనలో ఆరోపించారు. ప్రజలకు, ప్రజాప్రతినిధులకు కనీసం మాట్లాడే హక్కును కూడా హరిస్తుందని పేర్కొన్నారు. అవినీతి, అక్రమాలను ప్రశ్నించిన వారిపై స్వయంగా ముఖ్యమంత్రే ఎదురు దాడికి దిగటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆయన ఈ వైఖరిని మానుకోకుంటే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.


సంఘం సమావేశంలో మాట్లాడుతున్న శంకర్ ముదిరాజ్

ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చాలి

నల్లగొండ రూరల్: బీసీ-డీలో ఉన్న ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కేశబోయిన శంకర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ముదిరాజ్‌ల జీవన పరిస్థితి మెరుగ్గా లేదని, ఆ వర్గానికి చెందిన వారిని బీసీ-ఏలో చేర్చితే విద్య, ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రభుత్వం దీనిపై స్పందించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు జిట్టబోయిన అంజయ్య, సిద్ధం వెంకన్న, పిట్టల రామకృష్ణ, వాడపల్లి సత్యనారాయణ, వెలుగు రాంచందర్, మెరుగు సర్వయ్య, కట్ల చిన్నవెంకన్న, సింగారపు మల్లయ్య, యాదయ్య పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు కోసం ధర్నాలు

నల్లగొండ అర్బన్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం (సీపీఎస్)ను రద్దు చేసి పాత పింఛన్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8,9 తేదీల్లో అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు, ర్యాలీలు నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ సభ్యుడు ఎడ్ల సైదులు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో జరిగిన కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం సీపీఎస్ విధానం రద్దు చేయటంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఉపాధ్యాయ సంఘాలు ఏకమై సీపీఎస్ రద్దు కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎన్.సరళ, ఎం.సోమయ్య, ఏడుకొండలు, సి.సత్యనారాయణ, కె.రత్నయ్య, పి.వెంకటేశం, పి.రాజశేఖర్, వెంకటయ్య పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
jyothimiryalguda
@gmail.com
5 మిర్యాలగూడ
నల్లగొండ ● శనివారం 5 ఆగస్టు 2017
మిర్యాలగూడ | వేములపల్లి | దామరచర్ల | అడవిదేవులపల్లి

బీసీ మహాప్రదర్శనను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ అర్బన్: ఈ నెల 6నుంచి 9వరకు ఢిల్లీలోని పార్లమెంటు భవనం ఎదుట బీసీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ విద్యార్థిసంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి జాజుల లింగయ్యగౌడ్ కోరారు. శుక్రవారం స్థానికంగా నిర్వహించిన విద్యార్థిసంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంటు రాజ్యసభ సభ్యులు బీసీ బిల్లును అడ్డుకునేందుకు చేస్తున్న కుట్రకు నిరసనగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా నుంచి రెండువందల మంది బీసీ విద్యార్థిసంఘం నాయకులను ఢిల్లీ ప్రదర్శనకు తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, కాకునూరి రామకృష్ణ, అంజియాదవ్, సైదులు, వంశీ, మహేష్‌చారి, మధు పాల్గొన్నారు.

మార్కెట్ ఆవరణం.. సమస్యల తోరణం

- నిర్వహణ అస్తవ్యస్తం
- ఇబ్బందులకు గురవుతున్న రైతులు

మిర్యాలగూడ రూరల్: రైతుల అవసరాలు తీర్చాల్సిన ప్రదేశంలో ఇష్టానుసారంగా పశువుల సంత వ్యాపారులు వ్యవహరిస్తుండడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. అవంతీపురంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని రైతులు విమర్శిస్తున్నారు. వ్యవసాయ రైతులకోసం ఏర్పాటు చేసిన ధాన్యం నిల్వ షెడ్లలో పశువుల సంత ప్రతి మంగళవారం, శనివారం ఏర్పాటు చేస్తుండడం



తో రైతులు నిల్వ చేసుకున్న ధాన్యం రాశులు చల్లాచెదురుగా మారుతున్నాయి. అదే ప్రదేశంలో హోటల్ నిర్వహణ ఏర్పాటు చేయడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం షెడ్లు చెత్త కుప్పలుగా త యారైనప్పటికీ అధికారుల పర్యవేక్షణ కొరవడింది. దీంతో కింది స్థాయి సిబ్బంది ఎవరూ ఇక్కడి పరిస్థితులను గుర్తించే స్థాయిలో లేకుండా పోయారు. సంత ఆదాయం సంత నిర్వహణ కోసం, రైతుల వసతి సౌకర్యాల కోసం కృషి చేయల్సినప్పటికీ సంత అభివృద్ధి పనుల గురించి అడిగేవారే లేరు. దీంతో వర్షాలు పడ్డ సమయంలో బురదమయంగా ఉన్న ప్రదేశం, ధాన్యం నిల్వ చేసే షెడ్లలో సంత నిర్వహణ చేపట్టాల్సిన దుస్థి తి నెలకొంది. పశువుల సంతలో పశువుల క్రయ విక్రయాలు, వాహనాల్లో పశువుల తరలింపుపై నిఘా పెట్టాల్సిన అధికారులు సైతం ఏనాడు పశువుల సంతలో జరిగే విషయాలపై దృష్టి సారించకపోవడం పట్ల పలు అనుమానాలకు తావునిస్తుంది. ఉన్నతాధికారులు ఇప్పటికైనా సంత నిర్వహణపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.



సంతలో ఇలా...

ఘనంగా చెన్నకేశవస్వామి కల్యాణం



కల్యాణోత్సవంలో తాళిబొట్టు చూపుతున్న అర్చకుడు

అడవిదేవులపల్లి(దామరచర్ల): మండల కేంద్రం శివారులోని బొద్దమాలయాల సముదాయంలో కొలువైన చెన్నకేశవస్వామి కల్యాణ మహోత్సవాన్ని వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. కల్యాణవేడుకలను తిలకించేందుకు వివిధ గ్రామాల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. అనంతరం స్వామివారికి ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాగణంలో గ్రామస్థులు అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ టౌన్: పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ నేడు చేపట్టిన విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు దుండిగళ్ల మధుకుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులను నియంత్రించాలని కోరారు.

కూరగాయల ధరలు

కిలోకు : టమాట రూ.70, వంకాయ 30, పచ్చిమిర్చి 90, బెండ 30, దొండ 20, దోసకాయ20, బీర 40, చిక్కుడు40, గోకర 30,ఆలుగడ్డ20, చామగడ్డ 40, ఉల్లిగడ్డ20, కీర40, క్యారెట్80, బీట్‌రూట్ 60.

మాంసం ధరలు (కిలోకు)

మటన్ కేజీ ధర - రూ.460
చికెన్ కేజీ ధర - రూ.146

గ్యాస్ సమాచారం

ఇండేన్: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9848824365

హెచ్‌పీ: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9666023456

సినిమాలు

రాఘవ	నక్షత్రం
శ్రీనివాస	ఫిదా
వెంకటేశ్వర	గౌతమ్‌నందా

● మిర్యాలగూడ టౌన్

ఘనంగా శ్రావణ శుక్రవార పూజలు



హౌసింగ్‌బోర్డు వెంకటేశ్వరాలయంలో సామూహిక వ్రతాలు

● **సామూహిక వరలక్ష్మి వ్రతాలు**

మిర్యాలగూడ టౌన్: శ్రావణ శుక్రవారం సందర్భంగా పట్టణంలోని పలు ఆలయాలు భక్తుల సందడితో కిటకిటలాడాయి. పలు ఆలయాల్లో భక్తులు వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించగా మహిళలు తమ మొక్కులకు తగ్గట్టుగా తమ ఇళ్లలో వ్రతాలు ఆచరించారు. ప్రత్యేక నోముల అనంతరం పూజల్లో పాల్గొన్న భక్తులకు పసుపు, కుంకుమ, పూలు, పండ్లతో వాయనాలివ్వడంతో పాటు తీర్థప్రసాదాలు అందజేశారు. గాంధీనగర్ కనకదుర్గా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలకు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, మునిసిపల్ చైర్‌పర్సన్ తిరునగరు నాగలక్ష్మి హాజరయ్యారు. పూజల అనంతరం మహిళలు సామూహికంగా వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అధ్యక్షుడు కర్నాటి రమేష్, తిరునగరు భార్గవ్, ఆలయకమిటీ సభ్యులు, పురోహితులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో...



కన్యకా పరమేశ్వరి ఆలయంలో...

హనుమాన్‌పేట సాయిబాబా ఆలయంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరంమహిళలు సామూహిక వ్రతాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయకమిటీ తాత్కాలిక అధ్యక్షుడు మంచుకొండ వెంకటేశ్వర్లు, హన్మంతరావు, అశోక్ పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరి ఆలయంలో..

కన్యకాపరమేశ్వరి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మునిసిపల్ చైర్‌పర్సన్ తిరునగరు నాగలక్ష్మి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మహిళలు భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు ఆచరించారు. కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అధ్యక్షుడు కర్నాటి రమేష్, తిరునగరు గంగాధర్, ఆలయకమిటీ సభ్యులు విజయ్‌కుమార్, కొండూరు రంగయ్య పాల్గొన్నారు.

సంతోషిమాత ఆలయంలో..

ముత్తిరెడ్డికుంట సంతోషిమాత ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక వ్రతాలు చేశారు. కార్యక్రమంలో చామల సైదులు, దుర్గ, చంద్రయ్య, బిక్షమయ్య, వాసు, సతీష్, దుర్గారావు, జగన్, శివ తదితరులు పాల్గొన్నారు.

రాఘవేంద్ర అపార్టుమెంట్‌లో...

రాఘవేంద్ర అపార్టుమెంట్‌లోని జాగృతిప్రియ నిలయంలో వరలక్ష్మీ వ్రతం వైభవంగా నిర్వహించారు. చెరుపల్లి కరుణాకర్, ఉష దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజలకు భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో ఇందుమతి, ప్రేమలత, భూలక్ష్మీ, కరుణ, లక్ష్మి పాల్గొన్నారు.

వెంకటేశ్వరాలయంలో....

హౌసింగ్‌బోర్డు వెంకటేశ్వరాలయంలోని మంటపంలో భక్తులు వరలక్ష్మీ వ్రతాలు సామూహికంగా నిర్వహించారు. వేద మంత్రాలతో నిర్వహించిన ఉత్సవాలకు పట్టణ, పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధికంగా తరలివచ్చారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పశ్య శ్రీనివాసరెడ్డి, ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పెద్దవూర మండలంలో...

పెద్దవూర: మండలంలోని ఆయా గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీవ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ పూజారి విజయరాఘవాచార్యులు, భక్తులు, బచ్చు మనోహర్ దంపతులు, కె.భాస్కర్ దంపతులు, శంకర్, ప్రమీలా, శిరీష, సునిత, పద్మ పాల్గొన్నారు.

తిరుమలగిరి(సాగర్): మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో పూజారి మురళీధరచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన పూజాకార్యక్రమంలో పలువురు మహిళా భక్తులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శాగం పద్మా, నాగెండ్ల జయమ్మ, నాగెండ్ల మహలక్ష్మమ్మ, శాగం అమృతమ్మ, చిక్కం సోమిరెడ్డి పాల్గొన్నారు.



పెద్దవూరలో...

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం

నిడమనూరు: మండలంలోని వివిధ గ్రామాల్లో ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. మహిళలు బంగారు రూపులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి, మండల పరిధిలోని శాఖాపురం గ్రామంలో సాయి ఆలయంలో సామూహిక వ్రతాలు ఆచరించారు. సాయి గురువు అమ్ముల సాంబశివరావు సత్సంగ ప్రసంగం చేశారు. కార్యక్రమంలో సాయిమాత చేకూరి వరూధిని, సాయి ప్రచారక్ చేకూరి హనుమంతరావు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో..

కలెక్టర్ ఆదేశించినా...

శిథిలావస్థలోనే దేవరకొండ బాలుర హైస్కూల్ గదులు

పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

భయాందోళనలో విద్యార్థులు

దేవరకొండ: దేవరకొండ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల తరగతి గదులు శిథిలావస్థకు చేరుకొని పెచ్చులు రాలుతుండటంతో విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. గత ఏడాది అక్టోబర్ నెలలో కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ దేవరకొండ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాల తరగతి గదులను పరిశీలించి వెంటనే స్పందించారు. అక్కడి నుంచే ఫోన్‌లో డీఈవో చంద్రమోహన్‌తో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీచేశారు. కాని పది నెలలు గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా సమస్య ఉండటంతో విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. దేవరకొండ బాలుర ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 872 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. 6, 7, 8 తరగతులకు చెందిన 7 గదులు శిథిలావస్థకు చేరుకొని కూలడానికి సిద్ధంగా ఉన్నాయి.



హైస్కూల్‌ను సందర్శించి నూతన భవనాలు నిర్మించాలని డీఈవోతో ఫోన్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ (ఫైల్)



పాఠశాలలో పెచ్చులూడిన పైకప్పు

ఆ గదుల్లోనే విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారు. వర్షం వస్తుందంటేనే భయమేస్తోందని విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళన చెందుతున్నారు. శిథిలావస్థలో ఉన్న తరగతి గదులు తొలగించి నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని పలు పర్యాయాలు ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా విద్యాశాఖ అధికారులు స్పందించి శిథిలావస్థలో ఉన్న గదులను తొలగించి నూతన భవనాలు ఏర్పాటు చేయాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.



ప్రమాదకరంగా ఉన్న పైకప్పు

వర్షం వస్తుందంటే భయమే...

● పరమేష్, 7వ తరగతి విద్యార్థి



పాఠశాల తరగతి గది పెచ్చులు రాలుతున్నాయి. వర్షం వస్తుందంటేనే భయమేస్తోంది. వర్షపునీరు తరగతి గదుల్లోకి వస్తుంది. దీంతో ఎప్పుడు కూలుతుందోనని బిక్కుబిక్కుమంటూ కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

నూతన భవనాన్ని నిర్మించాలి

● రమేష్, 8వ తరగతి విద్యార్థి



జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నూతన తరగతి గదులు నిర్మించాలి. తరగతి గదులు శిథిలావస్థకు చేరుకొని కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. వాటిల్లో చదువుకోవాలంటేనే భయమేస్తోంది.

అధికారుల దృష్టికి తీసుకెళ్లాం

● సలాం, పాఠశాల హెచ్‌ఎం



బాలుర ఉన్నత పాఠశాలలో 7 తరగతి గదులు శిథిలావస్థలో ఉన్నాయి. విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి పలు పర్యాయాలు తీసుకెళ్లాం. నూతన భవనాన్ని నిర్మించి సమస్యను పరిష్కరించాలి.

ఎస్పీఎం కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

● 327 కంపెనీ ప్రెసిడెంట్ సురేష్‌కుమార్

నల్లగొండటౌన్: ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు కేంద్రాల్లో పనిచేసే కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ 327 కంపెనీ ప్రెసిడెంట్ ఎం.సురేష్‌కుమార్ డిమాండ్ చేశారు. ట్రాన్స్‌ఫార్మర్స్ మరమ్మతు కేంద్రాలలోని కార్మికుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్ రిపేరింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ రోడ్డులోని సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మరమ్మతు కేంద్రాల్లో ఎన్నోఏళ్లుగా పని చేస్తున్న కార్మికులకు ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించకపోవటంతో నేటికీ వారు అభద్రతా భావంతో కొనసాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2006 నోటిఫికేషన్‌లో అర్హత పొందిన ఎస్పీఎం కార్మికులు ఇంటర్వ్యూల్లో పాసైనప్పటికీ ఈపీఎఫ్, ఈఎస్ఐ లేదన్న సాకుతో ఉద్యోగాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. వయస్సు, చదువుతో సంబంధం లేకుండా సంస్థనే నమ్ముకుని 20, 30 సంవత్సరాలుగా మరమ్మతు కేంద్రాల్లో పని చేస్తున్న కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇటీవల చేపట్టిన విలీన ప్రక్రియలో ఎస్పీఎం కార్మికులను కూడా చేర్చాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్‌ఫార్మర్స్ రిపేరింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొమ్మకంటి జానకిరాములు, జిల్లా అధ్యక్షుడు అలుగుబెల్లి మల్లారెడ్డి, టి.అచ్చిరెడ్డి, రాంరెడ్డి, సైదులు, భిక్షం తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న కార్మికులు

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వం

● సీపీఎం జిల్లా కార్యదర్శి సుధాకర్‌రెడ్డి

మాడ్గులపల్లి: కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేసీఆర్ వామపక్షాలను, ప్రతిపక్షాలను, ప్రశ్నించే వారిపై అర్థరహితంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు.

రాష్ట్రంలో రీడిజైనింగ్ పేరుతో కాంట్రాక్టర్ల కొమ్ము గాస్తున్న ప్రభుత్వం ఇదేమిటని ప్రశ్నిస్తే వామపక్షాలకు, ప్రతిపక్షాలకు సమాధానం చెప్పకుండా మాట్లాడటం తగదని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టులను విమర్శించే స్థాయి కేసీఆర్‌ది కాదని అన్నారు. కేసీఆర్ ఎన్నికల హామీలను అమలుచేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ప్రజల సమస్యలపైన దృష్టి సారించాలని సూచించారు. ప్రభు త్వం అవలంబిస్తున్న విధానాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో ఆయనకు సమాధానం చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి దేవిరెడ్డి అశోక్‌రెడ్డి, పుల్లెంల శ్రీకర్, కట్టా వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి, శ్రీను, నరసింహ, నాగయ్య పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

నేడు టీఎస్‌యూ రాష్ట్ర ప్రథమ మహాసభ

నల్లగొండ: తెలంగాణ ఇంటి పార్టీ అనుబంధ సంస్థగా కొనసాగుతున్న తెలంగాణ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర ప్రథమ మహాసభ శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వహించనున్నారు. ఉస్మానియా గడ్డపై పురుడు పోసుకున్న టీఎస్‌యూ విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుంది. తెలంగాణ ఇంటి పార్టీ వ్యవస్థాపకుడు చెరుకు సుధాకర్ సలహాలు, సూచనలతో టీఎస్‌యూ ముందుకు సాగుతోంది. అన్ని వర్గాల విద్యార్థులను ఏకం చేయడం కోసం 2016 ఆగస్టు 5న ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో డాక్టర్ చెరుకు సుధాకర్, యెన్నెం శ్రీనివాస్‌రెడ్డి, సందీప్‌చామర్, నార్కట్‌పల్లి రమేష్, చెరుకు లక్ష్మి ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులతో టీఎస్‌యూ ఆవిర్భవించింది. శనివారం నాటికి టీఎస్‌యూ ఆవిర్భవించి ఏడాది పూర్తవుతుండటంతో రాష్ట్ర ప్రథమ మహాసభను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

మహాసభను విజయవంతం చేయాలి

తెలంగాణ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జీలు నార్కట్‌పల్లి రమేష్, కొండేటి మురళి కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఇంటి పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. విద్యార్థులు సకాలంలో మహాసభకు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.


మినీ లోకం



కాల్ మీ డాడ్ అండ్ మామ్..డోంట్ యూజ్ టెలుగు

మంచి మాట

చదువుతో పాటు పెద్దల పట్ల వినయంగా ఉండటం కూడా నేర్చుకోవాలి.



● నెహ్రూ

సమాచారం

17 నుంచి మిజెల్లా రూబెల్లా టీకాలు..



నల్లగొండ: పిల్లలకు తట్టు, పొంగు వ్యాధులు రాకుండా ఉండేందుకు 15 ఏళ్ల లోపు పిల్లలకు మిజెల్లా రూబెల్లా టీకా ను ఉచితంగా అందజేయనున్నట్లు కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ తెలిపారు. జిల్లాలో ఈ నెల 17 నుంచి సెప్టెంబర్ 23వ తేదీ వరకు టీకా వేసే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. అన్ని ఆరోగ్య, ఉపఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, మదర్సాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉచితంగా టీకాలు వేస్తారని తెలిపారు.

రేపు అంబేద్కర్ డిగ్రీ అర్హత పరీక్ష

నల్లగొండ కల్చరల్: అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశ అర్హత పరీక్ష ఈ నెల 6వ తేదీన మూడు జిల్లాల్లోని మూడు అధ్యయన కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ ఉమ్మడి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.ధర్మానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్‌జీ కళాశాల సెంటర్‌లో పరీక్ష జరుగుతుందని తెలిపారు.

రేపు జయశంకర్ జయంతి ఉత్సవాలు

నల్లగొండకల్చరల్: తెలంగాణ ఉద్యమ పితామహుడు ఆచార్య జయశంకర్ సార్ 83వ జయంతి ఉత్సవాలను ఈ నెల 6వ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ జాగృతి జిల్లా కమిటీ అధ్యక్షుడు భోనగిరి దేవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తేదీన ఉదయం 10 గంటలకు టౌన్‌హాల్‌లో జయశంకర్ వేడుకలు, సాయంత్రం 4 గంటలకు జిల్లా సమావేశ మందిరంలో కవి సమ్మేళనం జరుగుతుందని అన్నారు.

ఫ్లోరైడ్ పరిష్కారానికి గ్రహణం

● కలకత్తాకు తరలిన పరిశోధన కేంద్రం!

● ప్రభుత్వ ఆస్పత్రిలో కొరవడ్డ చికిత్సలు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

ఫ్లోరైడ్ నియంత్రణకు పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. సాధించిన ఫ్లోరైడ్ పరిశోధనా కేంద్రం పాలకులు, అధికారుల అలసత్వం కారణంగా కలకత్తాకు తరలిపోయిందన్న వార్త స్థానిక బాధితులకు ఆశనిపాతంలా మారింది. అంతేగాక వారికి శస్త్ర చికిత్సలు, ఇతర సేవలు అందించేందుకు నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వార్డు మూడేళ్లుగా చేయి పట్టి చూసేందుకే పరిమితం కావడంతో బాధితులు నిరాశ నిస్పృహలకు గురవుతున్నారు. జిల్లా పోలీసులు, స్వచ్ఛంద సంస్థలు ఫ్లోరోసిస్ బాధితులకు అండగా ఉంటుండగా, కేంద్ర, రాష్ట్ర నిధులు, విధులు ఉన్న సిబ్బంది మాత్రం అదో సాధారణ సమస్యగా భావిస్తుండటంతో జిల్లాను పట్టిన గ్రహణం వీడటం లేదు.

కలకత్తాకు తరలిన ఫ్లోరైడ్ పరిశోధన కేంద్రం

దేశంలోనే అత్యధిక ఫ్లోరైడ్ 14పీపీఎం నమోదవడం, వేలాది మంది బాధితులు ఉండటంతో ప్రపంచం చూపు జిల్లాపై పడింది. ప్రధానంగా మునుగోడు నియోజకవర్గంలో ఈ సమస్య అధికంగా ఉంది. గ్రామాలకు గ్రామాలే వదిలి వెళ్లాల్సిన పరిస్థితి. దీనిపై ప్రజాసంఘాలు, రాజకీయ పక్షాలు, స్వచ్ఛంద సంస్థలు పోరాడగా ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు కృష్ణా జలాల పంపిణీ సాకారమైంది. దీంతో ఫ్లోరైడ్ సమస్య కొంత నియంత్రణలోకి వచ్చింది. అరకొరగా సరఫరా, ప్రభుత్వ పాఠశాలలకు సరఫరాలో విఫలమవడం వంటి కారణాలతో చిన్నారులు ఇంకా ఈ మహమ్మారి బారిన పడుతూనే ఉన్నారు. స్థానికంగా అత్యధిక సంఖ్యలో ఫ్లోరైడ్ బాధితులు ఉండటంతో దక్షిణ భారతదేశంలో ఒక పరిశోధన కేంద్రం ఉండాలన్న యోచనతో అప్పటి యూపీఏ ప్రభుత్వం చౌటుప్పల్ మండలం దండుమల్కాపూర్లో కేంద్రం ఏర్పాటుకు అనుమతులిచ్చింది. 2008లో 8 ఎకరాల విస్తీర్ణంలో ఫ్లోరైడ్ పరిశోధన కేంద్రం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూనే రూ.5కోట్ల నిధులు సైతం మంజూరు చేసింది. రూ.100 నుంచి మొదలై రూ.250 కోట్ల వరకు అంచెలంచెలుగా ఈ పరిశోధన కేంద్రంపై పెట్టుబడులు పెట్టాలని కేంద్రం నిర్ణయించి అనుమతులిచ్చింది. తదుపరి పనులు వేగవంతం చేసే బాధ్యతను ఎన్ఐఎన్కు అప్పగించింది. 11 రాష్ట్రాలకు కేంద్రంగా, 150 పడకల సామర్థ్యంతో, అధునాతన టెక్నాలజీతో, శంషాబాద్ ఎయిర్ పోర్టుకు 40 కిలోమీటర్ల దూరంలో ఉండేలా దండుమల్కాపురం గ్రామాన్ని ఎంపిక చేశారు. ఈ ప్రాజెక్టు తదుపరి పరిశీలనలో అలసత్వం, కాంగ్రెస్ హయాంలో యూపీఏ ప్రభుత్వం ఆమోదించిన ప్రాజెక్టును తామేందుకు కొనసాగించాలన్న బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం రాజకీయ ఆలోచనలు ఏదైతేనేం ఫ్లోరైడ్ పరిశోధన కేంద్రం కలకత్తాకు మార్చినట్లు తెలిసింది. మన కేంద్రాన్ని కలకత్తాలో ఇంటర్నేషనల్ ఫ్లోరైడ్ రీసెర్చ్ సెంటర్ పేరుతో అక్కడ స్థాపనకు అనుమతులు ఇవ్వగా పనులు సైతం ప్రారంభమైనట్లు సమాచారం. కలకత్తాలో ఆర్సెనిక్ వ్యాధి తీవ్రంగా ఉంది. ఇది ఫ్లోరైడ్ తరహాలోనే ఉంటుంది. గోర్లు ఊడిపోవడం, అది తీవ్రంగా మారి కుష్ఠు వ్యాధిని తలపిస్తోంది. 2014లో అసెంబ్లీ స్పీకర్గా ఉన్న నాదెండ్ల మనోహర్ ఎమ్మెల్యేలతో కలిసి మునుగోడు, దేవరకొండ ప్రాంతాల్లో పర్యటించారు. ఆ పర్యటన ఫలితంగానే అప్పటి కలెక్టర్ ముక్తేశ్వర్రావు వెనువెంటనే నివేదిక పంపడంతో మల్కాపురంలో ఫ్లోరైడ్ పరిశోధన కేంద్రానికి అనుమతి లభించింది. తాజాగా, ప్రాజెక్టు చేజారి పోయిందన్న వార్తలపై స్థానికుల్లో ఆగ్రహం, ఆందోళన వ్యక్తమవుతోంది.

> **● పాలకుల వైఫల్యంతోనే చేజారింది**
>
> జిల్లాకు మంజూరైన పరిశోధన కేంద్రం కలకత్తాకు తరలిపోయింది. స్థానికంగా పరిశోధన కేంద్రం పనుల్లో ఏ మాత్రం ప్రగతి లేకపోవడంపై ఫ్లోరోసిస్ నిర్మూలన సమితి ఆధ్వర్యంలో ఎన్ఐఎన్లో పని చేస్తున్న డాక్టర్ కందారేను పలుమార్లు కలిశాం. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫైల్ ఢిల్లీకి పంపాం, దాన్ని సంబంధిత వ్యక్తులు ఫాలోఅప్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. దీంతో ఢిల్లీలోని నేషనల్ గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్కు వెళ్లి ఫ్లోరైడ్ పరిశోధన కేంద్రానికి సంబంధించిన అధికారి రాజశేఖర్ను కలిశాం. ఆయనతో గంటన్నర పాటు భేటీ కాగా, జిల్లాకు మంజూరైన కేంద్రం కలకత్తాకు వెళ్లిందని స్పష్టమైంది. మన జిల్లా నుంచి పరిశోధన కేంద్రం చేజారి పోవడానికి పాలకులే కారణం. ఇక జిల్లా ఆస్పత్రిలో పనిచేస్తున్న అర్థోపెడిక్ వైద్యులు వారి సొంత క్లినిక్లలో ఫ్లోరైడ్ బాధితులకు చికిత్సలు చేస్తారు, అదే ప్రభుత్వ ఆస్పత్రిలో చేయకపోవడానికి కారణం లాభాపేక్ష తప్ప మరొకటి లేదు. ఫ్లోరైడ్ వార్డు సేవలపై సమాచార హక్కు చట్టం కింద ఫ్లోరోసిస్ నిర్మూలన సమితి కార్యకర్తలు సమాచారం కోరినా ఇచ్చేందుకు నిరాకరించడంలో సూపరింటెండెంట్ ఉద్దేశం ఏంటో అర్థం చేసుకోవాలి.
>
> **- కంచుకట్ల సుభాష్, ఫ్లోరోసిస్ నిర్మూలన సమితి కన్వీనర్**



నల్లగొండలో నిరుపయోగంగా ఉన్న ఫ్లోరోసిస్ బాధితుల కోసం ఏర్పాటుచేసిన వార్డు

ఫ్లోరైడ్ వార్డులో శస్త్ర చికిత్సలు కరువు

స్పీకర్ నాదెండ్ల మనోహర్ పర్యటన అనంతరం జిల్లా కేంద్రాస్పత్రిలో 10 పడకలతో ప్రత్యేకంగా ఫ్లోరైడ్ బాధితుల కోసం ఓ కేంద్రం ఏర్పాటు చేశారు. ఇక్కడ బాధితులకు శస్త్ర చికిత్సలు, ఫిజియోథెరపి వంటివి అందించాలని నిర్ణయించారు. 2014 నుంచి ఇప్పటి వరకు ఈ కేంద్రంలో ఒక్క శస్త్ర చికిత్స, ఫిజియోథెరపి సేవలు అందకపోవడం గమనార్హం. అడుగు తీసి అడుగు వేయలేని, కర్ర, మరో వ్యక్తి సహాయం లేనిదే ముందుకు కదల్లేని ఫ్లోరైడ్ బాధితులకు జిల్లా కేంద్ర ఆస్పత్రిలో పైఅంతస్తులో ప్రత్యేక వార్డు ఏర్పాటు చేయడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఫ్లోరైడ్ బాధితుల కాళ్లు, చేతులు పెలుసుగా ఉండి చిన్న ప్రమాదానికి సైతం విరిగిపోతాయి. వారికి ప్రైవేటు ఆస్పత్రుల్లో సేవలు దొరుకుతాయి కానీ, జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో ఆ సేవలు అందకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కేవలం ఔట్ పేషెంట్ (ఓపీ) సేవలకు మాత్రమే పది పడకల వార్డు పరిమితమైంది. వార్డులో ఇన్ పేషెంట్లు సేవలు లేకపోవడంతో బెడ్లపై పిల్లులు పడుకుంటున్న పరిస్థితి.

గిరిజనుల అటవీ హక్కుల చట్టం

పకడ్బందీగా అమలుచేయాలి



పోస్టర్ విడుదల చేస్తున్న మునినాయక్ తదితరులు

● మేరావత్ మునినాయక్

నాగార్జునసాగర్: గిరిజనుల అటవీ భూముల చట్టం పకడ్బందీగా అమలు చేయాలని టెయిల్పాండ్ భూ నిర్వాసితుల సంఘం ప్రధాన కార్యదర్శి మేరావత్ మునినాయక్ అన్నారు. శుక్రవారం సాగర్ హిల్కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏళ్లుగా పోరాడి సాధించుకున్న అటవీ హక్కుల చట్టం-2006ను అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో 12 వేల ఎకరాల అటవీ భూములను గిరిజనులు 30 ఏళ్లకు పైగా సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. ఈ భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని 2008లో ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. టెయిల్పాండ్లో భూములు కోల్పోయిన రైతులుకు మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ముంపునకు గురైన ఎత్తిపోతల పథకాలను పునర్నిర్మించాలని, ఎత్తిపోతల పథకాలు లేని గ్రామాలకు నూతనంగా ఏర్పాటు చేయాలన్నారు. అటవీ సాగుదారులపై కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 10న తిరుమలగిరిలో నిర్వహించే జిల్లా స్థాయి అటవీ భూముల సాగుదారుల సదస్సును విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ముడావత్ రామారావు, కృష్ణ, చర్క యాదగిరి, దేవుజా, రవినాయక్, రాంజీ, బిచ్చు, తావుర్ సింగ్, జ్యోతి, సాలీ, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ మీదుగా రెండు ప్రత్యేక రైళ్లు

● కాచిగూడ నుంచి కాకినాడ వరకు


మిర్యాలగూడ టౌన్: దక్షిణమధ్య రైల్వే ఈ నెలలో జిల్లా మీదుగా ప్రత్యేక రైళ్లు నడపనుంది. హైదరాబాద్లోని కాచిగూడ నుంచి కాకినాడ వరకు ఈ రైళ్లు నడవనున్నాయి. ఈ నెల 10, 12 తేదీల్లో 07452 నెంబర్ గల రైలు కాచిగూడ నుంచి సాయంత్రం 6.45 గంటలకు బయల్దేరనుంది. ఈ రైలు మల్కాజ్గిరి, నల్లగొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గూడూర్, విజయవాడ, గుంటూర్, ఏలూరు, తాడేపల్లిగూడ, రాజమండ్రి, సామర్లకోటల మీదుగా ప్రయాణించి మరుసటిరోజు ఉదయం 5.40కు చేరుతుంది. 07453 నెంబర్ గల మరో రైలు ఈ నెల 11, 13 తేదీల్లో కాకినాడ నుంచి సాయంత్రం 5 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 5 గంటలకు కాచిగూడకు చేరుతుంది. 07457 నెంబర్ గల రైలు 15న కాకినాడ నుంచి సాయంత్రం 6.10కి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 6 గంటలకు కాచిగూడకు చేరుతుంది. మిర్యాలగూడ మీదుగా ప్రయాణించే 17256 నెంబర్గల హైద్రాబాద్-నర్సాపూర్ ఎక్స్ప్రెస్ వేళల్లో మార్పులు జరిగాయి. తెల్లవారు జామున 4.25కు విజయవాడ చేరి 4.40కు బయలుదేరాల్సిన ఈ రైలు ఉదయం 4.35 గంటలకు చేరుకొని 4.50 గంటలకు బయల్దేరుతుంది. గుడివాడ, మండవెల్లి, కైకలూరు, ఆకివీడు, భీమవరం, పాలకొల్లు స్టేషన్లకు చేరే సమయంలో 10 నిమిషాల లోపు వ్యవధిలో మార్పులు జరిగాయి. నర్సాపురానికి మాత్రం నిర్ధేశించిన సమయంలోనే ఉదయం 8.40 చేరుకుంటుందని రైల్వే అధికారులు తెలిపారు. ప్రత్యేక రైళ్ల నిర్దిష్ట సమయంపై పూర్తి సమాచారం ప్రస్తుతానికి అందలేదని స్టేషన్ మాస్టర్ తెలిపారు.

ఈ నెలలో బ్యాంకులకు తొమ్మిది సెలవులు

● వరుసగా నాలుగు రోజులు బంద్ ● ఏటీఎంలలో నగదు కష్టాలు


మిర్యాలగూడ: ఈ నెలలో బ్యాంకులకు ఏకంగా తొమ్మిది రోజులు సెలవులు వచ్చాయి. ఇందులో వరుసగా నాలుగు రోజులు, మరో పర్యాయం మూడు రోజులు సెలవులు వస్తుండటంతో బ్యాంకు ఖాతాదారులు ముందస్తు జాగ్రత్త పడుతున్నారు. వరుస సెలవులతో ఏటీఎంలలో నగదు పెట్టే అవకాశాలు లేకపోవడంతో నగదు కష్టాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి రానుంది. ఈ నెల 6, 20 తేదీలు ఆదివారం సాధారణ సెలవులు. 12న రెండో శనివారం అంతేకాక 13 ఆదివారం, 14 శ్రీకృష్ణాష్టమి సందర్భంగా జాతీయ సెలవు దినం కాగా, 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం బ్యాంకులను మూసివేస్తారు. దీంతో ఈ నెల 12 నుంచి 15వ తేదీ వరకు వరుసగా నాలుగు రోజుల పాటు సెలవులు వచ్చాయి. ఆ తర్వాత 25 శుక్రవారం వినాయక చవితి పబ్లిక్ హాలిడే, 26న నాలుగో శనివారం బ్యాంకులు పని చేయవు. 27 ఆదివారం సాధారణ సెలవు. ఫలితంగా ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు వరుసగా మూడు రోజుల పాటు బ్యాంకులకు సెలవులు వస్తున్నాయి. మొత్తం మీద ఒక నెలలోనే తొమ్మిది రోజుల పాటు బ్యాంకులకు సెలవు కావడంతో ఖాతాదారులు ఇబ్బందులు పడనున్నారు.

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :** 4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.

● సాగర్ సమాచారం




నాగార్జునసాగర్ :

నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.60 (అడుగులు)
(116.25 టీఎంసీలు)

నీటి విడుదల


ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్ఎల్బీసీ : 400 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 709 క్యూసెక్కులు
ఇన్ఫ్లో : 709 క్యూసెక్కులు
శ్రీశైలం నీటిమట్టం : 778.00 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 632.70 అడుగులు
ఇన్ఫ్లో : నిల్
అవుట్ ఫ్లో : 40 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 3.20 టీఎంసీలు
ఇన్ఫ్లో : నిల్
అవుట్ ఫ్లో : నిల్

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21అడుగులు కాగా, 20.5 అడుగులుగా నమోదైంది.

పకడ్బందీగా గొర్రెల పంపిణీ పథకం

● నల్లగొండ కలెక్టర్ గౌరవ్ ఉప్పల్



సమావేశంలో మాట్లాడుతున్న నల్లగొండ కలెక్టర్

(ఆంధ్రజ్యోతి,నల్లగొండ)

గొల్ల,కుర్మల ప్రయోజనం చేకూర్చే గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బంధీగా జిల్లాలో ముందుకు తీసుకెళ్తున్నట్లు నల్లగొండ కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్‌లో విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో 486 సొసైటీల్లో 68,959 మంది సభ్యులున్నారని, ఇందులో ఏ గ్రూపు కింద 32,314, బి గ్రూపులో 32,112 మందిని డ్రా పద్ధతిలో ఎంపిక చేసినట్లు తెలిపారు. ఏ గ్రూపునకు సంబంధించి 32,314 మందికి పది విడతలుగా ఈ సంవత్సరం గొర్రెల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నల్లగొండ జిల్లాకు గొర్రెల కొనుగోలుకు ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో కొంత భాగాన్ని కేటాయించారని వివరించారు. మొదటి విడతలో 117 గ్రామాలకు చెందిన 3,213 మందికి గొర్రెలను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకొని ఇప్పటి వరకూ 106 గ్రామాలకు చెందిన 2,650 మందికి యూనిట్లు ఇచ్చినట్లు తెలిపారు. హరితహారం కింద 2లక్షల సుబాబు మొక్కల్ని నాటబోతున్నామన్నారు. గొర్రెల కొనుగోలు విషయంలో బ్రోకర్లు ఉన్న విషయాన్ని గుర్తించి మండలంలో తహసీల్దార్, ఎంపీడీవోలతో విజిలెన్స్ బృందాలు ఏర్పాటు చేశామని, గొర్రెల కొనుగోలులో అక్రమాలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు వచ్చినా విచారించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సరిహద్దు ప్రాంతమైన మాచర్ల నుంచి కొనుగోళ్లు నిలిపివేశామని, నిఘాను పటిష్టం చేసేందుకు సరిహద్దుల్లోని నాగార్జునసాగర్, దామరచర్ల వద్ద రెండు చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నిఘాను మరింత పటిష్టం చేసేందుకు ఎస్పీ మొదలు కిందిస్థాయి అధికారి వరకు గొర్రెల కొనుగోలు అక్రమాలపై విచారించేందుకు వారిని భాగస్వామ్యం చేశామన్నారు. గొర్రెల కొనుగోలు, పంపిణీ చేసిన గొర్రెల్లో అవకతవకలు, ఎవరైనా అధికారులు డబ్బులు డిమాండ్ చేసినా, అక్రమాలకు సంబంధించి ఎవరైనా తమకు నేరుగా ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1800425144 ఏర్పాటు చేశామని, దీంతోపాటు పశు సంవర్ధక శాఖ ఏడీ ఒకరిని ప్రత్యేకంగా నిఘా కోసమే ఏర్పాటు చేశామని, ఆయన సెల్:9440454602కు ఎవరైనా ఫిర్యాదు చేయవచ్చని వెల్లడించారు.

అక్రమాలకు ఆస్కారం లేదు

● జిల్లాలో మూడు మాసాల్లో పూర్తిస్థాయిలో యూనిట్ల పంపిణీ ● యాదాద్రి కలెక్టర్ అనిత



మాట్లాడుతున్న కలెక్టర్

(ఆంధ్రజ్యోతి- యాదాద్రి)

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గొర్రెల పంపిణీ పథకంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో అవినీతి, అక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లో ఆస్కారంలేదని కలెక్టర్ అనితా రామచంద్రన్ అన్నారు. జిల్లాకు నెల్లూరు జాతి గొర్రెలను కేటాయించడంతో ఆజాతి గొర్రెల రంగు మన జిల్లా గొర్రెల రంగు, జాతి ప్రత్యేకమైనదని, దీంతో రీసైక్లింగ్‌కు అస్కారం ఉండదన్నారు. శుక్రవారం జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఆమె జిల్లాలో గొర్రెల పంపిణీపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నందున గొర్రెల యూనిట్ల పంపిణీ మందకొడిగా సాగుతుందన్నారు. గ్రామానికి 12 యూనిట్లు, వారంలో మూడు గ్రామాల చొప్పున మూడు మాసాల్లో జిల్లాలో యూనిట్ల పంపిణీ పూర్తిచేయడానికి కార్యాచరణను సిద్ధం చేశామన్నారు. నెల్లూరులో పశువైద్య అధికారులతో ఏర్పాటు చేసిన మూడు బృందాలు ఉన్నాయని, వారు అక్కడ గొర్రెల కాపరులతో మాట్లాడి.. లబ్ధిదారులు ఎంపిక చేసుకున్న గొర్రెలకు ట్యాగింగ్‌చేసి, ఫొటోగ్రఫీ పూర్తి చేసి జిల్లాకు రవాణా చేస్తారన్నారు.

ఆర్పీ ముఠా గుట్టురట్టు

మునుగోడు: నల్లగొండ జిల్లాలోని పలు ప్రాంతాల్లో రైస్ పుల్లింగ్, రేడియేషన్ పవర్ పేరుతో లక్షకు రూ.10లక్షలు వస్తాయంటూ ప్రజలను మోసం చేసిన ముఠా గుట్టు రట్టయ్యింది. ఈ అక్రమ దందాకు పాల్పడిన ముఠాకోసం పోలీసులు వారం రోజులుగా ముమ్మర ప్రయత్నాలు సాగించారు. ఈక్రమంలో ఆ ముఠా జాడను పోలీసులు గుర్తించినట్లు సమాచారం. కర్నాటకకు చెందిన ప్రిన్స్ అలియాస్ ఫర్హాన్, టాబులు కొంతకాలంగా హైదరాబాద్‌లో నివాసముంటున్నారు. సోదరులైన ఈ ఇరువురు ఆర్పీ దందాను ప్రారంభించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఆర్పీ దందాతో పాటు గుప్త నిధుల తవ్వకాలు వంటి దందాలకు పాల్పడుతూ అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో వీరికి మునుగోడుకు చెందిన పలువురితో పరిచయమైనట్లు తెలుస్తోంది. ఈ పరిచయంతో ఆర్పీ పేరుతో లక్షలకు పది లక్షలు సులువుగా సంపాదించ వచ్చునని ఇక్కడివారికి ఆశ చూపారు. వారితోపాటు పలువురు స్థానికుల వద్ద అక్రమంగా డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం. మునుగోడు, నల్లగొండ, దేవరకొండ, నార్కట్‌పల్లి, మిర్యాలగూడ తదితర ప్రాంతాలకు చెందిన బాధితులు ఉన్నట్లు తెలుస్తుంది. బాధితుల్లో రాజకీయ నాయకులు, వివిధ వ్యాపారులతోపాటు మహిళలు ఉన్నట్లు సమాచారం. బాధితులనుంచి సుమారు రూ.4కోట్లు వసూళ్లు చేసినట్లు తెలుస్తోంది. సాధు అనే వ్యక్తి లండన్ మెటల్ ఎక్ఛైజ్ డైరెక్టర్‌గా ఎన్నికయ్యారని, కొద్ది రోజుల్లోనే తమ వ్యాపారం అనుకున్నట్లుగా సాగుతుందని ఇక్కడి ప్రజలను నమ్మబలికిన మాయగాళ్లు ఇటీవల హైదరాబాద్‌లో సన్మానం ఏర్పాటుచేశారు. ఈ సన్మానోత్సవాన్ని పురస్కరించుకొని బాధితులను పిలుపించుకొని విందువినోదాలతో సంబురాలు నిర్వహించినట్లు తెలిసింది. ఆర్పీ పేరుతో వసూలు చేసిన అక్రమ వసూళ్లపై బాధితులనుంచి ఎలాంటి ఫిర్యాదు లేకపోవడంతో చర్యలు తీసుకోలేక పోతున్నామని పోలీసులు సమాధానం ఇస్తున్నారు. కానీ ఈ గుట్టు తెలుసుకున్న పోలీసులు పలువురు బాధితులను విచారించగా తమనుంచి వసూలు చేసిన డబ్బులు నిజమేనని ఒప్పుకున్నట్లు, ఈ విషయంపై పోలీసులు స్పందించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

యాదాద్రిలో పవిత్రోత్సవాలు పరిసమాప్తి

● స్వయంభువులు, అలంకార మూర్తులకు పవిత్రల అలంకరణ ● నేటినుంచి నిత్యకల్యాణాలు.. బ్రహ్మోత్సవాలు ప్రారంభం





అలంకారమూర్తులకు హారతి ఇస్తున్న అర్చకులు, పవిత్రలను బుట్టలలో తీసుకువెళ్తున్న అర్చకులు, కలెక్టర్‌కు ఆశీర్వచనాలు అందజేస్తున్న అర్చకులు

యాదాద్రి టౌన్: యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం బాలాలయ యాగశాలలో మహాపూర్ణాహుతిపర్వాలతో మూడురోజులుగా ఆగమ శాస్త్రపద్ధతిలో కొనసాగుతున్న పవిత్రోత్సవాలు పరిసమాప్తమయ్యాయి. తొలుత బాలాలయ మండపంలో ఉత్సవమూర్తులను నవ కలశాలతో అభిషేకం నిర్వహించి తులసి దళాలతో అర్చించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను దివ్యమనోహరంగా అలంకరించిన అర్చకులు ప్రత్యేక వేదికపై అధిష్టింపజేశారు. స్వామి సేవ ముందు 108 పోగులతో ప్రత్యేకంగా తయారు చేసిన పవిత్రలకు ఆరాధనలు జరిపారు. యాగశాలలో మూల మంత్రాలతో హోమం జరిపి మహాపూర్ణాహుతి పర్వాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాలతో పూజారులు పవిత్రమాలలను ప్రధానాలయంలోని స్వయంభువుల, ప్రతిష్టా అలంకార మూర్తుల వద్ద ప్రత్యేకపూజలు జరిపి స్వామి, అమ్మవార్లను అలంకరించారు. ఆలయంలో ఏడాది కాలంపాటు నిత్యపూజా కైంకర్యాల్లో జరిగిన అపచారాల, దోషాల నివారణకు ఆగమ శాస్త్ర ప్రకారం శ్రీ వైష్ణవ దేవాలయల్లో పవిత్రోత్సవాలు నిర్వహిస్తారని, పవిత్రీకరించిన పవిత్రలను స్వామి, అమ్మవార్లకు అలంకరించడంతో ఉత్సవాలు ముగుస్తాయని, అదేవిధంగా భక్తులు పవిత్ర మాలలను ధరించి పాపాలనుంచి విముక్తి పొందుతారని అర్చకులు తెలిపారు. ఈ విశేష పూజాపర్వాలను దేవస్థాన స్థానాచార్యులు సందుగుల రాఘవాచార్యులు, ప్రధానార్చకులు నల్లన్‌తీఘళ్ లక్ష్మీనరసింహాచార్యులు, కారంపూడి నరసింహాచార్యులు, ఉప ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, చింతపట్ల రంగాచార్యులు, అర్చకబృందం నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈవో గీతారెడ్డి, కలెక్టర్ అనితారామచంద్రన్, ఆర్డీవో భూపాల్‌రెడ్డి, ఏఈవో దోర్బల భాస్కరశర్మ, పర్యవేక్షకులు సంద్ర మల్లేశం, సిబ్బంది పాల్గొన్నారు.

ఆండాల్ అమ్మవారి ఊంజల్‌సేవ

యాదాద్రి శ్రీ లక్ష్మీనృసింహుడి సన్నిధిలో కొలువైన ఆండాల్ అమ్మవారి ఊంజల్‌సేవా పర్వాలు శుక్రవారం నేత్రపర్వంగా సాగాయి. బాలాలయంలో సాయంత్రవేళ ఆండాల్ అమ్మవారిని దివ్యమనోహరంగా అలంకరించిన అర్చకులు ప్రత్యేకసేవలో తీర్చిదిద్దారు. అర్చకులు ఊంజల్ సేవకు వేద మంత్రాలతో పూజలు నిర్వహించగా మహిళా భక్తులు మంగళ నీరాజనాలు పాడారు.

నేటినుంచి నిత్యకల్యాణాలు.. బ్రహ్మోత్సవాలు ఆరంభం

యాదాద్రిక్షేత్రంలో పవిత్రోత్సవాల సందర్భంగా భక్తులు నిర్వహించుకునే కల్యాణాలు, బ్రహ్మోత్సవాలు, సుదర్శనహోమాలు రద్దుచేశారు. పవిత్రోత్సవాలు శుక్రవారంతో పరిసమాప్తికావడంతో శనివారం తిరిగి స్వామి కల్యాణాలు, బ్రహ్మోత్సవాలు, సుదర్శన హోమ పూజలు ఆరంభంకానున్నాయని ఈవో గీతారెడ్డి తెలిపారు.

నేటినుంచి పాతగుట్ట ఆలయంలో..

యాదాద్రి దేవస్థాన అనుబంధ ఆలయమైన పాతగుట్ట దేవాలయంలో శనివారంనుంచి మూడు రోజులపాటు పవిత్రోత్సవాలు కొనసాగనున్నాయి. 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు పవిత్రోత్సవాలు ఆగమశాస్త్ర పద్ధతిలో కొనసాగుతాయి. కాగా 6,7తేదీల్లో భక్తులు జరిపించుకునే మొక్కుకల్యాణాలు రద్దు చేసినట్లు, శనివారం సాయత్రం 6గంటలకు స్వస్తివాచనంతో పవిత్రోత్సవాలకు శ్రీకారం చుట్టనున్నట్లు దేవస్థాన ఈవో గీత ప్రకటనలో తెలిపారు.

కలెక్టర్ పూజలు

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని శుక్రవారం జిల్లా కలెక్టర్ అనితారామచంద్రన్ దర్శించుకున్నారు. అర్చకులు ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆమె బాలాలయంలోని కవచమూర్తుల చెంత అష్టోత్తరపూజల్లో పాల్గొన్నారు.

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామికి శుక్రవారం భక్తులనుంచి 6లక్షల40 వేల 526 రూపాయల ఆదాయం సమకూరింది.

టెట్ ఫలితాలు విడుదల

నల్లగొండ: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. డీఎస్సీకి అర్హత పరీక్ష కావడంతో అభ్యర్థులు పెద్దఎత్తున హాజరై పరీక్ష రాశారు. గతనెల 23న ఉదయం పేపర్-1, మధ్యాహ్నం -2 పరీక్షలు కొనసాగాయి. ఇందుకు సంబంధించిన ఫలితాలను విద్యాశాఖ విడుదల చేసింది.

ఉమ్మడి జిల్లాలో అభ్యర్థులు, అర్హుల వివరాలు

పేపర్ 1

నల్లగొండ	అభ్యర్థులు 5401	అర్హులు 3071
సూర్యాపేట	అభ్యర్థులు 2196	అర్హులు 1376
యాదాద్రి	అభ్యర్థులు 284	అర్హులు 177

పేపర్-2(తెలుగు)

నల్లగొండ	అభ్యర్థులు 17,482	అర్హులు 3666
సూర్యాపేట	అభ్యర్థులు 4980	అర్హులు 1061
యాదాద్రి	అభ్యర్థులు 1207	అర్హులు 247

పేపర్-2(సోషల్‌స్టడీస్)


నల్లగొండ	అభ్యర్థులు 8926	అర్హులు 1973
సూర్యాపేట	అభ్యర్థులు 2451	అర్హులు 563
యాదాద్రి	అభ్యర్థులు 599	అర్హులు 144

పేపర్-2(మ్యాథ్స్-సైన్స్)

నల్లగొండ	అభ్యర్థులు 8556	అర్హులు 1693
సూర్యాపేట	అభ్యర్థులు 2529	అర్హులు 498
యాదాద్రి	అభ్యర్థులు 608	అర్హులు 103

వేతన వెతలు

- నాలుగు నెలలుగా వేతనాలు రాక టీఏల ఇబ్బందులు
- ఉమ్మడి జిల్లాలో 44 మంది టెక్నికల్ అసిస్టెంట్లు
- పెండింగ్‌లో రూ. 26.40లక్షల వేతనాలు



సూర్యాపేట: ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి వాటిని పెంచాలనే ఉద్దేశ్యంతో హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. హరితహారం కార్యక్రమం ప్రస్తుతం మూడో విడత కొనసాగుతోంది. సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని పర్యవేక్షిస్తున్నారు. అయితే హరితహారం కార్యక్రమం అమలు తీరు క్షేత్రస్థాయిలో ఆశించిన మేర అమలు కావడం లేదు. జిల్లా స్థాయి అధికారులు హరితహారం పై ఎన్ని సమావేశాలు నిర్వహించినా మార్పు రావడం లేదు. ముఖ్యంగా అటవీశాఖ ఆధ్వర్యంలో ఉన్న నర్సరీలలో పెంచిన మొక్కలు జిల్లాల్లో నాటేందుకు ఇంకా వాడలేదు. రూ.లక్షలు వెచ్చించి పెంచిన మొక్కలు నేటికి అటవీశాఖ నర్సరీలలో వృథాగా ఉన్నాయి. అదే విధంగా అటవీశాఖ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమాన్ని విజయవం తం చేసేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొంత మంది టెక్నికల్ అసిస్టెంట్లను నియామకం చేశారు. వారు రోజు అటవీశాఖ పరిధిలో ఉన్న నర్సరీలలో మొక్కల పెంపకం, పంపిణీ బాధ్యత లను నిర్వహించాల్సి ఉంది. వారికి నెలకు రూ.15వేల వేతనం ఇచ్చేవారు. అందులో ఉపాధిహామీ పథకం నుంచి 3శాతం, మిగిలిన దానిని అటవీశాఖ నుంచి చెల్లి స్తూ వస్తున్నారు. కానీ ఇటీవల టీఏలకు నెలనెలా ఇవ్వాల్సిన వేతనాలు ఇవ్వడం లేదు. దీంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆయా జిల్లాల అటవీశాఖ పరిధిలో హరితహారం కార్యక్రమం విజయవంతం కోసం పలువురు టెక్నికల్ అసిస్టెంట్లను నియమించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 44 మంది టీఏలు ఉన్నారు. అందులో నల్లగొండలో 22 మంది, సూర్యాపేటలో 8 మంది, యాదాద్రి-భువనగిరిలో 14 మంది టెక్నికల్ అస్టిసెంట్లు పనిచేస్తున్నారు. వీరికి వేత నాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 347 నర్సరీలు..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అటవీశాఖ పరిధిలో 347నర్సరీలు ఉన్నాయి. అందులో నల్లగొండలో 141, సూర్యాపేటలో 57, యాదాద్రి-భువనగిరిలో 149 నర్సరీలు ఉన్నాయి. ఆ నర్సరీల్లో అటవీశాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల మొక్కలు పెంచుతున్నారు. వాటిని హరితహారంలో నాటేందుకు ఉపయోగిస్తున్నారు.

వేతనాలలో అక్రమాలు..

హరితహారం కార్యక్రమం విజయవంతం కోసం తాత్కాలికంగా నియామకం చేసిన టీఏల వేతనాల విషయంలో అక్రమాలు చోటుచేసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటేందుకు అటవీశాఖ ఆధ్వ ర్యంలో ఉన్న నర్సరీలలో వివిధ రకాల మొక్కలు పెంచుతారు. అట్టి మొక్కలను పెంచే బాధ్యతను టీఏలు పర్యవేక్షిస్తారు. మొక్కల పెంపకం నాటి నుంచి మొక్కల పంపిణీ వరకు నర్సరీలలో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని టీఏలు పర్యవేక్షిస్తారు. అయితే వీరికి నెలకు రూ. 15 వేలు ఇచ్చే విధంగా ఒప్పందం చేసుకున్నారు.

అందులో 3 శాతం ఉపాధిహామీ నిధులు, మిగిలిన డబ్బు అటవీశాఖ చెల్లించాల్సి ఉంది. అయితే ఉపాధిహామి పథ కం నుంచి రావాల్సిన 3శాతం నిధులు రావడం లేదు. అదే విధంగా అటవీశాఖ చెల్లించాల్సిన టీఏల వేతనాల డబ్బును కూడా కొంతమంది అటవీశాఖ అధికారులు వాడుకున్నట్లు సమాచారం. అటవీశాఖ ఆధ్వర్యంలో నియమకం చేసుకున్న టెక్నికల్ అసిస్టెంట్లకు నాలుగు నెలలుగా అందక వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టీఏలకు రావాల్సిన బకా యిలు పెండింగ్‌లో రూ. 26.40లక్షల వేతనాలు ఉన్నాయి. అంతేకాక ఇచ్చే నెలసరి వేతనంలో టీఏ ల వద్ద నుంచి కొంత మొత్తంలో కొంతమంది అటవీశాఖ అధికారులు తీసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

సినిమా వార్తల కొరకు
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

కానరాని రక్షణ కంచె



రక్షణ కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయి. భూదాన్‌పోచంపల్లిలోని రాంనగర్ కాలనీలోని మెయిన్ రోడ్డు, మహమ్మాయి కాలనీ, పద్మశాలి సభావేదిక వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు జనావాసాల మధ్య ప్రమాదకరంగా మారాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధితాధికారులు స్పందించి రక్షణ కంచెను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

- భూదాన్‌పోచంపల్లి

శిథిలావస్థలో స్తంభాలు



కేతేపల్లి మండలం వివిధ గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరి కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. మండల పరిధిలోని గుడివాడ, కేతేపల్లి, తుంగతుర్తి గ్రామాల్లోని బీసీ, ఎస్సీ కాలనీల్లో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయి. సిమెంట్ స్తంభాలకు ఇనుప చువ్వలు తేలి, ఇనుప స్తంభాలు తుప్పుపట్టి ప్రమాదకరంగా మారాయి. దాదాపు 40 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన స్తంభాలు ప్రస్తుతం తుప్పుపట్టి ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి. ఇదే గ్రామంలోని 20నివాస గృహాల మీదుగా వెళుతున్న 33కేవీ విద్యుత్ లైన్ మరింత ప్రమాదకరంగా మారింది.

- కేతేపల్లి

రోడ్డు దిగితే షాకే..!



రామన్నపేట మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణగోడ లేకపోవడంతోపాటు ఇళ్లపై నుంచి విద్యుత్ తీగలు వెళ్లడం, చేతికందే ఎత్తులో తీగలు ఉండడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా, రోడ్డు పక్కనే రక్షణ గోడ లేకుండా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయాన్ని పలుమార్లు ఆంధ్రజ్యోతి ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించి అక్కడకక్కడ స్తంభాలను మార్చారు.

- రామన్నపేట

అంగట్లో ప్రమాదం..!




దేవరకొండ డివిజన్‌లో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు మృత్యుకుహరాలుగా మారాయి. రోడ్ల పైనే ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు ఉండడంతో తరచూ ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయి. దేవరకొండ ప్రధాన రహదారిపై కూరగాయల మార్కెట్ పక్కనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఎలాంటి రక్షణ వలయం లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. దేవరకొండ పట్టణంలో సైతం రోడ్లపైనే విద్యుత్ స్తంభాలు ఉండడంతో రాత్రివేళలో లారీలు స్తంభాలను ఢీకొని విద్యుత్ సరఫరా నిలిచి పోవడం సర్వ సాధారణమైంది.

- దేవరకొండ

ఆదమరిస్తే టాప్ లేచిపోద్ది..!





హుజూర్‌నగర్ మండలంలోని అనేక గ్రామాల్లో దశాబ్దాల క్రితం ఏర్పాటు విద్యుత్ లైన్లతో ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. పట్టణంలోని గోవిందాపురం, అంబేద్కర్ కాలనీ, ఇందిరా సెంటర్, లక్కవరం రోడ్డు, పీర్లచావిడి సెంటర్, టీచర్స్ కాలనీ, మెయిన్‌రోడ్డు, లింగగిరి రోడ్డు, ఎన్ఎస్‌పీ క్యాంప్, మిర్యాలగూడ రోడ్డులో ఎక్కడ చూసినా ఇళ్లపై నుంచి విద్యుత్ లైన్లు ప్రమాదకరంగా మారాయి. దశాబ్దాలుగా విద్యుత్ లైన్లు మార్చకపోవడంతో సమస్య జటిలంగా మారింది. హుజూర్‌నగర్ మండలంలోని అనేక గ్రామాలలోను వేళాడుతున్న విద్యుత్ తీగలతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు.

- హుజూర్‌నగర్



తెలంగాణ ప్రభుత్వం నిరంతరాయంగా విద్యుత్ సరఫరాకు సరైన చర్యలే తీసుకునప్పటికీ సాంకేతికంగా ఎదురవుతున్న సమస్యల వల్ల అనధికారిక కోతలు మొదలయ్యాయి. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో పలు దఫాలుగా ఆరు గంటలకు పైగా ప్రతిరోజు విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలా నెలలుగా పల్లెల్లో కూడా గృహ వినియోగదారులకు 24గంటల కరెంట్‌ను సరఫరా చేస్తున్న ప్రభుత్వం, గతనెల 19నుంచి నల్లగొండ జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద వ్యవసాయ రంగానికి 24గంటల విద్యుత్ అందిస్తున్న విషయం తెలిసిందే. అటు గృహ, వ్యవసాయానికి నిరంతరా యంగా 24గంటల కరెంట్ వల్ల టెక్నికల్ సమస్యలు అధికమయ్యాయి. అయితే వ్యవసాయ రంగానికి 24గంటల కరెంట్ వల్ల ముందు జాగ్రత లేని ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లపై లోడు పడుతుండడంతో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నా.. తిరిగి మరమ్మతు చేసేందుకు ట్రాన్స్ కోయంత్రాంగం సమయం తీసుకుంటుండటంతో ఇబ్బందులు తప్పడంలేదు. ముఖ్య పట్టణాలు మినహాస్తే మండల కేంద్రాలు, గ్రామాల్లో కరెంట్ సమస్యలు అధికమే అని చెప్పవచ్చు. అయితే జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఈ సమస్యలు లేకునప్పటికీ చాలా ప్రాంతాల్లో సాంకేతిక ఇబ్బందుల వల్ల కరెంట్ సమస్యలు అధికమయ్యాయి.

● నల్లగొండ/యాదాద్రి/కోదాడ

విద్యుత్ వెతలు



24గంటల కరెంట్ అమలుకు నోచుకోకముందు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 16వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ వాడకంలో ఉండేది. అయితే ప్రస్తుతం ప్రతిరోజు 26 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను వినియోగిస్తున్నారు. విద్యుత్ వినియోగం పెర గడంతో సాంకేతికంగా ఇబ్బందులు వస్తున్నాయి. 220/32కేవీ ఉప కేంద్రాలు 4 ఉండగా, 132/33కేవీ ఉపకేంద్రాలు 20ఉన్నాయి. అదేవిదంగా 33/11కేవీ ఉప కేంద్రాలు 286 ఏర్పాటు చేశారు. వీటి ద్వారా 26వేల మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను 3,51,912 వ్యవసాయ కనెక్షన్లు, 8,03,992గృహ అవసరాలకు విద్యుత్ సరఫరా చేయా ల్సిఉంది. అదేవిధంగా పరిశ్రమలు 12,880, వీధి దీపాలు 5100, వాటర్ వర్క్స్ 6036, ఇతర వినియోగదారులు 4970మంది ఉంటారు. అంటే మొత్తం 12లక్షల72వేల476 కనెక్షన్లకు నిరంతరాయంగా విద్యుత్‌ను సరఫరా చేయాల్సిఉంది. 24గంటల కరెంట్‌కు ముందు గతంలో వ్యవసాయానికి ప్రతిరోజు రెండు విడతలుగా ఉదయం 6గంటలు, రాత్రి మూడు గంటలు ఇచ్చేవారు. ప్రస్తుతం అందుకు భిన్నంగా నిరంతరాయంగా సరఫరా చేస్తున్నారు. గతంలో అవాంతరాలు ఎదురైనప్పుడు మూడు విడతలుగా విద్యుత్‌ను సరఫరా చేసేవారు. ఇక ఉమ్మడి జిల్లా అంతా 26,418విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు, 70,500 సింగిల్‌ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లు, 96 వేలకు పైగా త్రీఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. ఇకపోతే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతులకు గురైనప్పుడు వాటిని సకాలంలో మరమ్మతు చేసి ఇచ్చేవారు కరువయ్యారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో సకాలంలో ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు కాగా, రోజుల తరబడి విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు పడే పరిస్థితులున్నాయి. సాంకేతిక సమస్యలను సకాలంలో అధికమించ కపోతే నిరంతరాయంగా ఇస్తున్న విద్యుత్ వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఇదిలా ఉండగా, 100రోజుల్లో లూజులైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, ఇంకా ఇతర మెరు గైన సౌకర్యాలు కల్పించి.. నాణ్యమైన విద్యుత్‌ను సరఫరాకోసం ట్రాన్స్‌కో చేపట్టిన కార్యాచరణ అస్తవ్యస్తంగా ఉండడం వల్ల విద్యుత్ సరఫరాకు ఆటంకాలు తప్పడం లేదు. అదేవిధంగా కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణలోపం వల్ల ఎల్‌టీ లైన్ల ఏర్పాటుతోపాటు వివిధ లైన్ల ఏర్పాటు లోపభూయిష్టంగా ఉంటుంది.

ఎక్కడ చూసినా వేలాడే తీగలు

జిల్లాలో ఎక్కడ చూసినా కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు.. రక్షణ లేని ట్రాన్స్‌ఫార్మర్లు దర్శనమిస్తున్నాయి. జిల్లా కేంద్రం భువనగిరి పట్టణంలో ఎక్కడ చూసినా.. లూజ్ కనెక్షన్లు కనిపిస్తున్నాయి. చిన్నపాటి వర్షానికే గాలి వీచినా సరఫరా నిలిచిపోవాల్సిందే.. చినుకుపడితే చీకటే అని ప్రజలు కూడా అర్థం చేసుకుని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకునే పరిస్థితి. పట్టణంలోని అర్బన్ కాలనీనుంచి పహాడీనగర్ వరకు ఇళ్ల పైనుంచి హెచ్‌టీ విద్యుత్ లైన్ ఉంది. వారం రోజుల క్రితం తారకరామ నగర్‌లో హెచ్‌టీలైన్ తెగి ఎల్‌టీ లైన్‌పై పడడంతో షార్ట్‌సర్క్యూట్ జరిగి మేకలు మృత్యువాత పడ్డాయి. గృహాల మీదుగా ఉన్న హెచ్‌టీ లైన్‌ను మార్చాలని దివంగత మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి హయాంలోనే ప్రతిపాదనలు జరిగినప్పటికీ ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు. బీబీ నగర్ మండలకేంద్రంలో ప్రధాన రహదారి మధ్యనుంచి ఉన్న హెచ్‌టీ లైన్ ప్రమాదకరంగా మారింది. జమీలాపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద విద్యుత్ స్తంభం మూడు చోట్ల విరిగింది. కేవలం తీగల ఆధారంతోనే ఉంది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా తుర్కపల్లి మండలంలో దశాబ్దాల క్రితం నిర్మించిన కొత్త కాలనీలో ఇప్పటి వరకు విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేయకపోవడంతో కర్రలతో విద్యుత్ సరఫరా చేస్తున్నారు. ఆలేరు మండలంలో ఆలేరు - కొలనుపాక రహదారి పక్కనే కనీస రక్షణ చర్యలు లేకుండా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్ల కారణంగా తరుచూ ప్రమాదాలు చోటు చేసు కుంటున్నాయి. గొలనుకొండ వీధుల్లో విద్యుత్ స్తంభాలు నాటిన అధికారులు వాటికి తీగలను అమర్చడం మరిచిపోయారు. రాజాపేట మండలంలో బూరుగుపల్లి, రాజా పేట పట్టణంలో పురాతన ఇనుప స్తంబాలు తుప్పుపట్టి విరిగిపోయే పరిస్థితిలో ఉన్నాయి. మండలంలో ట్రాన్స్‌ఫార్మర్లకు విద్యుత్ సరఫరా ఆన్‌ఆఫ్ స్విచ్‌లు ఏర్పాటు చేయకపోవడంతో ప్రతి అవసరానికి సబ్‌స్టేషన్‌లో సరఫరా నిలిపివేయాల్సివస్తోంది. అడ్డగూ డూరు మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ఇళ్లపై నుంచి విద్యుత్ తీగలు ఉండడంతో షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఆత్మకూర్ మండలం కొరటికల్‌లో ఓ రైతు వ్యవసాయ కనెక్షన్‌కోసం 600 మీటర్ల పొడవున కర్రలకే తీగలు అమర్చుకుని విద్యుత్ అవసరాలు తీర్చుకుంటున్నాడు. స్తంబాలకోసం ఎన్ని సార్లు తిరిగినా.. అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో విద్యుత్ తీగలు నేలకు తగిలే పరిస్థితి ఉన్నప్పటికీ అధికారులు మాత్రం వాటిని సరిచేసే ప్రయత్నాలు చేయడం లేదు. అదేవిధంగా పోచంపల్లి మార్కెండేయ నగర్‌లో ఇళ్లపై నుంచి విద్యుత్ తీగల కారణంగా బట్టలు ఆరవేయడానికి కూడా మహిళలు భయపడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా మారింది. లోపాలను ఎప్పటికప్పుడు సరిచేయాల్సిన అధికారుల్లో నిర్లక్ష్య దోరణి

254 సబ్‌స్టేషన్ల ద్వారా విద్యుత్ సరఫరా

ఉమ్మడి జిల్లాలో సుమారు 332 సబ్‌స్టేషన్ల ద్వారా వ్యవసాయ, పరిశ్రమ, గృహ అవసరాలకు విద్యుత్ సరఫరా చేస్తున్నారు. కాగా, విద్యుత్ సక్రమ పంపిణీ గాను గ్రామాలకు అనుబంధంగా 789వ్యవసాయ ఫీడర్, మండల, పట్టణపరిధిలో 173పీడర్లను ఏర్పాటు చేసి11/440కెవి ద్వారా విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారు. కానీ, రైతులకు, వినియోగదారులకు అవసరాల మేరకు విద్యుత్ అందడం లేదని పెదవి విరుస్తు న్నారు. ప్రభుత్వం 24గంటల విద్యుత్ సరఫరా అని చెబుతున్నా.. ఎప్పుడు వస్తుందో... ఎప్పుడు పోతుందో... తెలియని పరి స్థితి. అధికారులకు విద్యుత్ బిల్లులు వసూలు చేయ డంలో ఉన్న శ్రద్ధ, కరెంట్ సరఫరాలో లేదని విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా, సాధారణంగా 100కెవికి 150కనెక్షన్లు ఉండాలి. కానీ, ప్రస్తుతం 150 నుంచి 200 కనెక్షన్లు ఉంటున్నాయి. దీంతో ట్రాన్స్‌ఫార్మర్‌పై అదనపు భారం పడి లోవోల్టేజీ సమస్య ఎదురవుతు న్నట్లు తెలుస్తుంది.

రైతులకు తప్పని తిప్పలు



కారణంగా ప్రజలకు కరెంటు కష్టాలు తప్పడం లేదు. నైరుతి బుతుపవనాల రాక, తొలకరి జల్లులు పడుతుండడంతో రైతులు ఖరీఫ్‌కు సిద్ధమయ్యారు. దీంతో ఉమ్మడి జిల్లాలో విద్యుత్ కనెక్షన్లు పెరగడంతోపాటు వినియోగం కూడా పెరిగింది. కాగా, ప్రభుత్వం 24గంటల కరెంట్ అనే చెప్పినప్పటికీ,గ్రామాలలో రోజుకు రెండు, మూడు గంటల అప్రకటిత కోత నడుస్తుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వేసవిలో కరెంట్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకునప్పటికీ రెండు నెలలుగా అధికారులు అప్రకటిత కోతలు విధిస్తున్నట్లు రైతులు, వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అప్రకటిత కోతతో ఎప్పుడు వస్తాందో.. ఎప్పుడో పోతుందో... తెలియక వ్యాపారాలు ఇబ్బందులు పడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో వ్యవసాయ, గృహ, చిన్న, పెద్ద పరిశ్రమల కనెక్షన్లు 13,72,824 ఉన్నట్లు సమాచారం. నిత్యం ఉమ్మడి జిల్లావాసులు 26.09మిలియన్ల యూనిట్స్ విద్యుత్ వినియోగం చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. అంతే పరి మాణంలో 1207 మెగావాట్ల విద్యుత్ సరఫరా అవుతుందని, విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని, స్థానిక సమస్యలే కోతలకు కారణమని జిల్లా ఎస్ఈ భీక్షపతి చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వినియోగానికి సరపడా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని, లూజ్‌లైన్లు లేకుండా చూడాలని, మరమ్మతుల పేరుతో కోతలు విధించకుండా కరెంట్ సరఫరా చేయాలని రైతులు, విద్యుత్ వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలో వ్యవసాయ, గృహ, చిన్న, పెద్ద పరిశ్రమల కనెక్షన్లు 13,72,824, వ్యవసాయ కనెక్షన్లు 3,11,451, పరిశ్రమలు, గృహ కనెక్షన్లు 10,01, 368, అన్ అథరైజ్‌డ్ 35,500, రిజిష్టన్‌లో ఉన్న కనెక్షన్లు 24,505, మొత్తం 12,72,824 కనెక్షన్లు ఉన్నాయి.

రెండు నెలుగా ఇబ్బందులు

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వివిధ మండలాల్లో రెండు నెలలుగా విద్యుత్ కోతలతో రైతులు, వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. నడిగూడెం మండలంలో మూడు నెలలుగా చిలుకూరు, మేళ్లచెర్వు, హుజుర్‌నగర్, మునగాల మండలాల్లో రెండు నెలలుగా అప్రకటిత విద్యుత్ కోతలు విధిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం చెప్పినట్లుగా 24గంటలు కోతలు లేని విద్యుత్ సరఫరా చేసి ఇబ్బంది లేకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

కరెం'టెన్షన్'





ఉమ్మడి జిల్లాలోని ప్రధాన పట్టణాల్లో విద్యుత్ లైన్లు, స్తంభాలు ఇలా ప్రమాదకరంగా మారాయి.









ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల కోసం వారం రోజులుగా ఎదురుచూపులు


జంక్షన్‌లో టెన్షన్..!



ఇండ్లమీద నుంచి 11కేవీ, 33 కేవీ విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయి. నేరేడుచర్లలోని జాన్‌పహాడ్ రోడ్డులో రహదారి వెంట ఉన్న జంక్షన్‌లో మిర్యాలగూడ నుంచి వచ్చే లైన్, దిర్శించర్ల నుంచి వచ్చే లైన్లను ఇక్కడ కలుపుతారు. లైన్ ఆగిపోయినప్పుడు వెంటనే మరో లైన్‌లోకి విద్యుత్ ఇస్తారు. ఈ జంక్షన్ ప్రమాదకరంగా ఉంది.

- నేరేడుచర్ల

అటు ఇటు ఇళ్లు... మధ్యలో...



ప్రభుత్వం సూర్యాపేట జిల్లాకేంద్రంలో ఇటీవల పేదలకోసం నిర్మించిన రెండు పడక గదుల ఇళ్ల సముదాయంలో ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. ఇళ్లకు ఆనుకుని దగ్గరగా వెళ్తున్నాయి. ఇంకా ఇళ్లలోకి ప్రజలు గృహ ప్రవేశాలు చేయలేదు. దీంతో విద్యుత్ అధికారులు ముందుగానే స్పందించి ప్రమాదకరంగా ఉన్న తీగలను మారిస్తే ప్రమాదాలను నివారించినట్లవుతుంది.

యమపాశాలా.. విద్యుత్ తీగలా..?



చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ తీగలు యమపాశాలుగా మారి ప్రజల ప్రాణాలను హరిస్తున్నాయి. చౌటుప్పల్ పట్టణంలో 40సంవత్సరాల క్రితం వేసిన విద్యుత్ తీగలు నేటికి అలాగే ఉండడంతో పట్టణ విస్తరణకు అడ్డంకిగా మారుతున్నాయి. పట్టణ శివారులోని కంచర కుంట్ల కాలనీ, కంత మహేశ్వర కాలనీ, మల్లికార్జున నగర్ కాలనీలో విద్యుత్ తీగలు కాలనీ మీదుగా వెళ్తున్నాయి.

- చౌటుప్పల్ రూరల్

కోడ్ భాషలో TROUBLEను ఎలా రాస్తారు?

మెంటల్ ఎబిలిటి

1. ఒక కోడ్ భాషలో LAWYER ను ZHWNEC గా రాశారు. అదే కోడ్‌లో WONDER ను ఎలా రాస్తారు?
ఎ) EHWYST బి) WEYHTS
సి) TUSEWJ డి) ఏదీకాదు
2. ఒక కోడ్ భాషలో NUMBER ను ELXMHU గా రాశారు. అదే కోడ్ భాషలో UNINOR ను ఎలా రాస్తారు?
ఎ) LHLEQK బి) LQLKHE
సి) LELQHK డి) ఏదీకాదు
3. ఒక కోడ్‌లో MASTERను IVGHZNగా రాశారు. అదే కోడ్‌లో TALENTను ఎలా రాస్తారు?
ఎ) GZOGMV బి) GMVOZG
సి) GVOZMG డి) ఏదీకాదు
4. ఒక కోడ్‌లో EXCELను GBIMVగా రాశారు. అదే కోడ్‌లో SMILEను ఎలా రాస్తారు?
ఎ) IPPQT బి) IPTQP
సి) UQOTO డి) ఏదీకాదు
5. ఒక కోడ్‌లో STARను 170 గా రాశారు. అదే కోడ్‌లో UNITను ఎలా రాస్తారు?
ఎ) 92 బి) 108 సి) 126 డి) ఏదీకాదు
6. ఒక కోడ్ భాషలో PRIVATE ను BVHVOPF గా రాశారు. అదే కోడ్ భాషలో TROUBLE ను ఎలా రాస్తారు?
ఎ) CHUSPNL బి) HNCPLHU
సి) CNHUSPL డి) ఏదీకాదు

7 - 10
ఒక కోడ్ ప్రకారం HANDSOME ను 89431052 గాను, NICE ను 4672 గాను రాశారు. పై కోడ్ ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి
7. NOSE కు సరైన కోడ్?
ఎ) 4012 బి) 2041 సి) 1024 డి) ఏదీకాదు
8. AIM కు సరైన కోడ్?
ఎ) 569 బి) 695 సి) 965 డి) ఏదీకాదు
9. MIND కు సరైన కోడ్?
ఎ) 5643 బి) 3456 సి) 5436 డి) ఏదీకాదు
10. HOME కు సరైన కోడ్?
ఎ) 8520 బి) 8052 సి) 5082 డి) ఏదీకాదు


11. 6, 7, 16, 51, ---------
ఎ) 208 బి) 504 సి) 416 డి) ఏదీకాదు
12. 8, 4.5, 5.5, 12.5, 52, ----------
ఎ) 416.5 బి) 418.5 సి) 420.5 డి) ఏదీకాదు
13. 8, 3, 2, 3, 10, --------
ఎ) 49 బి) 64 సి) 86 డి) ఏదీకాదు
14. 5, 4, 6, 15, 56, -------
ఎ) 285 బి) 275 సి) 280 డి) ఏదీకాదు
15. 9, 15, 43, 83, 247, -----------
ఎ) 192 బి) 921 సి) 291 డి) ఏదీకాదు
16. a - bc - ab - cdabc - da - cd - ----
ఎ) abbcdd బి) adbcbd
సి) abcdbd డి) ఏదీకాదు
17. ab - b - cacc - b - a - cb
ఎ) cbaab బి) aabbc
సి) adcab డి) ఏదీకాదు
18. d - dba - a - db - - a - ac
ఎ) bcdbcc బి) bbcccd
సి) bccdbc డి) ఏదీకాదు
19. ప్రకటనలు: అన్ని జిల్లాలు రాష్ట్రాలు
అన్ని రాష్ట్రాలు దేశాలు
సారాంశాలు: 1. కొన్ని దేశాలు జిల్లాలు
2. ఏ జిల్లా రాష్ట్రం కాదు
3. కొన్ని దేశాలు రాష్ట్రాలు కాదు
4. కొన్ని రాష్ట్రాలు జిల్లాలు
ఎ) 1, 4 సరైనవి బి) 1, 2, 4 సరైనవి
సి) 1, 3 సరైనవి డి) ఏవీ సరైనవి కావు
20. ప్రకటనలు: ఏ సెకను నిమిషం కాదు
కొన్ని నిమిషాలు గంటలు
సారాంశాలు: 1. కొన్ని గంటలు సెకన్లు కాదు
2. కొన్ని సెకన్లు నిమిషాలు కాదు
3. కొన్ని గంటలు నిమిషాలు
4. అన్ని సెకన్లు గంటలు
ఎ) 1, 3, 4 సరైనవి బి) 2, 4 సరైనవి
సి) 1, 2, 3 సరైనవి డి) ఏదీకాదు




Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

21. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 20 బి) 22 సి) 18 డి) 14
22. కింది రేఖాచిత్రంలో ఎన్ని దీర్ఘచతురస్రాలు ఉన్నాయి?




ఎ) 8 బి) 9 సి) 10 డి) 11

23 - 25
భిన్నమైనదాన్ని తెలపండి
23. ఎ) షిల్లాంగ్ బి) ఇంఫాల్ సి) అగర్తల డి) భోపాల్
24. ఎ) 4541 బి) 3973 సి) 8167 డి) 6345
25. ఎ) RN బి)SJ సి) FV డి) PH


26 - 30
A + B అంటే A కుమారుడు B
A ÷ B అంటే A భార్య B
A - B అంటే A కుమార్తె B
A X B అంటే A భర్త B
A @ B అంటే A తల్లి B
A $B అంటే A సోదరుడు B
పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి
26. A@B$C÷D సమీకరణం ప్రకారం కిందివానిలో ఏది సత్యం?
ఎ) A మేనమామ C బి) C మేనల్లుడు A
సి) D మేనకోడలు A డి) ఏదీకాదు
27. A÷B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A మామగారు C బి) D భర్త C
సి)D కుమార్తె B డి) A తండ్రి D
28. A+÷C$D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A కోడలు C బి) C భార్య B
సి) B భర్త C డి) C మామగారుA
29. A$B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కుమారుడు A బి) D కుమార్తె B
సి) A తండ్రి D డి) D భర్త C
30. A-BXC@D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కోడలు B బి) C అత్తగారు A
సి) C తండ్రి D డి) D తండ్రి C

31. SKOHRILC పదంలోని అక్షరాల స్థానాలను మారిస్తే ఒక పానీయం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి, చివరి అక్షరాలను సమాధానంగా తెలపండి
ఎ) R, I బి) H, S సి) C, R డి) ఏదీకాదు
32. కింది పదాలను నిఘంటువు ప్రకారం రాసిన తరవాత నాలుగో స్థానంలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Honey 2. Heart 3. Home
4. Health 5. Help
ఎ) Help బి) Home
సి) Heart డి) Honey
33. ENVIRONMENT పదంలో వర్ణమాల ప్రకారం ఎన్ని జతలు ఉన్నాయి?
ఎ) నాలుగు బి) మూడు సి) ఆరు డి) ఐదు
34. వర్ణమాలలోని బేసి సంఖ్య అక్షరాలను చిన్న అక్షరాలుగాను, సరి సంఖ్య అక్షరాలను పెద్ద అక్షరాలుగాను రాస్తే జనవరి నెల అక్షరాలు ఎలా ఉంటాయి?
ఎ) JaNuaRy బి)JANuary
సి) JAnuARy డి) ఏదీకాదు
35. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను అపసవ్యదిశలో రాసి రెండో సగం అక్షరాలను సవ్యదిశలో రాశారు. దీని ప్రకారం కుడి నుంచి పదో అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరాన్ని తెలపండి?
ఎ)A బి) B సి) O డి) N
36. అచ్చులు తొలగించిన వర్ణమాల ప్రకారం కచ్చితంగా మధ్యలో గల అక్షరం?
ఎ) L బి) M సి) N డి) P

(37-40)



పై డయాగ్రమ్‌లకు కింది పదాల ప్రకారం సరైన దానిని సూచించండి
37. పురుషులు, తండ్రులు, ఉపాధ్యాయులు
38. వైద్యులు, మహిళలు, ఇంజనీర్లు
39. మానవుడు, న్యాయవాది, కుర్చీ
40. గంట, నిమిషం, సెకను
41. కింది డయాగ్రమ్‌ల ఆధారంగా 2 అంకె గల ముఖానికి ఎదురుగా ఉండే ముఖంలోని అంకె?



ఎ) 5 బి) 6 సి) 3 డి) 1
42. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదేవారం వచ్చే తదుపరి నెల?
ఎ) నవంబరు బి) అక్టోబరు
సి) జనవరి డి) డిసెంబరు

సమాధానాలు

			19) ఎ	27) సి	35) బి
			20) సి	28) ఎ	36) సి
1) ఎ	7) ఎ	13) ఎ	21) బి	29) సి	37) బి
2) సి	8) సి	14) బి	22) బి	30) ఎ	38) డి
3) బి	9) ఎ	15) సి	23) డి	31) బి	39) సి
4) సి	10) బి	16) బి	24) సి	32) బి	40) ఎ
5) ఎ	11) ఎ	17) ఎ	25) బి	33) సి	41) బి
6) సి	12) బి	18) సి	26) ఎ	34) ఎ	42) డి

ఉద్యోగాలు

ఐజిఐఎంఎస్

పట్నాలోని ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఐజిఐఎంఎస్)- **సీనియర్ రెసిడెంట్/ ట్యూటర్** పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు : 57
విభాగాలవారీ ఖాళీలు: అనెస్థీషియా 2, చెస్ట్ & టిబి 1, డెంటిస్ట్రీ 2, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, జనరల్ మెడిసిన్ - ఎమర్జెన్సీ 5, జనరల్ సర్జరీ 1, జనరల్ సర్జరీ - ఎమర్జెన్సీ 1, మైక్రో బయాలజీ 1, ఆప్తల్మాలజీ 1, ఆర్థోపెడిక్స్ 1, ఫార్మకాలజీ 1, పీడియాట్రిక్స్ 3, ఫిజికల్ మెడిసిన్ 1, సైకియాట్రీ 1, రేడియాలజీ 6, కార్డియాలజీ 8, కార్డియో థోరాసిస్ వాస్క్యులర్ సర్జరీ 2, నెఫ్రాలజీ 11, న్యూరో మెడిసిన్ 1, న్యూరో సర్జరీ 3, మెడికల్ అంకాలజీ 1, పీడియాట్రిక్ సర్జరీ 2, యూరాలజీ 1
వయసు: ఆగస్టు 31 నాటికి 35 ఏళ్లు మించరాదు
అర్హత: ఎంసిఐ గుర్తింపు పొందిన సంస్థ నుంచి సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి. సెంట్రల్/ స్టేట్ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
వేదిక: Office Chamber of the Director, IGIMS, Patna - 14
వెబ్‌సైట్: www.igims.org

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ముంబైలోని షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా- **'గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన జిఎంఇ కోర్స్‌కు దరఖాస్తులు కోరుతోంది. ఇందులో భాగంగా ఎనిమిది నెలల జిఎంఇ షోర్ ట్రైనింగ్, పది నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది. కోర్సు పూర్తిచేసుకొన్న అభ్యర్థులకు **'ఎంఇఒ క్లాస్ 4 పార్ట్ బి'** సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు.
సీట్లు: 40(జనరల్ వర్గానికి 20, ఒబిసిలకు 11, ఎస్సీలకు 6, ఎస్టీలకు 3 సీట్లు కేటాయించారు)
క్యాంపస్: SCI' Maritime Training Institute, Powai, Mumbai
కోర్సు ఫీజు: రూ.4,50,000
స్టయిపెండ్: నెలకు రూ.15,000 ఇస్తారు
అర్హత: 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ (మెకానికల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులు/ ఆఖరు ఏడాది పరీక్షలు రాసి ఆగస్టు 31 నాటికి ఫలితాలు వెలవడే అవకాశం ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. పదోతరగతి & పన్నెండో తరగతి లెవెల్ ఇంగ్లీషు సబ్జెక్టుల్లో 50 శాతం మార్కులు వచ్చి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆల్ ఇండియా ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
ఆన్‌లైన్ టెస్ట్ వివరాలు: పరీక్ష సమయం రెండు గంటలు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ప్రొఫెషనల్ నాలెడ్జ్, ఇంగ్లీష్ లాంగ్వేజ్, రీజనింగ్ ఎబిలిటీకి సంబంధించిన మల్టిపుల్ చాయిస్ క్వశ్చన్స్ అడుగుతారు. అభ్యర్థులు ప్రతి విభాగంలో అర్హత సాధించాలి. అర్హులైనవారిని ఇంటర్వ్యూకి షార్ట్‌లిస్ట్ చేస్తారు.
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000
అభ్యర్థులు ఆన్‌లైన్‌లో పూర్తిచేసిన దరఖాస్తు ఫారాన్ని ఆర్డినరీ పోస్ట్/ కొరియర్/ స్పీడ్ పోస్ట్/ రిజిస్టర్డ్ పోస్ట్ / బై హ్యాండ్ ద్వారా కింది చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
చిరునామా: Vice President I/C, Flee Personnel Dept, Third Floor, The shipping Corporation of India, Shipping House 245, Madame Cama Road, Nariman Point, Mumbai- 400021
వెబ్‌సైట్: www.shipindia.com/careers

గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?

జంతు రాజ్యం, మొక్కలు - ఆర్థిక ప్రయోజనాలు



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

1. క్రికెట్ బ్యాట్ తయారీలో ఉపయోగించే చెట్టు?
ఎ) విల్లో బి) హోల్లీ సి) హోక్‌బెర్రి డి) వెదురు
2. కింది ఏ రంగులను పత్రాల నుంచి సేకరిస్తారు?
ఎ) ఇండిగో బి) హెన్నా సి) క్లోరోఫిల్ డి) పైవన్నీ
3. ఆహారపదార్థాల్లో రంగుగా ఉపయోగించే అన్నెట్టోను ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) వేరు బి) కాండం సి) విత్తనం డి) పత్రం
4. ఏ చెట్టు నుంచి రబ్బరు తయారు చేస్తారు?
ఎ) ఫైకస్ ఎలాస్టికా బి) కాస్టిల్లా ఎలాస్టికా
సి) హివియా బ్రెసిలెన్సిస్ డి) పైవన్నీ
5. కింది ఏ చెట్టు నుంచి గమ్(జిగురు)ను సేకరిస్తారు?
ఎ) ఫైకస్ బి) అకేసియా సి) పైనస్ డి) పైవన్నీ
6. టర్పెంటైన్‌ను కింది ఏ చెట్టు నుంచి సేకరిస్తారు?
ఎ) విల్లో బి) పైనస్ సి) అకేసియ డి) హివియా
7. 'లవంగం' మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) వేరు
బి) ఫలం
డి) పుష్ప విన్యాసం



8. మిరియాలు మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) ఫలం సి) వేరు డి) కాండం
9. చాక్లెట్ల తయారీలో ఉపయోగించే కోకోవాను మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) ఫలం బి) మొగ్గ సి) విత్తనాలు డి) కాండం
10. కింది ఏ సుగంధ ద్రవ్యాన్ని విత్తనాల నుంచి సేకరిస్తారు?
ఎ) యాలకులు బి) లవంగం
సి) దాల్చిన చెక్క డి) పైవన్నీ
11. గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?
ఎ) యూకలిప్టస్ బి) డిజిలాలిస్
సి) బెల్లడోనా డి) క్వినైన్
12. సింకోనా అనే ఔషధ మొక్కలోని ఏ భాగం నుంచి మలేరియా చికిత్సలో ఉపయోగించే క్వినైన్ అనే ఔషధాన్ని సేకరిస్తారు?
ఎ) వేరు బి) బెరడు సి) పత్రం డి) విత్తనాలు
13. 'ముల్లంగి' మొక్కలోని ఏ భాగం?
ఎ) దుంప కాండం బి) నిల్వ చేసే వేరు
సి) ఫలం డి) పుష్ప విన్యాసం
14. కింది వాటిలో ఏక దళ బీజ మొక్క?
ఎ) చిక్కుడు బి) గోధుమ సి) బఠాని డి) ఏదీకాదు
15. అల్లం : భూగర్భ కాండం :: బీట్‌రూట్ : ....
ఎ) వేరు బి) ఫలం సి) లశునం డి) కొమ్ము
16. కింది వాటిలో చిరుధాన్యం?
ఎ) వరి బి) గోధుమ సి) రాగి డి) పైవన్నీ
17. విత్తన సుప్తావస్థను కలుగజేసే ఫైటోహార్మోన్?
ఎ) ఆక్సిన్ బి) సైటోకైనిన్
సి) జిబ్బరెల్లిన్ డి) ఆబ్‌సైసికామ్లం
18. కింది వాటిలో సంయుక్త ఫలం ఏది?
ఎ) పైనాపిల్ బి) సీతాఫలం
సి) కొబ్బరి డి) మామిడి
19. గోల్డెన్ రైస్ అనేది ఒక ....
ఎ) కీటక నిరోధకత కలిగిన మొక్క
బి) నీటి ఎద్దడిని తట్టుకోగలిగే మొక్క
సి) బీటా కెరోటిన్‌ను కలిగిన జన్యుపరివర్తన మొక్క
డి) పైవన్నీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. ఊడ వేర్లను కలిగి ఉన్న చెట్టు?
ఎ) మొక్కజొన్న బి) చెరకు సి) మర్రి డి) పైవన్నీ
21. ఆడమ్స్ ఫిగ్, ఆపిల్ ఆఫ్ పారడైజ్ అనే ప్రతి నామాలు కలిగిన ఫలం?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) సీతాఫలం
22. బంగినపల్లి, సువర్ణరేఖ అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) పైనాపిల్
23. చక్కెరకేళి, అమృతపాణి అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) సీతాఫలం బి) జామ సి) మామిడి డి) అరటి
24. స్వర్ణ, మొతి అనేవి ఏ ధాన్యంలోని రకాలు?
ఎ) వరి బి) గోధుమ సి) జొన్న డి) సజ్జ
25. మర్రి చెట్టు జీవితకాలం?
ఎ) 50 సంవత్సరాలు బి) 80 సంవత్సరాలు
సి) 200 - 300 సంవత్సరాలు
డి) 100 - 150 సంవత్సరాలు
26. ఏనుగు సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 35.9°C
బి) 25°C
సి) 42.9°C డి) 51°C



27. కుక్క సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 125°F బి) 84 - 92°F
సి) 100 - 102.5°F డి) 110 - 114°F
28. గుర్రం సాధారణ శరీర ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 99.5° - 101,5°F బి) 82° - 85°F
సి) 74.3° - 76.5°F డి) 105° - 107°F
29. నీలి తిమింగలం గుండె బరువు?
ఎ) 50 కి.గ్రా. బి) 150 కి.గ్రా.
సి) 750 కి.గ్రా. డి) 78 కి.గ్రా.
30. ఏనుగు గుండె సుమారుగా ఎన్ని కిలో గ్రాముల బరువు ఉంటుంది?
ఎ) 12 - 21 కి.గ్రా. బి) 5 - 6 కి.గ్రా.
సి) 35 - 39 కి.గ్రా. డి) 50 - 56 కి.గ్రా.
31. ఏనుగు గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 26 డి) 06
32. నీలి తిమింగలం గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 16 డి) 07
33. జంతువుల్లో ఎత్తయినది ఏది?
ఎ) ఏనుగు బి) జిరాఫీ సి) గుర్రం డి) గేదె
34. జలగ ఏ వర్గానికి చెందిన జీవి?
ఎ) మొలస్కా బి) నిడేరియ సి) అనెలిడా డి) కార్డేటా
35. 'గుడ్లగూబ' ఒక ....
ఎ) పక్షి
బి) క్షీరదం
సి) సరీసృపం
డి) అకశేరుకం



36. కింది వాటిలో స్వీయ మలభక్షక జంతువు?
ఎ) పంది బి) కుక్క సి) కుందేలు డి) ఏదీకాదు
37. సీతాకోకచిలుక జంతురాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) ఆర్థ్రోపొడా బి) మొలస్కా సి) అనెలిడా డి) కార్డేటా
38. ఏ జంతువు కంటిలో టపేటమ్ లుసిడమ్ ఉంటుంది?
ఎ) పిల్లి బి) కుక్క సి) గుర్రం డి) పైవన్నీ
39. ఊసరవెల్లి ఏ తరగతికి చెందిన జంతువు?
ఎ) క్షీరదం బి) సరీసృపం
సి) ఉభయచరం డి) అకశేరుకం
40. కింది ఏ జంతువు కళ్లు పరస్పరం స్వతంత్రంగా (రెండోదానితో సంబంధం లేకుండా) పనిచేస్తాయి?
ఎ) ఊసరవెల్లి బి) కుందేలు సి) గుడ్లగూబ డి) పిల్లి
41. కింది ఏ జంతువులో మూడు కనురెప్పలు ఉంటాయి?
ఎ) ఏనుగు బి) ఒంటె సి) గుర్రం డి) జిరాఫీ
42. పిల్లికి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 230 - 250 బి) 310 - 330
సి) 196 - 205 డి) 260 - 270
43. కుక్కకి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 220 - 225 బి) 290 - 296
సి) 319 - 321 డి) 200 - 206
44. ఎక్కువ జీవిత కాలాన్ని కలిగి ఉన్న జంతువు?
ఎ) టర్టిల్ బి) ఏనుగు సి) తిమింగలం డి) పులి
45. పులి జీవితకాలం ఎన్ని సంవత్సరాలు?
ఎ) 30 బి) 10 సి) 45 డి) 12
46. కింది ఏ జంతువు జీవితకాలంలో దంతాలు ఒకసారి మాత్రమే ఏర్పడతాయి?
ఎ) కుక్క బి) మానవుడు సి) ఎలుక డి) పైవన్నీ
47. కింది ఏ జంతువులో రధనికలు, అగ్ర చర్వణకాలు ఉండవు?
ఎ) కుందేలు బి) గేదె సి) ఎలుక డి) పైవన్నీ
48. ఒకే రకమైన దంతాలను కలిగి ఉన్న జంతువు?
ఎ) కుక్క బి) కుందేలు సి) మానవుడు డి) డాల్ఫిన్
49. దంతాలు లేని సరీసృపం?
ఎ) తాబేలు బి) బల్లి సి) టర్టిల్ డి) తాబేలు, టర్టిల్
50. కింది వాటిలో కీటకం?
ఎ) సిల్వర్ ఫిష్ బి) డాగ్ ఫిష్
సి) డేవిల్ ఫిష్ డి) ఏదీకాదు
51. కింది వాటిలో క్షీరదం?
ఎ) గబ్బిలం బి) డాల్ఫిన్ సి) డుడాంగ్ డి) పైవన్నీ
52. జతపరచండి.

1. ఉల్లి	ఎ. కొమ్ము
2. బంగాళదుంప	బి. లశునం
3. అల్లం	సి. దుంపకాండం
	డి. కందం

ఎ) 1-ఎ, 2-బి, 3-డి బి) 1-బి, 2-సి, 3-ఎ
సి) 1-బి, 2-సి, 3-డి డి) 1-ఎ, 2-సి, 3-డి
53. కింది వాటిలో సరైన జత కానిది?

మొక్క	- క్రోమోజోముల సంఖ్య
1. ఉల్లి	- 16
2. వరి	- 24
3. యాపిల్	- 34

ఎ) 1, 3 బి) 2, 3 సి) 3 డి) ఏదీకాదు
54. కుంకుమ పువ్వును మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) పుష్పం బి) వేరు సి) బెరడు డి) ఫలం
55. కింది ఏ జంతువు నీరు తాగకుండా ఎక్కువ రోజులు ఉంటుంది?
ఎ) గుర్రం బి) ఏనుగు సి) ఒంటె డి) గేదె

సమాధానాలు

		17) డి	27) సి	37) ఎ	47) సి
1) ఎ	9) సి	18) ఎ	28) ఎ	38) డి	48) డి
2) డి	10) ఎ	19) సి	29) సి	39) బి	49) డి
3) సి	11) బి	20) సి	30) ఎ	40) ఎ	50) ఎ
4) డి	12) బి	21) బి	31) బి	41) బి	51) డి
5) బి	13) బి	22) ఎ	32) డి	42) ఎ	52) బి
6) బి	14) బి	23) డి	33) బి	43) సి	53) డి
7) ఎ	15) ఎ	24) సి	34) సి	44) ఎ	54) ఎ
8) బి	16) సి	25) సి	35) ఎ	45) ఎ	55) సి
		26) ఎ	36) సి	46) సి	

అడ్మిషన్స్

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ వర్కింగ్ ఎగ్జిక్యూటివ్స్ కోసం నిర్వహించే ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి ప్రకటనను విడుదల చేసింది.
ఆఫర్ చేస్తున్న కోర్సులు: ఎంబిఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్- ఈవెనింగ్ సెషన్)
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
ఎంబిఏ (ఈవెనింగ్-పార్ట్‌టైమ్)
ప్రవేశం: టిఎస్‌ఐసెట్-2017 ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 11, 2017
రాత పరీక్ష తేదీ: ఆగస్టు 13, 2017
వెబ్‌సైట్: http://www.ouadmissions.com/

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్, డిప్లొమా ఇన్ ఆప్టోమెట్రీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్మీడియెట్ (బయాలజీ/మేథ్స్, ఫిజికల్ సైన్స్)
వయసు: 17-25 సంవత్సరాలు
దరఖాస్తు: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్ పేరిట రూ.100 డిడిని తీసి నిర్దేశిత చిరునామాకు పంపి దరఖాస్తును పొందొచ్చు. కవర్ మీద అభ్యర్థి వివరాలు రాయాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్,
పిన్: 500028.

బార్క్‌లో డిప్లొమా

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
సీట్ల సంఖ్య: 30
అర్హత: 60 శాతం మార్కులతో మాస్టర్ డిగ్రీ (ఫిజిక్స్)
వయసు: 26 సంవత్సరాలు
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 21, 2017
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 3, 2017
వెబ్‌సైట్: http://www.barc.gov.in/

జెఎన్‌టియు


జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియు)-హైదరాబాద్, ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.
సీట్ల సంఖ్య: 20
అర్హత: 55 శాతం మార్కులతో ఏదైనా నాలుగేళ్ల డిగ్రీ
దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1,000
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
వెబ్‌సైట్: http://jntuh.ac.in/admissions
చిరునామా: డైరెక్టరేట్ ఆఫ్ ఎగ్జామినేషన్, జెఎన్‌టియూ, కూకట్‌పల్లి, హైదరాబాద్-85.

స్కాలర్‌షిప్

రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్

న్యూఢిల్లీలోని రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్ - సంస్కృత విద్యాభివృద్ధిలో భాగంగా ఉద్దేశించిన **'మెరిట్ స్కాలర్‌షిప్స్'**నకు ప్రకటన విడుల చేసింది. ఇందుకు ఎంహెచ్‌ఆర్‌డి సహకారాన్ని అందిస్తోంది.
శాన్‌స్క్రిట్/ పాళి/ ప్రాకృత్‌లను మెయిన్/ ఆప్షనల్ సబ్జె క్టులుగా శాన్‌స్క్రిట్ పాఠశాల/ శాన్‌స్క్రిట్ మహా విద్యా లయ/ శాన్‌స్క్రిట్ విశ్వవిద్యాలయాల్లో చదువుతు న్నవా రు అర్హులు. పూర్వ మాధ్యమ(ప్రథమ సంవత్సరం)/ తొమ్మిదో తరగతి పూర్వ మాధ్యమ (రెండో సంవత్సరం)/ పదోతరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(మొదటి సంవ త్సరం), పదకొండో తరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(రెండో సంవత్సరం), పన్నెండో తరగతి శస్త్రీ, బిఏ/ ఆచార్య ఎమ్మే/ విద్యావారధి/ పిహెచ్‌డి చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
విద్యా సంస్థల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 30
అభ్యర్థుల స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 10
వెబ్‌సైట్: www.sanskrit.nic.in, www.scholarship.rsks.in

దారి కనుక్కోండి



సూక్తి

కోపం తెచ్చుకునే హక్కు ఎవరికైనా ఉండొచ్చు.. కానీ ఆ కోపంలో క్రూరంగా ప్రవర్తించే హక్కు మాత్రం ఎవరికీ లేదు.

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Sounding by sound is a sound method of sounding sounds.
3. Real rock wall, real rock wall, real rock wall

ప్రేమతో ముద్దిచ్చే తోడేళ్లు

'పోలార్ పార్క్'లోకి అడుగుపెట్టగానే.. ముఖ్య అతిథిపై పూల వర్షం కురిపించినట్లు...వెన్నెల్లాంటి మంచు జల్లులా కురుస్తుంది. చాలా రోజుల తర్వాత కలిసినా ఆత్మీయుల్లా క్రూర మృగాలు ఆలింగనం చేసుకుంటాయి. ఎంతో ప్రేమతో ముద్దిస్తాయి. స్నేహితుల్లా కలిసిపోతాయి. వాటిని వదిలిపోతుంటే. దీనంగా చూస్తుంటాయి.. ఈ పార్కుకు మీకు వెళ్లాలనుందా? అయితే చలో నార్వే!





పోలార్ పార్కు దీన్నే 'పోలార్ జూ'గా కూడా పిలుస్తారు. ఇది 'ట్రోమ్స్' అనే చిన్న దేశంలో ఉంది. నార్వేలోని ప్రసిద్ధ పార్కుగా పేరు పొందింది. ఈ పార్కును 1994, జూన్ 18న ప్రారంభించారు. ఎలుగుబంట్లు, నక్కలు, తోడేళ్లు, పెద్ద అడవి పిల్లి(శివంగి), ధ్రువపు జింకలు, మూస్(లేడి వంటి జంతువు), ఎరుపు జింక, బ్రౌన్ ఎలుగుబంటి జంతువులు ఈ పార్కులో స్వేచ్ఛగా తిరుగాడుతుంటాయి. 112 ఎకరాల్లో ఉన్న ఈ పార్కుల్లో 'తోడేళ్ల క్యాంప్' ప్రత్యేక ఆకర్షణ. ఈ పార్కుకు 12 కిలోమీటర్ల దూరంలోనే 'రోహ్‌కున్ బొర్రి నేషనల్ పార్కు' ఉంది.

సెల్ఫీలకు పోజులు!

ఇక్కడి పార్కులోని తోడేళ్లు మనుషుల్ని చూసి భయపడవు. మనుషుల సమక్షంలో అవి ఆనందంగా గడుపుతాయి. సందర్శకులు తోడేళ్లతో ఎంచక్కా ఆడుకోవచ్చు. మనుషులతో అవి ఇట్టే కలిసిపోతాయి. ప్రేమతో ముద్దులు కూడా ఇస్తాయి. చుట్టూ చేరి తెగ సందడి చేస్తాయి. సెల్ఫీ తీస్తుంటే.. అందమైన పోజులిస్తాయి. అమ్మ ఒడిలో పడుకున్నట్లు.. వాటిపై హాయిగా పడుకున్నా అవి ఏమనవు. మిగతా జంతువులు కూడా సందర్శకులను ఏమీ చేయవు. సందర్శకులు వీటిని మచ్చిక చేసుకోవడానికి తోడేళ్ల ఎన్‌క్లోజర్‌లో గంటపాటు గడపవచ్చు. ఒక రోజు మొత్తం కూడా వాటిలో ఉండొచ్చు. మీతో పాటు తోడేళ్ల శిక్షకులు కూడా ఉంటారు. వాటితో ఎలా మెలగాలో, ఎలా మచ్చిక చేసుకోవాలో వారు సూచిస్తారు. అత్యుత్సాహంతో వాటిని బెదరకొట్టకూడదు. అవి దగ్గరికి వచ్చినప్పుడు నిండైన ఆత్మవిశ్వాసంతో ఉండాలి. ఎందుకంటే అవి భయాన్ని పసిగడతాయి. ఒక్కసారి మచ్చిక అయితే పెంపుడు జంతువుల్లా ఉంటాయి.



మొబైల్ రైడ్..

ప్రకృతి ప్రేమికులకు ఈ పార్కు వీనుల విందే. పార్కులో ఎటూ చూసినా అందాలే. మంచు దుప్పటి కప్పుకున్న పర్వతాలను,రకరకాల జంతువులను చూస్తూ... ఎరుపెక్కిన సూరీడు అందాల మాటున స్నో మొబైల్ వ్యానులో షికారు భలేగా ఉంటుంది.

ఎన్నో అరుదైన జంతువుల మధ్యలో హాయిగా గడపడం..ఓ అనిర్వచనీయమైన అనుభూతి. ఈ పార్కుకు వెళ్లాలంటే ఒకే ఒక్క కండీషన్. అదేంటంటే 15 సంవత్సరాల వయసు దాటిని వారినే ఇందులోకి అనుమతిస్తారు.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్



తండ్రి : ఏరా! ఎన్నిసార్లు ఫోన్ మోగుతున్నా ఎత్తడం లేదు ఎందుకని?
బన్ను : నాన్నా! నన్ను డాక్టర్ బరువులు ఎత్తొద్దని చెప్పారు. అందుకనే!
తండ్రి : !!!!!!!!

========

టీచర్ : టీవీ వల్ల హింసలు పెరుగుతున్నాయిట నిజమేనా?
చిన్ను : అవును టీచర్ నిజమే! నేను ఎప్పుడు టీవీ ఆన్ చేసినా మా నాన్న నన్ను కొట్టినంత పని చేస్తున్నారు.

చెప్పగలరా?

కూడులో ఉన్నా కానీ గూడులో లేను

తుదిలో ఉన్నా కానీ ఆదిలో లేను

రుచిలో ఉన్నా కానీ శుచిలో లేను

అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి


1. హాఆరం ▸ ....
2. ధుమరం ▸ ....
3. చాతిమం ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. DSIE ▸ ....
2. FODO ▸ ....
3. RPEO ▸ ....

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



సిగరెట్ లైటర్ని అగ్గిపుల్ల కంటే ముందే కనిపెట్టారు.

ఔనా!

స్టార్ ఫిష్‌కు మెదడు ఉండదు.

జవాబులు

చెప్పగలరా? : కూతురు

జంతర్‌మంతర్ :
1. ఆహారం
2. మధురం
3. చామంతి

జంబ్లింగ్ వర్డ్స్ :
1.SIDE
2.FOOD
3.ROPE

చుక్కలు కలపండి



క్రియేటివ్ డైరక్టర్ కృష్ణ వంశీ దర్శకత్వంలో యాక్షన్ ఎంటర్‌టైనర్

SUPER HIT నేడే చూడండి



PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.15,1.45,4.15,7.30,10.00,10.45
PVR INORBIT MALL 10.10,1.35,4.10,7.35,10.45
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.00,3.50,11.00
PVR CENTRAL MALL 10.10,12.45,4.20,7.15,10.50
PVR FROUM MALL 10.00,11.25,1.35,3.25,6.50,10.15,11.00
INOX 10.10,1.20,4.20,7.20,10.30
INOX 10.00,3.50,6.50,10.00
BIG Cinemas AMEERPET 10.10,1.20,7.35,10.50
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.15,4.30,10.45
Cinépolis KUKATPALLY 10.00,4.20,7.20,10.40
Cinépolis CCPL - MALKAJGIRI 10.00,4.20,7.40,10.40
Cinépolis ATTAPUR 10.10,4.10,7.30,10.45
TIVOLI SECUNDERABAD సికింద్రాబాద్ - 10.40,1.40,4.30
Cine Planet - 10.15,1.25,4.15,7.30,10.30
MIRAJ CINEMAS 10.00,4.20,7.30,10.20
T ఎ/సి - 11.00,2.15,6.15
ASIAN CINE SQUARE UPPAL - 10.25,1.40,4.25,4.35,7.40,10.25
ASIAN LAXMIKALA CINEPRIDE - 11.00,2.15,6.00,9.15
ASIAN GPR MULTIPLEX KUKATPALLY - 10.30,4.30,7.40,10.40
ASIAN CINEMAS - 10.30,1.30,4.20,7.10,10.35
ASIAN RADHIKA - 10.30,4.25,7.20,10.30
ASIAN SHIVA GANGA - దిల్‌సుఖ్‌నగర్ 11.00,9.15
Cinetown MIYAPUR ఎ/సి - మియాపూర్ 11.00
BVK MULTIPLEX L.B.NAGAR ఎ/సి - 10.40,1.40,4.30
ASIAN SHAH SHAHENSHAH - చింతల్ 11.15,6.30
ASIAN CINEMAS - 10.30,4.25,6.55,10.30
GEETHA ASIAN - 10.20,1.25,7.35,10.40
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
S2 CINEMAS ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
సత్యం 70 ఎంఎం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45
ASIAN LAXMIKALA CINEPRIDE **లక్ష్మీకళ** సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.00,2.15,6.00,9.30
అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.15
రాజ్యలక్ష్మీ 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
సాయిరంగా ఎ/సి - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70 ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 6.00,9.00
నాగేంద్ర 70 ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00

శ్రీరామా 70 ఎ/సి - బహదుర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
జ్యోతి 70 ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
రుక్మిణి 70 ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి 70 ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 ఎ/సి - వలిగొండ 11.00,2.00,6.00,9.00
రంగా 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
జగదాంబ 70 ఎ/సి - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినీమా ఎ/సి - నాగారం 11.30,2.30,6.30,9.30
మహేశ్వరి ఎ/సి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ 70 ఎంఎం ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

వెంకటరామా - వరంగల్
సుందర్ మ్యాక్స్- ఖమ్మం
తిరుమల - కరీంనగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
పివిఎన్ సినీమ్యాక్స్ - నల్గొండ
నటరాజ్ - ఆదిలాబాద్
సాగర్ ఎ/సి - మెదక్
విజయ - హన్మకొండ
లక్ష్మీ ఎ/సి - మరిపెడ

వెంకటేశ్వర - తొర్రూర్
నారాయణ డీలక్స్ - హసన్‌పర్తి
సూర్యా కళామందిర్ - నెక్కొండ
విజయభాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
విశ్వరూప - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
సీతారామా - ఇల్లందు
వాసవి ఎ/సి - వైరా

శివం 70 ఎ/సి - సారపాక
శ్రీనివాస - గోదావరిఖని
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
లక్ష్మీ ఎ/సి - సిరిసిల్లా
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
వెంకటేశ్వర - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
లక్ష్మీ ఎ/సి - ఎల్లారెడ్డి

కృష్ణా ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - పిట్లం
వెంకటేశ్వర - దర్పల్లి
సాయిబాబా - షాద్‌నగర్
రాఘవేంద్ర - జడ్చర్ల
పార్థసారధి - కల్వకుర్తి
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి- నారాయణపేట్
రాఘవేంద్ర - దేవరకద్ర

పార్థసారధి - కల్వకుర్తి
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి - నారాయణపేట్
వెంకటరమణ - మక్తాల్
వెంకటేశ్వర - వనపర్తి
నవరంగ్ - గద్వాల్
లక్ష్మీ 70 ఎ/సి - కోస్గి
రాఘవ - మిర్యాలగూడ
నవ్య ఎ/సి - సూర్యాపేట

ఓంకార్ - భువనగిరి
సాయికృష్ణ - కోదాడ
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మీ - యాదగిరిగుట్ట
లక్ష్మీ 70 ఎ/సి - మాల్
తారా సినీమాస్ - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
మయూరి - మంచిర్యాల
తిరుమల కాంప్లెక్స్ - సిసిసి నస్పూర్

సితారా - సంగారెడ్డి
వెంకటేశ్వర - సిద్దిపేట
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్
చంద్రా ఎ/సి - తాండూర్
సందీప్ - గంగావతి
శ్రీదేవి - నిజామాబాద్
తిరుమల ఎ/సి - నిర్మల్
వెంకటరమణ - నేరేడుచర్ల
లక్ష్మీశ్రీనివాస - లింగాలఘన్‌పూర్
బృందావన్ - ఆర్మూర్

శ్రీనివాస - భీంగల్
ఆనంద్ - భూపాల్‌పల్లి
లక్ష్మీ - స్టేషన్‌ఘన్‌పూర్
లక్ష్మీ - శంకరంపేట్
నటరాజ్ - హుజురాబాద్
సాయికృష్ణ - పరిగి
సంతోష్ - రామయంపేట్
శివరామకృష్ణ - వేములవాడ
వెంకటేశ్వర - తిరుమలగిరి
రఘు 70 ఎ/సి - చర్ల


అన్నపూర్ణ - ముల్కనూర్
మహేశ్వరి- రాయకల్
నటరాజ్ ఎ/సి - పరకాల
శాంభవి - ఖాజీపేట్
సత్యనారాయణ - మద్దూరు
రామకృష్ణ - నాగర్‌కర్నూల్
లక్ష్మీ ఎ/సి - ఖానాపూర్
లక్ష్మీ - ఏటూరినాగారం
రాంరాజ్ - నర్సంపేట్

అన్నపూర్ణ - చేల్పూర్
సాయిరాం - పోచంపల్లి
రాఘవేంద్రా - మక్తాల్
మోహన్ - కేసముద్రం
సినీమ్యాక్స్ - జహీరాబాద్
వెంకట్రామ - మహబూబబాద్
హరిహర - జమ్మికుంట
భారతీయ - వర్ధన్నపేట

RK Media - 7799777904

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.45,2.30,5.15,8.00,10.45
PVR ఇన్ఆర్బిట్ మాల్ - మాదాపూర్ 10.15,1.05,7.35,10.40
PVR బంజారాహిల్స్ -1.00,4.05,7.35
PVR సెంట్రల్ ఎ/సి - పంజాగుట్ట 10.05,1.15,7.45,10.40
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 10.25,1.30,4.30,7.40,10.45

BIG Cinemas AMEERPET అమీర్‌పేట్ 1.30,7.40,10.30
BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ 1.40,7.40
Cinépolis KUKATPALLY 1.30,7.15,10.45
Cinépolis సినీపోలీస్ ఎ/సి - మల్కాజ్‌గిరి 10.30,1.20,7.40,11.00
Cinépolis సినీపోలీస్ ఎ/సి - అత్తాపూర్ 11.10,1.20,5.15,7.40,10.45
TIVOLI 10.50,1.50,7.45,10.30
Cine Planet 10.40,1.20,4.25,7.25,10.15

మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.10,1.20,7.20,10.50
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 10.45,1.30,4.30,7.25,10.25
T ఎ/సి - 2.00,6.00,9.00
INOX జివికె మాల్ - బంజారాహిల్స్ 1.35,4.30,7.25,10.40
INOX 1.20,4.20,7.20,10.20

ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి 10.50,1.35,7.35,10.30
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.40,4.40,7.30,10.30
ASIAN రాధికా ఎ/సి - కాప్రా 1.35,4.35,7.30,10.20
ASIAN SHIVA GANGA - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
BVK MULTIPLEX L.B.NAGAR - 11.00,4.30,7.15,10.15

సినీటౌన్ - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
ASIAN SHAH SHAHENSHAH షా - చింతల్ - 2.15,6.15
ASIAN 11.00,1.25,7.40,10.00
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 10.50,1.50,7.30,10.20
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సంతోష్ - అబిడ్స్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.00,6.00,9.00
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00
SSV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
గెల్యాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC దేవి 70 ఎ/సి - జనగాం | SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని ఎ/సి - ఖాజిపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
వెంకటేశ్వర - ఏటూరునాగారం
బాలాజి - చేర్యాల
మెహర్ రంగ - పసర
శ్రీలక్ష్మి - డోర్నకల్
దుర్గ ఎ/సి - బోనకల్
తిరుమల - ములుగు

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలేస్ - చర్ల
బాలాజీ - దమ్మాపేట
లక్ష్మీశ్రీనివాస - ఎన్కూర్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
సంగీత - పెద్దపల్లి
లక్ష్మీ ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్

నిజామాబాద్
విజయ - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
పరమేశ్వర - బిచ్చుకుంద
సుదర్శన్ ఎ/సి - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బోధన్
వెంకటేశ్వర - పెబ్బేరు

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరమణ - మక్తాల్
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
వెంకటేశ్వర - ఆమన్‌గల్
అచ్చిరెడ్డి - హాలియ
శ్రీనివాస - కడ్తాల్

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా ఎ/సి - చిట్యాల
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
శ్రీనివాస ఎ/సి - చెన్నూరు
కమల ఎ/సి - భైంసా

మెదక్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మోహన్ -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి
సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
సందీప్ ఎ/సి - గంగావతి
శరణుభసవేశ్వర - సింధనూర్

చిరు వ్యాపారులకు ముద్ర అగ్రికల్చర్ సొసైటీ రుణాలు

డిండి : ప్రభుత్వ, ప్రైవేట్ నిధులతో సన్న, చిన్నకారు రైతులు, చిరు వ్యాపారులకు ముద్ర అగ్రికల్చర్ స్కిల్ డెవెలప్‌మెంట్ మల్టీస్టేట్ కోఆపరేటివ్ సొసైటీ ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు అందజేస్తుందని సొసైటీ చైర్మన్ తిప్పినేని రామదాసప్ప నాయుడు తెలిపారు. శుక్రవారం డిండి మండల కేంద్రం లో ముద్ర అగ్రికల్చర్ స్కిల్ డెవెలప్‌మెంట్ మల్టీస్టేట్ కోఆపరేటివ్ సొసైటీశాఖను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముద్ర బ్యాంక్ కేంద్ర మంత్రిత్వశాఖ ఆధీనంలో పనిచేస్తుందన్నారు. దీనిపై నేషనల్ కోఆపరేటివ్ యూనియన్ ఆఫ్ ఇండియా పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో ఇప్పటికే 20శాఖలు పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ సొసైటీల్లో సభ్యులుగా చేరేందుకు రూ.600 చెల్లించాల్సి ఉంటుందని, దీనిలో వంద రూపాయలు సభ్యత్వానికి పోను మిగిలిన రూ.500 సభ్యుడి వాటాధనంగా ఉంటుందన్నారు. సంస్థ లాభాలను శేర్ ఓల్డర్‌లకు డిబిడెండ్ ద్వారా చెల్లిస్తామని చైర్మన్ నాయుడు వివరించారు. వ్యవసాయ పనిముట్లు, చిరు వ్యాపారులకు రాయితీ అందిస్తుందన్నారు. 2002 జాతీయ సహాకార సంఘం చట్టం ప్రకారం సొసైటీ రిజిస్ట్రేషన్ అయిందని, ప్రభుత్వ అనుబంధంగా ఈ సంస్థ పనిచేస్తుందని తెలిపారు. నిధుల లభ్యతను బట్టి మరింత బ్రాంచ్‌లు ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో స్టేట్ డైరెక్టర్ చంద్రునాయక్, సోమ్లానాయక్, బ్రాంచ్ ఇంచార్జ్ అరవింద్‌రెడ్డి, ఉప సర్పంచ్ పోలం లక్ష్మన్, పున్న లింగమయ్య, మహేశ్వరం గోపాల్, ద్రోణాచారి, కాసం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న చంద్రునాయక్, చైర్మన్ రామదాసప్పనాయుడు

భక్తిశ్రద్ధలతో ఘనంగా వరలక్ష్మీ వ్రత పూజలు



మునుగోడులో సామూహిక వ్రత పూజలు చేస్తున్న మహిళలు

మునుగోడు: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని మునుగోడులోని శ్రీ కనకదుర్గ దేవాలయంలో ప్రజలు భక్తిశ్రద్దలతో పూజలు చేశారు. వేదపండితుల మంత్రోచ్చరణాల నడుమ వ్రతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ చొల్లేటి ప్రభాకర్, ఉజ్వల గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డు నాగరాజు, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గుంటోజు వెంకట చారి తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో మహిళ భక్తులు శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలను ఘనంగా నిర్వహించుకున్నారు. పూజారులు వేదమంత్రాలతో పూజలు నిర్వహిస్తుండగా దంపతులు కలిసి యజ్ఞం కార్యక్రమాలలో పాల్గొన్నారు.



మర్రిగూడలో...

దిగజారుడు మాటలకు నిరసనగా కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



మునుగోడులో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

దేవరకొండ టౌన్ : కమ్యూనిస్టులపై తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ దిగజారుడు మాటలకు నిరసనగా శుక్రవారం టిఫోరం మాస్ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టిఫోరం మాస్ నాయకులు మాట్లాడుతూ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడి భూమి కోసం భుక్తికోసం ఉద్యమాలు నిర్వహించిన కమ్యూనిస్టులను విమర్శించడం ఆయన తలబిరుసు తనమని అన్నారు. ప్రజలు రాబోవు ఎన్నికలలో కేసీఆర్‌కు గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ, డీవైఎఫ్ఐ నాయకులతోపాటు వెంకటయ్య, గౌస్, సురేష్, బాలరాజు, మల్లేష్, స్వామి, వెంకటేష్, రమేష్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు: కమ్యూనిస్టులపై ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను ఆయన హోదాకు తగవని సీపీఎం నాయకులు చాపల మారయ్య, మిర్యాల వెంకన్నలు తీవ్రంగా ఖండించారు. మునుగోడులో శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కమ్యూనిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ తాము ఈ ఆందోళన చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం, డీవైఎఫ్ఐ నాయకులు బొందు నర్సింహా, యాసరాని శ్రీను, మిర్యాల భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి : టీడీపీ

మర్రిగూడ : శివన్నగూడ రిజర్వాయర్‌లో నష్టపోతున్న భూనిర్వాసితులకు పరిహారం అందించిన తరువాతే పనులు ప్రారంభించాలని జిల్లా టీడీపీ ప్రచారకార్యదర్శి దోమల వెంకటయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాము రిజర్వాయర్‌కు వ్యతిరేకం కాదని, ముంపునకు గురవుతున్న భూబాధితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఎకరాకు రూ.12 లక్షల నష్టపరిహారం అందించాలని, ఆర్అండ్ఆర్ కింద పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. వీరి వెంట మండల మైనార్టీసెల్ అధ్యక్షులు ఎండి. షర్ఫుద్దిన్, మహేష్, ఫక్రుద్దిన్, మోహిన్‌పాష, పల్లె నర్సింహా తదితరులు ఉన్నారు.



అటవిశాఖ అధికారులను అడ్డుకుంటున్న రైతులు

అటవీశాఖ అధికారులను అడ్డుకున్న రైతులు

- పోలీసుల జోక్యంతో సద్దుమినిగిన వివాదం

పెద్దఅడిశర్లపల్లి : పీఏపల్లి మండలం పోల్కంపల్లి గ్రామ పంచాయతీ గట్టునెమలిపూర్, మాధాపురం గ్రామాలలోని భూములను శుక్రవారం అటవీశాఖ అధికారులు, పోలీసులు పరిశీలించారు. అటవీశాఖ భూములలో కందకాలు తవ్వేందుకు సన్నాహాలు చేపడుతుండగా విషయం తెలుసుకున్న రైతులు భూములు మావేనని, 30 సంవత్సరాలుగా సాగులో ఉన్నామని అటవీశాఖ అధికారులతో వాగ్వివాదానికి దిగారు. విషయం తెలుసుకున్న గుడిపల్లి ఎస్ఐ రాఘవేందర్‌రెడ్డి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు నచ్చచెప్పారు. దీంతో అటవీశాఖ అధికారులు వెనుదిరిగారు. సీపీఎం దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ కంభాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ రైతుల పేరిట ఉన్న భూములను అటవీశాఖ అధికారులు కైవసం చేసుకోవడం సరైన విధానం కాదన్నారు. రైతులకు న్యాయం జరపాలని డిమాండ్ చేశారు. భూములను పరిశీలించిన వారిలో నల్లగొండ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తాజొద్దిన్, డీఆర్ఓ రమేష్, బీట్ ఆఫీసర్ కిరణ్‌కుమార్ ఉన్నారు.



మైనింగ్ తొవ్వకాలు అడ్డుకుంటున్న నాయకులు

మైనింగ్ పనులను అడ్డుకున్న గ్రామస్తులు

మర్రిగూడ : మండలంలోని వట్టిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఊరగుట్టలో అక్రమంగా మైనింగ్ తవ్వకాలను వట్టిపల్లి గ్రామస్తులైన ఎంపీటీసీ మారేగోని వెంకటయ్య, గ్రామ సర్పంచ్ ఎడ్ల శ్రీరాములు, టీడీపీ మండలపార్టీ అధ్యక్షుడు బిచ్చానాయక్, మాజీ సర్పంచ్ మారేగోని వెంకటయ్యలు పనులు నిర్వహించకుండ అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనింగ్ వల్ల వన్నే ప్రాణులకు ఆటంకం ఏర్పడుతుందని అదే విధంగా భూగర్భ జలాలు అడుగంటిపోయి నీటి కొరత తీవ్రంగా ఉంటుందన్నారు. ఇప్పటికే ఫ్లోరైడ్‌తో ప్రజలు జీవచ్ఛవాలుగా మారుతున్నారని, మైనింగ్ తొవ్వకాల వల్ల రోగాలభారీనపడే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం స్పందించి అక్రమ మైనింగ్ తొవ్వకాలను నిలిపివేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హనుమంతు, జంగయ్య, సదన్‌నాయక్, బిక్షం, రమేష్, గ్రామస్తులు ఉన్నారు.



మొక్క నాటుతున్న అధికారులు

పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలి

మునుగోడు: సమాజంలో ప్రతిఒక్కరు పర్యావరణ పరిరక్షణకు తమవంతు బాధ్యతగా కృషి చేయాలని ఎంపీపీ మేడి నాగలక్ష్మి అన్నారు. మునుగోడు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శుక్రవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి. సీతాకుమారి, తహసీల్దార్ వై.శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ పందుల నర్సింహా, ఎంపీటీసీలు జిట్టగోని యాదగిరి, పందుల భాస్కర్, ఎంపీపీ గౌరవ సలహాదారుడు మేడి యాదయ్య, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

17

నకిరేకల్

nlgtownoffice@
gmail.com

నల్లగొండ ● శనివారం 5 ఆగస్టు 2017

వామపక్షాలతో పెట్టుకుంటే కాలగర్భంలోకే..

కేతేపల్లి: వామపక్షాలతో కాలుదువ్వితే కాలగర్భంలో కలవక తప్పదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బోళ్ళ నర్సింహారెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ వామపక్షాలను కించపరుస్తూ మాట్లాడినందుకు నిరసనగా శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేటీఆర్ అవినీతి, హిమాన్షు మోటార్స్, నేరెళ్ళ ఇసుక దందా వ్యవహారాన్ని సీపీఎం బయటపెడితే టార్గెట్ చేస్తూ సీఎం దూషించడం తగదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కమ్యూనిజాన్ని విమర్శించే స్థాయి కేసీఆర్‌ది కాదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఏళ్ళ అశోక్‌రెడ్డి, సీహెచ్. లూర్దుమారయ్య, ఏ.సుధీర్, అవ్వారి కిరణ్, సౌడయ్య, ఎ.సో మయ్య, దువ్వని వెంకన్న, వీరయ్యలు పాల్గొన్నారు.

బడిలో విద్యార్థులు నిల్

●ఖాళీగా ఉపాధ్యాయులు ●ఇప్పలగూడెం ప్రాథమిక పాఠశాలదుస్థితి ఇది



విద్యార్థులు లేక వెలవెలబోతున్న ఇప్పలగూడెం పాఠశాల

కేతేపల్లి: సర్కారు బడికి విద్యార్థులే కరువయ్యారు. ఉచితంగా చదువు చెబుతూ.. పుస్తకాలు ఇస్తూ.. మధ్యాహ్న భోజనం పెడుతున్నా విద్యార్థులు ముఖం చాటేశారు. ఫలితంగా 10 రోజులుగా విద్యార్థులు లేక ఖాళీగా ఉంటున్నారు కేతేపల్లి మండలంలోని ఇప్పలగూడెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు.

మండలంలోని కొర్లపహాడ్ గ్రామ పంచాయితీ ఆవాసంగా ఉన్న ఇప్పలగూడెం ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి అయిదు తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ ఐదు తరగతుల విద్యార్థులకు చదువు చెప్పడానికి ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. ఈ ఏడాది ఆరంభంలో ఈ పాఠశాలలో ఒక్క విద్యార్థి కూడా లేరు. పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు రెండు పర్యాయాలు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. దీంతో అతికష్టం మీద 13 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించారు. వీరిలో ఐదుగురు వలస కూలీల పిల్లలు. ఇక్కడ పని ముగియడంతో తమ పిల్లలను తీసుకుని తల్లిదండ్రులు స్వగ్రామాలకు తరలివెళ్లారు. దీంతో ఈ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎనిమిదికి పడిపోయింది. ఇదే సమయంలో మరో నలుగురు విద్యార్థులు వ్యక్తిగత కారణాలతో పాఠశాలకు రావడం మానేశారు. దీంతో విద్యార్థుల సంఖ్య నలుగురికి పడిపోయింది. ఈ నలుగురికీ మీరేం పాఠాలు చెబుతారులే.. అంటూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించారు. ఈ నేపథ్యంలో 10 రోజులుగా పాఠశాల్లో విద్యార్థులు లేకుండా పోయారు. చేసేది లేక పాఠశాలకు చెందిన ఇరువురు ఉపాధ్యాయులు ఖాళీగా కూర్చుంటున్నారు.

మరోమారు ప్రయత్నిస్తాం



పాఠశాలలో విద్యార్థులు లేని విషయాన్ని ప్రజాప్రతినిధులకు తెలిపాం. విద్యార్థులను పాఠశాలలో చేర్పించేందు కు స్థానికులతో కలిసి ఇంటింటికీ తిరిగి తల్లిదండ్రుల తో మాట్లాడతాం. మాప్రయత్నం ఫలించకపోతే జిల్లా ఉన్నతాధికారులకు సమాచారమిస్తాం. ఉన్నతాధికారు ల ఆదేశాలిస్తే ఈ పాఠశాల ఉపాధ్యాయులను ఇతర పాఠశాలలకు డిప్యూట్ చేస్తాం.

●వై. వెంకటేశ్వర్లు, ఎంఈవో, కేతేపల్లి

● గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్



గురుకుల పాఠశాలలో వంటలు పరిశీలిస్తున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

నకిరేకల్: నకిరేకల్‌లోని బాలికల గురుకుల పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో బాలికలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ గురుకుల పాఠశాల విద్యార్థినులకు మెరుగైన భోజనం అందించాలని సూచించారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ విద్యార్థినులకు సూచించారు. కలెక్టర్ వెంట రీజినల్ కోఆర్డినేటర్ సక్రూనాయక్, తహసీల్దార్ అంబేద్కర్ ఉన్నారు.

●గురుకుల పాఠశాలకు సింటెక్స్ ట్యాంకు బహుకరణ

చిన్ననారాయణపురం (నార్కట్‌పల్లి): మండలంలోని చిన్ననారాయణపురంలోని ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలకు సిగ చంద్రశేఖర్‌గౌడ్ బహుకరించిన సింటెక్స్ వాటర్ ట్యాంక్‌ను ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుర్రం సురేశ్, గురుకుల హెచ్‌ఎం రమ, గుండాల మల్లేశ్‌గౌడ్, టీజీ లింగంగౌడ్, బి.నర్సింహ్మ, షేక్‌సలీంలు పాల్గొన్నారు.

●నేడే టీఎస్ రాష్ట్ర ప్రథమ మహాసభ

కట్టంగూరు: హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 5న నిర్వహించే తెలంగాణ స్టూడెంట్ రాష్ట్ర ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ తెలంగాణ ఇంటి పార్టీ నాయకులు శుక్రవారం కట్టంగూరులో కరపత్రం ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు బొల్లెపల్లి అంజయ్య, పందుల వెంకటేశం, చింతమల్ల వెంకటేశ్, ఊట్కూరి రామచంద్రు, టీఎస్‌యూ నాయకులు జిల్లా సంపత్, గణేష్, సతీష్, సాయికుమార్ పాల్గొన్నారు.

●ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు

నకిరేకల్: శ్రావణ శుక్రవారం సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని శ్రీకనకదుర్గా దేవాలయంలో మహిళలు వరలక్ష్మీ వ్రతమహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బ్రహ్మదేవర పద్మాకృష్ణమూర్తి, ఆలయ ధర్మకర్తలు కొండ ప్రభాకర్, రాంబాబు, చింతల యాదగిరి, వెంకట్‌రెడ్డి, హరీష్, వేణు, రాణిలు పాల్గొన్నారు.

కట్టంగూరు: కట్టంగూరులోని సాయిమణికంఠ దేవాలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జెల్లా అంజమ్మ, అధ్యక్షుడు నర్సింహ కార్యదర్శి సైదులు, పూజారి సత్యనారాయణ శర్మ, గురుస్వామి పూలస్వామి పాల్గొన్నారు.

చిట్యాల: చిట్యాల కనకదుర్గ ఆలయంలో, చిన్నకాపర్తిలోని ఆలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బట్టు అరుణ, జడ్పీటీసీ శేపూరి రవీందర్, సర్పంచ్ శ్రీలక్ష్మి, ఇమ్మడి వెంకన్న పాల్గొన్నారు.

బతుకుకు భరోసానిస్తున్న ప్రభుత్వం: ఎమ్మెల్యే

చిట్యాల: పేద ప్రజల బతుకుకు భరోసా నిచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం చిట్యాలలో యాదవ సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బట్టు అరుణ, జడ్పీటీసీ రవీందర్, సర్పంచ్ శ్రీలక్ష్మి, ఉప సర్పంచ్ కమల, ఎంపీటీసీలు జిట్ట పద్మ, ఎద్దులపూడి కృష్ణ, రెమిడాల మల్లేష్, ఏల మల్లేశం, బెల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ శాలిగౌరారంమండల సమావేశం నేడు

శాలిగౌరారం: మండల బీజేపీ కార్యకర్తల సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు శాలిగౌరారంలో నిర్వహిస్తున్నట్టు బీజేపీ మండల అధ్యక్షుడు జెమ్ము రమేష్ శుక్రవారం విలేకరులకు తెలిపారు.

'ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి'

శాలిగౌరారం: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ అన్నారు. శాలిగౌరారం పీహెచ్‌సీలో శుక్రవారం మొక్కలు నాటి మాట్లాడారు. అన్ని గ్రామాల్లో మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు.

పారదర్శకత కోసమే ఆధార్ అనుసంధానం: ఎంపీపీ

నార్కట్‌పల్లి: ఉపాధికూలీల బ్యాంక్ అకౌంట్‌తో ఆధార్ అనుసంధానం పారదర్శకత కోసమేనని ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నతుమ్మలగూడెం, నెమ్మాని గ్రామాల్లో ఈజీఎస్ కూలీల బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో అనుసంధాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. నెమ్మానిలో ఓడీఎఫ్ పురోగతిపై సమీక్ష చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేశ్, సర్పంచ్ రాంరెడ్డి, ఈజీఎస్ ఏపీవో వెంకటేశం, టీఏ ఝాన్సీ, ఎఫ్‌ఏలు పాల్గొన్నారు.

'ఓటమి భయంతోనే ప్రతిపక్షాలపై ఎదురుదాడి'

నకిరేకల్: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమి భయంతోనే సీఎం కేసీఆర్ ప్రతిపక్షాలపై అసభ్య పదజాలంతో ఎదురుదాడికి దిగుతున్నారని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు. శుక్రవారం నకిరేకల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలలో ఏఒక్కటీ పూర్తిగా అమలు చేయలేక దిక్కుతోచని స్థితిలో సీఎం కేసీఆర్ ఉన్నారన్నారు. రైతులకు పంట రుణాలు సకాలంలో అందించలేని దుస్థితిలో కేసీఆర్ ప్రభుత్వం ఉందన్నారు. 2014 నుంచి 2016వరకు విద్యార్థులకు ఫీజురియంబర్స్‌మెంటు కింద రూ.300కోట్లకు పైగా పేరుకుపోయాయని విమర్శించారు. గత పాలకుల హయాంకు భిన్నంగా టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇసుక మాఫియాను ప్రోత్సహిస్తోందని విమరించారు. కేసీఆర్ ఎన్ని మాయమాటలు నమ్మకుండా ఎన్నికల్లో టీఆర్‌ఎస్‌కు బుద్ధి చెప్పేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు నకిరెకంటి యేసుపాదం, నడికుడి వెంకటేశ్వర్లు, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, గుర్రం గణేష్, బ్రహ్మదేవర రమేష్, మంగళపల్లి సర్పంచ్ ప్రగడపు నవీన్‌రావు, గందమళ్ళ జానయ్యగౌడ్, పల్లె విజయ్, పల్లెబోయిన భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్‌లో విలేకరులతో మాట్లాడుతున్న చిరుమర్తి

నార్కట్‌పల్లిలో ఎమ్మార్పీఎస్ నేతల నిరసన

నార్కట్‌పల్లి: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బి ల్లు ఆమోదం కోసం ఎమ్మార్పీఎస్ కార్యాకర్తలు నార్కట్‌పల్లిలో చేస్తున్న రిలే దీక్షలు కొనసాగుతున్నాయి.శుక్రవారం శిబిరంలో కార్యకర్తలు నోటికి నల్లటి వస్త్రాన్ని కట్టుకుని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము శ్రీను, నల్ల అశోక్, మేడి ప్రవీణ్, శంకర్, శ్రీపతి వెంకటేశ్, కోక సంజీవ, లింగస్వామి, శివ, వంశీ, ఎల్లయ్య, మేడి కృష్ణలు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో పట్టపగలు రెండిళ్లలో చోరీ

నార్కట్‌పల్లి: ఇంటికి తాళం వేస్తే పట్టపగలే దొంగలు ఇళ్లను గుల్లచేస్తున్నారు. శుక్రవారం నార్కట్‌పల్లిలో రెండు ఇళ్లలో చోరీ చేశారు. స్థానిక కార్పోరేషన్ బ్యాంక్ సమీపంలోని సామ జాన్ ఇంటితో పాటు ఈ ఇంటిలోనే అద్దెకుంటున్న పల్లెపహాడ్‌కు చెందిన పజ్జూరి సోమిరెడ్డి ఇంట్లో చోరీ చేశారు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఇంటికి వచ్చిన సోమిరెడ్డి ఇంటి తాళాలు పగులగొట్టి ఉండటంతో లోపలికి వెళ్లి చూడగా టిఫిన్ బాక్స్‌లో దాచిన రూ.60 వేలు చోరీకి గురయ్యాయి జాన్‌రెడ్డి ఇంటిలో బంగారు ఆభరణాలు, వెండి వస్తువలు, రూ.27 వేల నగదు చోరీకి గురైంది. శాలిగౌరారం సీఐ విశ్వప్రసాద్, ఎస్‌ఐ కే.గోవర్ధన్ చోరీ జరిగిన ఇళ్లను పరిశీలించారు. నల్లగొండ నుంచి క్లూస్‌టీం వచ్చి వేలిముద్రలు సేకరించింది.

కూరగాయల ధరలు

కిలో:దోస రూ.25, బెండ 40, కాకర 40, బీర 35, ఆలుగడ్డ 18, దొండ 25, వంకాయ 30, గోకరకాయ 30, చిక్కుడు 50, టమాట 60, సొరకాయ 25, క్యాప్సికం 50, మిర్చి 60, క్యాబేజీ 20, బీన్స్ 55, క్యారెట్ 60, బీట్‌రూట్ 40, బీన్స్ 55, కీర 30, మునగ 80

సినిమాలు

నకిరేకల్

రామకృష్ణ - గౌతమ్‌నంద
-వెంకటేశ్వర - ఫిదా

చిట్యాల

సుజన - ఫిదా

'మీజిల్స్, రూబెల్లా టీకాలపై అవగాహన కల్పించాలి'



కేతేపల్లి పీహెచ్‌సీలో రికార్డులు పరిశీలిస్తున్న భానుప్రసాద్‌నాయక్

కేతేపల్లి: ప్రాణాంతక తట్టు, పొంగు వ్యాధుల నుంచి రక్షించే మీజిల్స్, రూబెల్లా (ఎంఆర్)టీకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భానుప్రసాద్‌నాయక్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. మండల కేంద్రం కేతేపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో సిబ్బంది హాజరు, మందుల నిల్వ రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలోని ప్రసూతి గది, ఆపరేషన్ థియేటర్, ఇన్‌పేషంట్ వార్డు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఈ నెల 17నుంచి 23వరకు ఎంఆర్ టీకాలను ఉచితంగా పంపిణీ చేయనున్నామన్నారు. 9నెలల చిన్నారి నుంచి 15ఏళ్ళ వయసు గల బాలబాలికలకు తప్పకుండా ఈ టీకాలు వేయించాలన్నారు. ఆయా తేదీల్లో నూటికి నూరుశాతం విద్యార్థులు పాఠశాలలకు హాజరయ్యేలా చూడాలని ఆయన వైద్య, ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఆరోగ్య ఉపకేంద్రాలు, ఆరోగ్య కేంద్రాల్లో వ్యాక్సిన్ అందుబాటులో ఉంచాలని సూచించారు.. టీకాల పంపిణీలో నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిదిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. డీఎంఅండ్‌హెచ్‌వో వెంట స్థానిక వైద్యాధికారి లక్ష్మీకాంత్, సిబ్బంది అనిత ఉన్నారు.

'యాదవ సంఘంలో విభేదాలు సృష్టిస్తున్న ఎమ్మెల్యే'

చిట్యాల: చిట్యాల యాదవ సంఘంలో ఎమ్మెల్యే వీరేశం విభేదాలు సృష్టిస్తున్నారని యాదవ సంఘం నాయకుడు జడల ఆదిమల్లయ్య ఆరోపించారు. శుక్రవారం చిట్యాలలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సమావేశంలో నాయకులు జడల చిన్న మల్లయ్య, మెండే సైదులు, సాగర్ల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం వ్యాఖ్యలపై సీపీఎం శ్రేణుల నిరసన

ప్రతిపక్షాలు, వామపక్షాలపై సీఎం కేసీఆర్ అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ సీపీఎం, వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.

మిర్యాలగూడ: ముఖ్యమంత్రి కేసీఆర్ అభద్రతా భావంతో మతిలేని వ్యాఖ్యలు చేస్తున్నాడని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డబ్బికారు మల్లేష్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజాసమస్యలే ప్రధాన ఎజెండాగా పని చేసే కమ్యూనిస్టు పార్టీలకు ఓట్లు, సీట్లు అవసరం లేదన్న విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తిచాల్సిన అవసరం ఉందన్నారు. 2009 మహా కూటమిలో ప్రజాధరణ ఉన్న కమ్యూనిస్టుల కోసం కాళ్లరిగేలా తిరిగిన కేసీఆర్ నేడు విమర్శలు గుప్పించడం ఆయన నైజానికి నిదర్శనమన్నారు. సమావేశంలో ఎంసీపీఐ జిల్లా కార్యదర్శి వస్కుల మట్టయ్య, సీపీఎం నాయ కులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నూకల జగదీష్‌చంద్ర, దేశీరాం నాయక్, పరుశరాములు, గుంటోజు సత్యం, శంకర్, ఊర్మిళ పాల్గొన్నారు.



మిర్యాలగూడలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

మిర్యాలగూడ అర్బన్: ప్రతిపక్షాలు, వామపక్షాలపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా డీవైఎఫ్ఐ అధ్వర్యంలో శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడావత్ రవినాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగులను పట్టించుకోకుండా రాజకీయ ప్రయోజనం కోసం ప్రతిపక్షాలపై అధికార ధాహంతో విరుచుకుపడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఖమ్మంపాటి శంకర్, డీవైఎఫ్ఐ సోషల్‌మీడియా జిల్లా కన్వీనర్ ఎండి.అంజద్, పున్నా రాధాకృష్ణ, దైద నాగరాజు, సైదానాయక్, శ్రీకాంత్, సాయి, జగన్, భిక్షం పాల్గొన్నారు.

కేసీఆర్ వ్యాఖ్యలు పత్రికా స్వేచ్ఛకు భంగకరం

త్రిపురారం: ముఖ్యమంత్రి కేసీఆర్ నవతెలంగాణపై వ్యాఖ్యలు పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా ఉన్నాయని సీపీఎం మండల కార్యదర్శి దైద శ్రీను విమర్శించారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకులు ఎన్ని విమర్శలు చేసినా ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఎం పోరాటం సాగిస్తుందన్నారు. సమావేశంలో జానకమ్మ, లచ్చయ్య పాల్గొన్నారు.

అనుచిత వాఖ్యలు సహించేది లేదు

హాలియా: సీఎం కేసీఆర్ ప్రజా స్వామ్య విలువలు దిగజారే విధంగా దొరతనంతో అనుచిత వాఖ్యలు చేస్తే సహించేది లేదని పండ్ల తోటల రైతు సంఘం జిల్లా కార్యదర్శి కూన్‌రెడ్డి నాగిరెడ్డి, సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదయ్యలు హెచ్చరించారు. శుక్రవారం హాలియాలో సీఎం కేసీఆర్ వాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పొదిల వెంకన్న, ఆకారపు నరేష్, కళ్యాణ్; యాదయ్య, పంతునాయక్, రాంబాబు, లక్ష్మయ్య, రమేష్, వెంకన్న, రాములు పాల్గొన్నారు.

'కేసీఆర్ అహంకార ధోరణి సరికాదు'

తిరుమలగిరి(సాగర్): సుదీర్ఘ ప్రజాపోరాటాల చరిత్ర కలిగిన కమ్యూనిస్టులను కించపరిచే విధంగా సీఎం కేసీఆర్ అహంకార ధోరణితో మాట్లాడడం సరికాదని సీపీఎం మండల కార్యదర్శి కుర్ర శంకర్‌నాయక్ విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టులకు సీట్లు, ఓట్లు, అధికారం ముఖ్యం కాదని ప్రజా సమస్యల పరిష్కారానికే పార్టీ పోరాటం చేస్తుందని ఆవిషయం కేసీఆర్ తెలుసుకోవాలన్నారు. కేసీఆర్ హుదాతనంతో వ్యవహారించాలన్నారు. సమావేశంలో ఆంగోతు రమేష్, ధనావత్ సురేష్, లక్ష్మణ్‌నాయక్, నేనావత్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నిడమనూరు: కమ్యూనిస్టులపై సీఎం కేసీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలో శుక్రవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మండల సీపీఎం నాయకుడు కొమాండ్ల గుర్వయ్య మాటాడుతూ ప్రజా సమస్యల కోసం కమ్యూనిస్టులు పోరాటాలు చేస్తుంటే జవాబు చెప్పలేక ముఖ్యమంత్రి అసభ్య పదజాలంతో మాట్లాడటం శోచనీయమన్నారు. కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు గోగుల వెంకన్న, ఆకారపు నరేష్, వింజమూరి శివ, ఆంజనేయులు, నాగరాజు, రమేష్, సత్యం, కోటి, వెంకన్న, రాకేష్, సైదులు ఉన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

మిర్యాలగూడ రూరల్: అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు నివారించేందుకు చేపట్టాల్సిన చర్యలపై స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె.రాజు ఆధ్వర్యంలో అవంతీపురం గురుకుల పాఠశాల విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. అనంతరం ఫైర్ ఆఫీసర్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సామాజిక ఆలోచనలు పెంపొందించుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. గ్రామంలో అగ్నిప్రమాదాలు చోటు చేసుకున్న సందర్భాల్లో మీకు వివరించిన నివారణ చర్యలు చేపట్టేలా ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కరుణాకర్ పాల్గొన్నారు.

నాలుగురోజులుగా నల్లాలు బంద్

మిర్యాలగూడ రూరల్: మండలంలోని ఆలగడప గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో నాలుగురోజులుగా నల్లాలు బంద్‌అయినట్లు గ్రామస్తులు శుక్రవారం పేర్కొన్నారు. గ్రామంలోని పబ్లిక్ నల్లాలకు నీరందించే ఐదు మోటార్లకు, రైతుల వ్యవసాయ బోర్లకు ఒకే ట్రాన్స్‌ఫార్మర్ కావడంతో రైతులు, గ్రామస్తులు, నాలుగు రోజులుగా ఇబ్బందులకు గురవుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయిన విషయాన్ని విద్యుత్ అధికారులకు తెలిపినప్పటికీ నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ బోరుకు సంబంధించిన ఇద్దరు రైతులు బిల్లులు చెల్లించలేదని, చెల్లించేవరకు గ్రామంలో పబ్లిక్ నల్లాలు వచ్చేదే లేదని చెప్పడంతో ఉన్నతాధికారులకు విషయాన్ని తెలిపినప్పటికీ పట్టించుకునే పరిస్థితిలో లేరని తెలిపారు. రైతుల నారుమళ్లకు నీరు లేక ఇబ్బందులకు గురవుతున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు తక్షణమే స్పందించి గ్రామంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టుతోనే ప్రాంతీయాభివృద్ధి

మిర్యాలగూడ టౌన్: నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణంతో తాగు, సాగునీటి సమస్యకు పరిష్కారం లభించి ప్రాంతీయాభివృద్ధి సాధ్యపడిందని ఇండియన్ యూత్‌కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎంఏ.సలీం అన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టును సర్గీయ ప్రధాని ఇందిరాగాంధీ జాతికి అంకితం చేసి 50ఏళ్లుపూర్తయిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ ప్రాంత ప్రజలకు కృష్ణాజాలలను అందించిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు రుణపడి ఉన్నారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు శంకర్‌నాయక్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఏ. కరీం, ఆరీఫ్, సిద్ధూనాయక్, విజయరాజు, శేఖర్, సత్తిబాబు, భాస్కర్, అమర్ పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌తోనే గ్రామసమగ్రాభివృద్ధి : ఎంపీపీ



సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

వేములపల్లి: టీఆర్ఎస్ పరిపాలనలోనే రాష్ట్రంలోని అన్ని గ్రామాలు సమగ్రాభివృద్ధిని సాధిస్తున్నాయిని ఎంపీపీ నామిరెడ్డి రవీనాకరుణాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మొల్కపట్నం గ్రామంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు సహకారంతో మంత్రి జగదీష్‌రెడ్డి ఎస్‌డీఎఫ్ నిధులు రూ.10 లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులను జెడ్పీటీసీ ఇరుగుదిండ్ల పద్మగోవింద్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచుకొని పల్లెలెన్నో నేడు తెలంగాణ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి పరంలో ముందుకు సాగుతున్నాయన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు తనవంతుగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పందుల జానకిరాములు, ఎంపీటీసీ ఎల్లబోయిన సైదులు, రైతువిభాగ జిల్లా ఉపాధ్యక్షుడు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, పాదూరి కిరణరెడ్డి, భారి లింగయ్య, ఈట శ్రీను, పందుల సైదులు, నర్సింహారెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

బాల్యవివాహాన్ని అడ్డుకున్న అధికారులు

పెద్దవూర: పెద్దవూరలో అధికారులు శుక్రవారం బాల్యవివాహాన్ని అడ్డుకొని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అధికారుల వివరాల ప్రకారం స్థానిక పెద్దగూడెం గ్రామానికి చెందిన వరుడు కునిరెడ్డి సైదిరెడ్డికి కృష్ణాజిల్లా ఇరువూరు మండలం పల్లెలముడి గ్రామానికి చెందిన అమ్మయితో పెద్దలు పెళ్లి చేయాలని నిశ్చయించారు. కాగా స్థానిక మల్లికార్జున ఫంక్షన్‌హాల్‌లో వివాహం జరుగుతుండగా పెళ్లికూతురు మైనర్‌అని తెలియండతో స్థానిక తహసీలార్ సీహెచ్ విజయ్‌కుమార్, ఏఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి, అంగన్ వాడిసూపర్‌వైజర్ పతిజా ఫంక్షన్‌హాల్ కు చేరుకొని అడ్డుకున్నారు. వధువు ఆధార్‌కార్డు, పదవ తరగతి సర్టిఫికేట్లు పరిశీలించగా వధువుకు 17సంవత్సరాల 4నెలల వయస్సు ఉన్నట్లు నిర్ధారించారు. ఇంకా మేజర్ కావడానికి 8నెలలు సమయం ఉన్నట్లు గుర్తించారు. అనంతరం తల్లిదండ్రులను కార్యాలయానికి పిలిపంచి కౌన్సిలింగ్ నిర్వహించారు. 8నెలల తర్వాత వివాహం చేసుకోవాలని వ్రాత పూర్వకంగా రాసుకొని సొంత నిర్ణయంతో వదిలారు.

జోనల్ విధానం రద్దుపై సమీక్ష జరపాలి : టీపీయూఎస్



సమావేశంలో మాట్లాడుతున్న టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు పాపిరెడ్డి

మిర్యాలగూడ అర్బన్: జోనల్ విధానం రద్దుపై ఉపాధ్యాయ సంఘాలతో సమీక్ష నిర్వహించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయం సంఘం(టీపీయూఎస్) జిల్లా అధ్యక్షుడు అలుగుబెల్లి పాపిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. టీపీయూఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానికంగా నిర్వహించిన డివిజన్‌స్థాయి సమావేశానికి ఆయన మాట్లాడారు. జోనల్ విధానం రద్దుతో ఉపాధ్యాయులకు తీరని నష్టం జరుగుతుందని, దీనిపై సమగ్రంగా చర్చించిన తరువాత ప్రభుత్వం దీనిపై నిర్ణయం తీసుకోవాలన్నారు. దసరా సెలవుల్లోపు ఉపాధ్యాయులకు పదోన్నతలు, అంతరాష్ట్ర, జిల్లాస్థాయి బదిలీల ప్రక్రియ పూర్తిచేసేందుకు విద్యాశాఖ అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని కోరారు. డివిజన్ అధ్యక్షుడు కొండ లింగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి తెల్కపల్లి పెంటయ్య, రాష్ట్రకార్యదర్శి ఇరుగు శ్రీరాములు, యామిని వెంకటేశ్వర్లు, బి. భిక్షపతి, శ్రీనివాసరెడ్డి, నాగేందర్, నాగరాజు, పిచ్చిరెడ్డి, చంద్రయ్య, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి, భీమ్లానాయక్, సత్యనారాయణ పాల్గొన్నారు.

వర్గీకరణ పోరాటానికి అండగా ఉంటాం



దీక్షలకు మద్దతు ప్రకటిస్తున్న ఎంపీపీ ఒగ్గు జానయ్య

మిర్యాలగూడ అర్బన్: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు చేపడుతున్న ఉద్యమాలకు అండగా ఉంటామని పలువు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు అన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం నాల్గో చేపట్టిన రిలే నిరహార దీక్షలకు శుక్రవారం ఎంపీపీ ఒగ్గు జానయ్య, మైనార్టీ నాయకులు తమ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పోలిట్ బ్యూరో సభ్యుడు దైద సత్యం, ఎంసీపీఐ జిల్లా ప్రదానకార్యదర్శి వస్కుల మట్టయ్య, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి రెమడాల పరుశురాములు, ఎంఏ. జానీ, తలకొప్పుల సైదులు, ఇరుగు యల్లయ్య, హరీష్, కిరణ్, దైద రవి, ఉబ్బపల్లి రాజశేఖర్, మోహన్, మంద శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దళారుల చేతుల్లో దగా పడుతున్న కూరగాయల రైతులు



సమావేశంలో మాట్లాడుతున్న నాగిరెడ్డి

హాలియా: అధిక పెట్టుబడులు పెట్టి పండించిన కూరగాయాలకు గిట్టుబాటు ధర రాక దళారుల చేతుల్లో రైతులు మోసపోతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని పండ్ల తోటల రైతు సంఘం జిల్లా కార్యదర్శి కూన్‌రెడ్డి నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అన్ని కూరగాయల రేట్లను రైతుల నుంచి తక్కువ ధరలకు కొనుగోలు చేసి వ్యాపారులు వినియోగదారులకు ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారని అన్నారు. రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పంతునాయక్, రామాంజిరెడ్డి, మునినాయక్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడే చూడండి




సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.30,6.20,9.20
సినీటౌన్ మల్టీప్లెక్స్ - మియాపూర్ 2.15,6.30,9.30
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
కుమార్ ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00
లక్ష్మీ కళామందిర్ - అల్వాల్ 11.00,2.00,6.00,9.00

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్ 2.15,7.45
PVR - మాదాపూర్ 4.10,10.30
PVR - బంజారాహిల్స్ 10.15,7.55
PVR - పంజాగుట్ట 11.00,7.25
PVR - కూకట్‌పల్లి 12.40,7.15
INOX - బంజారాహిల్స్ 1.30,7.40
INOX - కాచిగూడ 1.00, 7.10
Cinemas AMEERPET - అమీర్‌పేట్ 10.45,10.50
Cinemas SHAMEERPET - శామీర్‌పేట్ 4.50
Cinépolis - కూకట్‌పల్లి 11.00,6.30
Cinépolis మల్కాజ్‌గిరి 11.10,7.35
Cinépolis అత్తాపూర్ 2.10,10.30
TIVOLI - సికింద్రాబాద్ 11.00,1.40
Cine Planet - కొంపల్లి 10.45,7.40
దిల్‌సుఖ్‌నగర్ 11.00,7.50
- ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
ASIAN - ఉప్పల్ 10.50,7.40
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 4.40
ASIAN - అత్తాపూర్ 10.50,4.30
ASIAN RADHIKA - కాప్రా 10.50,4.40
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 11.15
MULTIPLEX - ఎల్.బి.నగర్ 2.10.,7.45
ASIAN షా - చింతల్ 11.15,6.15
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

రాధికా - వరంగల్
నర్తకి ఎ/సి - ఖమ్మం
రాజా డీలక్స్ - కరీంనగర్
అశోకా - నిజామాబాద్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
తేజా మ్యాక్స్ - సూర్యాపేట్
కృష్ణ ప్రియ ఎ/సి - కోదాడ
శ్రీనివాస - సిద్దిపేట
వెంకటేశ్వర - మంచిర్యాల
రాజేష్ - గోదావరిఖని
మహేశ్వరి - కొత్తగూడెం
భద్రాద్రి - భువనగిరి
నటరాజ్ - జగిత్యాల
వెంకటరమణ - జడ్చర్ల
శ్రీనివాస - మహబూబాబాద్

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల




సంధ్య

35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
ASIAN షా షహెన్‌షా ఎ/సి - చింతల్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతీమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



శాంతి

70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
ప్రశాంత్ 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
ASIAN షా షహెన్‌షా ఎ/సి - చింతల్
PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతీమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

నీటిని పొదుపుగా వాడుకోవాలి

● సాగర్ సీఈ సునీల్

నాగార్జునసాగర్: ఆయకట్టులో రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని సాగర్ ప్రాజెక్టు సీఈ సునీల్ అన్నారు. శుక్రవారం సాగర్ కాల్వలకు నీరు విడుదల చేసి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడమ కాల్వ హెడ్ రెగ్యులేటరీ వద్ద ఉన్న లాల్‌బహదూర్ శాస్త్రీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏర్పడిన తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల ఆయకట్టులో రైతులకు మూడేళ్లుగా సాగునీరు అందించలేకపోయామని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ రమేష్, ఈఈ వెంకట్‌రెడ్డి, డీఈ విజయ్‌కుమార్, జేఈ జైల్‌సింగ్, రామారావు, కృష్ణయ్య, జనార్దన్, సాల్మన్‌రాజు, డ్యాం అధికారులు పాల్గొన్నారు.


లాల్‌బహదూర్ శాస్త్రీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సీఈ తదితరులు

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు

శ్రావణ మాసంలో పవిత్ర శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలను జిల్లా వ్యాప్తంగా మహిళలు ఆచరించారు. అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు, ఒడిబియ్యం, ప్రత్యేక పూజల్లో మహిళలు పాల్గొన్నారు. దీంతో ఆలయాలు కిక్కిరిశాయి.




నల్లగొండ రామాలయంలో కుంకుమార్చన




నల్లగొండలో అమ్మవారికి పూజలు


నల్లగొండలో వాయినాలిస్తున్న మహిళలు


నిడమనూరులో మహిళల పూజలు


మిర్యాలగూడలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు


కట్టంగూరులో వ్రత పూజల్లో పాల్గొన్న మహిళలు

అనుపును సందర్శించిన లండన్ బౌద్ధ భిక్షువులు


అనుపులో లండన్‌కు చెందిన బౌద్ధ భిక్షువులు

నాగార్జునసాగర్: లండన్‌కు చెందిన తిలోక్య మహా సంఘ్ వ్యవస్థాపకుడు ధమ్మచారీ సుబుద్ధీ దంపతులు శుక్రవారం రైట్ బ్యాంకు అనుపును సందర్శించారు. రాష్ట్రంలో ఉన్న బౌద్ధ మతానికి చెందిన ప్రాంతాలను సందర్శించే కార్యక్రమంలో భాగంగా వారు సాగర్‌కు వచ్చినట్లు తెలిపారు. అనుపులో హంపీ థియేటర్, బౌద్ధమతానికి చెందిన శిల్పాలు, స్థూపాలు, నమూనాలు తిలకించారు. వారి వెంట బుద్ధవనం నిపుణుల కమిటీ సభ్యుడు సంతోష్ రావత్, పర్యాటశాఖ గైడ్ సత్యనారాయణ ఉన్నారు.

కార్పొరేట్‌స్థాయిలో ప్రభుత్వ వైద్యసేవలు

● సిబ్బంది అందుబాటులో ఉండకుంటే కఠిన చర్యలు

● కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్

శాలిగౌరారం: ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పొరేట్‌స్థాయి వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ అన్నారు. శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, శాలిగౌరారం పీహెచ్‌సీ ప్రసవాల్లో జిల్లాలో ముందంజలో ఉండటంతో వసతులను పరిశీలించినట్టు తెలిపారు. అంతేగాక ఆస్పత్రిస్థాయి పెంచేందుకు, అదనపు గదులు నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వసతులు కల్పిస్తున్నట్టు తెలిపారు. సమయపాలన పాటించని సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెచ్‌డీసీ ఫండ్ రూ.1.95 లక్షలు ఇవ్వనున్నట్టు చెప్పారు. తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ మాట్లాడుతూ, విద్య, ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు నమ్మకం కలిగించాలన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో భానుప్రసాద్‌నాయక్, ఎంపీపీ లోకసాని లావణ్య, జడ్పీటీసీ అయితగోని సునీత, డి.వెంకన్న, ఎంపీటీసీలు గుజ్జలాల్ రమణ, ఎం.అండాలు, వైస్ ఎంపీపీ భూపతి అంజయ్య, తహసీల్దార్ తక్కెల్ల జంగయ్య, ఎంపీడీవో గంజి హరీష్‌కుమార్, ఏఈలు జమీల్‌అహ్మద్, నాగలక్ష్మి, రేణుక, బద్రుద్దీన్ పాల్గొన్నారు.




కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, మొక్క నాటి నీరుపోస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే కిషోర్‌కుమార్